www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం
14-2-2024
సంపుటి : 20 సంచిక : 155
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## తెలంగాణలో బదిలీల పర్వం


**40 మంది మున్సిపల్ కమిషనర్లకు స్థాన చలనం**




**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్) :** తెలంగాణలో అధికారుల బదిలీల పర్వం కొనసాగుతోంది. తాజాగా 40 మంది మున్సిపల్ కమిషనర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. బుధవారంలోగా బదిలీ చేసిన కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ 40 మంది మున్సిపల్ కమిషనర్లు బుధవారమే కొత్త కార్యాలయంలో బాధ్యతలు తీసుకోవాలి.

# ప్రాజెక్టుల పేరుతో... దోచుకున్నారు

- కాళేశ్వరంకోసం రూ.లక్ష కోట్లు ఖర్చు
- లక్ష ఎకరాలకు కూడా నీరు అందలేదు
- నిర్మాణంలో నాణ్యతాలోపం ఉంది
- డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెప్పినప్పటికీ చక్కదిద్దలేదు
- ప్రాజెక్టుకు ఏటా విద్యుత్ బిల్లులే రూ.10,500 కోట్లు
- మేడిగడ్డను ఎవరూ చూడకుండా కేసీఆర్ కప్పిపుచ్చారు
- రీడిజైన్ పేరుతో కాళేశ్వరం చేపట్టి భారీగా అవినీతి
- ప్రజా కోర్టులో చర్చిద్దామని ఆహ్వానించాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



కాళేశ్వరం ప్రాజెక్టు కోసం రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టినా లక్ష ఎకరాలకు కూడా నీరు అందలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో దెబ్బతిన్న ఏడో బ్లాక్‌లోని పియర్స్‌ను మంగళవారం సాయంత్రం ప్రజాప్రతినిధుల బృందం పరిశీలించింది. అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టు స్థితిగతులపై ఇన్‌ఛార్జి చీఫ్ ఇంజినీర్ సుధాకర్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గతేడాది అక్టోబరు 21న మేడిగడ్డ పిల్లర్లు కుంగాయని ఇంజినీర్లు వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. లక్ష ఎకరాలకు నీరు అందక పోయినా.. కేసీఆర్ మాత్రం కోటి ఎకరాలకు నీరు ఇచ్చామని గొప్పలు చెప్పారని విమర్శించారు. నిర్మాణంలో నాణ్యతాలోపం ఉందని డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెప్పినప్పటికీ.. సమస్యను చక్కదిద్దే పని చేయకుండా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.

**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి (నినాదం న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టుకు ఏటా విద్యుత్ బిల్లులే రూ.10,500 కోట్లు వస్తున్నాయని తెలిపారు. ప్రాజెక్టు రుణాలు, ఇతర ఖర్చులు కలిపి ఏటా రూ.25వేల కోట్లు అవసరమవుతాయని వివరిం చారు. "కుంగిన మేడిగడ్డను ఎవరూ చూడ కుండా కేసీఆర్ కప్పిపుచ్చారు. ఈసీ అనుమతి పొంది రాహుల్ గాంధీ, నేను మేడిగడ్డను పరిశీ లించాం. జరిగిన అవకతవకలపై నీటిపారుదల శాఖ మంత్రి విచారణకు ఆదేశించారు. కాళే శ్వరం నిర్మాణం, నిర్వహణలో భారీగా లోపాలు ఉన్నాయని విజిలెన్స్ కమిటీ చెప్పింది. రీడిజైన్ పేరుతో కాళేశ్వరం చేపట్టి భారీగా అవినీతికి పాల్పడ్డారు. తన బండారం బయటపడుతుందని కేసీఆర్ గ్రహించారు. అవినీతి బయటపడకుండా ప్రజల దృష్టి మళ్లించేందుకే నల్గొండలో సభ పెట్టారు. చావు నోట్లో తల పెట్టానని కేసీఆర్ పదే పదే అంటున్నారు.



అలా అని భావించే ప్రజలు రెండుసార్లు అవకాశం ఇచ్చారు. ప్రజలు రెండు సార్లు అవకాశం ఇస్తే.. ప్రాజెక్టుల పేరుతో దోచు కున్నారు. కాళేశ్వరంపై ప్రజల అనుమానాలు నివృత్తిచేయాలని ప్రభుత్వం భావించింది. శాసన సభ, ప్రజా కోర్టులో చర్చిద్దామని ఆహ్వానించాం. కాలు విరిగిందని శాసనసభకు రాలేని కేసీఆర్.. నల్గొండ సభకు ఎలా వెళ్లారు. కేసీఆర్ దోపిడీకి కాళేశ్వరం బలైపోయింది. అడిగితే సలహాలు ఇస్తానన్న కేసీఆర్ ..కేఆర్ఎంబీపై చర్చ పెడితే అసెంబ్లీకి ఎందుకు రాలేదు. సభలో చేసిన తీర్మానం చక్కగా లేదని విమర్శిస్తున్నారు. అలాం టి తీర్మానానికి హరీశ్‌రావు ఎందుకు మద్దతి చ్చారు. ఆయన మాటలకు విలువ లేదా?

➤ 2వ పేజిలో..

## ఇది రాజకీయ సభ కానేకాదు...

# పోరాట సభ



- ఆరు నూరైనా తెలంగాణకు అన్యాయం జరగనివ్వను
- కృష్ణా జలాలకై చావో రేవో తేల్చుకోవాల్సిన సమయం
- నీళ్లు లేకపోతే తెలంగాణ ప్రజలకు బతుకు లేదు
- 24 ఏళ్లుగా పక్షిలాగా తిరిగి రాష్ట్రం మొత్తం చెప్పాను
- తెరాస ప్రభుత్వం వచ్చాకే ఫ్లోరైడ్ సమస్య పోయింది
- ఇప్పుడు నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ రహిత జిల్లాగా మారింది
- నల్లగొండ సభలో భారాస అధినేత కేసీఆర్
- అన్యాయాన్ని ఊరుకునేది లేదు
- చివరిశ్వాస వరకు పులిలా కొట్లాడతా
- బతుకనివ్వం.. వెంటపడుతం.. వేటాడుతం..!
- కాంగ్రెస్ సర్కారుకు కేసీఆర్ హెచ్చరిక

నల్లగొండ వేదికగా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కే చంద్రశేఖర్ రావు కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. పదవులు శాశ్వతంకాదు.. తెలంగాణ ప్రజల హక్కులు శాశ్వతం.. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల పక్షానే ఉంటాం.. అంటూ కేసీఆర్ పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కోరుతూ బీఆర్ఎస్ పార్టీ నల్లగొండలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా అధికార కాంగ్రెస్‌కు వార్నింగ్‌లు ఇచ్చారు గులాబీ బాస్. ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిందేనని అప్పటిదాకా వెంటపడి కొట్లాడుతామన్నారు. వేటాడుతామన్నారు. రైతు బంధు నుంచి పంట బోనస్‌ల దాకా దేన్నీ వదలబోమన్నారు. తెలంగాణకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని.. చివరిశ్వాస వరకు పులిలా కొట్లాడతా అంటూ కేసీఆర్ పేర్కొన్నారు.

**నల్లగొండ, బ్యూరో, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):** కాంగ్రెస్‌కు పదవులు తప్ప ప్రజల సమస్యలు పట్టవంటూ విమర్శించారు. రైతులను చెప్పుతో కొడుతావా..? తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌నే తిరగనివ్వరా..? ఎన్ని గుండెలు మీకు అంటూ కేసీఆర్ కాంగ్రెస్ పై ధ్వజమెత్తారు. ప్రజలకు తన మీద ఏం కోపం వచ్చిందో తెలియదు కానీ.. పాలిచ్చే ఆవును వదిలేసి దున్నపోతును తెచ్చుకున్నారని కేసీఆర్ కామెంట్ చేశారు. తెలంగాణ వచ్చిన తరువాత విద్యుత్ కోతలు లేకుండా చూశామని కేసీఆర్ అన్నారు. తాము అధికారం నుంచి దిగిపోయిన వెంటనే కరెంట్ కోతలు మొదలయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని గులాబీ బాస్ మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. తెలంగాణ హక్కులు శాశ్వతమని అన్నారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొట్టాలన్న వారిని చెప్పుతో కొట్టాలని కేసీఆర్ అన్నారు.




ఇష్టమొచ్చినట్టు మాట్లాడవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మేడిగడ్డ దగ్గర ఇప్పటికీ నీళ్లు ఉన్నాయని.. దమ్ముంటే వాటిని రైతులకు అందివ్వాలని కేసీఆర్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంటే ఆటబొమ్మ కాదని అన్నారు. రెండు మూడు పిల్లర్లు కుంగిపోతే వాటిని సరి చేయాలని సూచించారు. కృష్ణానదిలో తెలంగాణ వాటా తేలేవరకు పోరాటం చేయాల్సిం దేనని అన్నారు కేసీఆర్. అందుకే నల్లగొండలో సభ పెట్టానని అన్నారు. ఇది రాజకీయ సభ కాదన్నారు. ఒకప్పుడు ఆముదాలు, బత్తాయి తోటలతో బతికిన నల్లగొండ జిల్లాలో లక్షల టన్నుల వడ్లు పండించే స్థితికి

➤ మిగతా 2వ పేజిలో..

## మేడిగడ్డ నిర్మాణంలో ఎన్నో లోపాలున్నాయి

- భారాస నేతలకు ఏటీఎంలా కాళేశ్వరం ప్రాజెక్టు
- తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలియాలి
- రెండు మూడు రోజుల్లో శ్వేత పత్రం విడుదల చేస్తాం
- మేడిగడ్డ బ్యారేజ్ ను కళ్లారా చూశాకే.. నివేదికపై చర్చిస్తాం
- కేసీఆర్ కూడా మేడిగడ్డకు రావాలి
- హెలికాప్టర్ సిద్ధంగా ఉంది
- హరీష్ రావు కూడా మేడిగడ్డకు రావాలి
- అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్) :** మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో ఎన్నో లోపాలున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 5వ రోజు అసెంబ్లీ సమావేశాలు మొదలవ్వగా.. మంత్రి భట్టి విక్రమార్క ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పై చర్చ మొదలుపెట్టారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలోనూ లోపాలున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు మేడిగడ్డ వాస్తవాలను కళ్లారా చూసేందుకు బీఆర్ఎస్ సభ్యులు కూడా రావాలని కోరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అడ్డుతగిలారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మేడిగడ్డపై అధికారులు ఇచ్చిన నివేదికను చర్చించాలంటే ముందు వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలన్నారు. మేడిగడ్డ నిర్మాణ లోపం వల్ల కుంగిందా, ఇసుకలో పేకమేడ కడితే కుంగిందా ? బాంబులు వేయడంతో కుంగిందా అన్నది చూసి తెలుసుకోవచ్చన్నారు. కేసీఆర్ సృష్టించిన అద్భుతం గురించి.. ఆయనే సభ్యులకు వివరిస్తే బాగుంటుందన్నారు. మేడిగడ్డ బ్యారేజ్‌ను కళ్లారా చూశాకే.. నివేదికపై చర్చిస్తామన్నారు. కేసీఆర్ కూడా మేడిగడ్డకు రావాలని.. ఆయన కోసం ప్రత్యేకంగా హెలికాప్టర్ ను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. హరీష్ రావు కూడా మేడిగడ్డకు రావాలని కోరుతున్నామన్నారు. రాష్ట్రంలో నిర్మించిన ప్రాజెక్టుల్లో అవినీతి జరిగిందని

## సుదీర్ఘ నిరసనకు సిద్ధమైన రైతులు

- ఆరు నెలలకు సరిపడా నిత్యావసరాల సమకూర్పు
- ఢిల్లీలో భారీ నిరసనకు అన్నదాత సన్నద్ధం
- శంభు సరిహద్దు వద్ద ఉద్రిక్తత
- రైతులపై బాష్పవాయువు ప్రయోగం
- రాజధాని సరిహద్దుల్లో భారీ ట్రాఫిక్‌జామ్




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** తమ డిమాండ్లను నెరవేర్చుకునే లక్ష్యంతో మంగళవారం దేశ రాజధాని ఢిల్లీ దిశగా అన్నదాతలు కదిలారు. ఈ ఉదయం పంజాబ్, హరియాణా నుంచి వేలాదిమంది రైతులు ట్రాక్టర్లతో నగరానికి బయల్దేరారు. ఈ క్రమంలో కొన్ని కీలక విషయాలు వెల్లడయ్యాయి. ఇటీవల వెలుగులోకి వచ్చిన నిఘా నివేదిక ప్రకారం.. ఒక్క పంజాబ్నుంచే వందల సంఖ్యలో ట్రాక్టర్లు, వాహనాలు బయల్దేరతాయని, వాటిలో అన్నదాతలు ఆరు నెలలకు సరిపడా ఆహారం, ఇతర సామగ్రిని తీసుకు వస్తారని తెలిపింది. కొందరు రైతులు మీడియాతో మాట్లాడుతూ ఇదే విషయాన్ని వెల్లడించారు. ప్రభుత్వం, పోలీసులు తమ సహనానికి పరీక్ష పెట్టినా డిమాండ్లు నెరవేరేవరకు నిరసన కొనసాగిస్తామన్నారు. 'సుత్తి, రాళ్లను పగలకొట్టే పరికరాలతో సహా

➤ మిగతా 2వ పేజిలో..

## స్థిరమైన అభివృద్ధికి ముఫ్త్ బిజ్లీ యోజన తోడ్పాటు

- ప్రజల శ్రేయస్సు కోసమే పీఎం సూర్య ఘర్ పథకం
- ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- కోటి కుటుంబాల్లో వెలుగులు నింపాలన్నదే లక్ష్యం
- నేరుగా ప్రజల బ్యాంకు ఖాతాల్లో సబ్సిడీల జమ
- రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటుకు బ్యాంకుల రుణాలు
- ప్రధాని నరేంద్రమోదీ వెల్లడి
- 'సూర్య ఘర్'పథకాన్ని ప్రారంభించిన మోదీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్) :** సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించి సామాన్య పౌరులపై కరెంట్ ఛార్జీల భారం తగ్గించేలా ఈసారి బడ్జెట్‌లో కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. దాని అమలుదిశగా కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. కోటి ఇళ్లకు ఉచిత విద్యుత్తును అందించేందుకు వీలుగా 'పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన పథకాన్ని ప్రారంభించింది. ఈ మేరకు ప్రధాని నరేంద్రమోదీస్వయంగా ప్రకటన చేశారు. ఇందుకోసం

➤ మిగతా 2వ పేజిలో..

## మల్కాజిగిరి బాద్‌షా భద్రారెడ్డి

- పార్లమెంటు బరి, బిఆర్ఎస్ గెలుపు గురి
- ప్రతీ కార్యక్రమంలో భాగస్వామ్యమవుతున్న యువనేత
- బొంతు కాంగ్రెస్ వైపు చూస్తుండటంతో క్లియరయిన లైన్
- అనేక సేవా కార్యక్రమాల ద్వారా ఇప్పటికే ప్రజల్లో ఉన్న భద్రారెడ్డి
- మల్లారెడ్డి వారసునిగా అధిష్టానం చూపూ ఆయనవైపే




**సంజీవ్ రాజ్,నినాదం ప్రత్యేక ప్రతినిధి:**

మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిఆర్ఎస్‌లో రాజకీయం రోజు రోజుకి రసవత్తరంగా మారుతుంది.గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆరెస్ నుండి సిటింగ్ ఎమ్మెల్యేగా ఉన్న సుభాష్ రెడ్డిని కాదని వేరొక అభ్యర్థికి టికెట్ కేటాయించాలని బిఆర్ఎస్ అధిష్టానం నిర్ణయం తీసుకోగా అనేక మంది టికెట్ పొందటం కోసం లాబీయింగ్ చేశారు. అందులో ముఖ్యంగా తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ గ్రేటర్ హైదరాబాద్ మొదటి మాజీ మేయర్ బొంతు రామ్ మోహన్ ఒకరు. ఉప్పల్ అసెంబ్లీ టికెట్ పొందటం కోసం బొంతు చాలా శ్రమించారు. బిఆర్ఎస్ యువ రాజు కెటీఆర్‌కు అత్యంత సన్నిహితుడుగా పేరున్నప్పటికి బొంతుకు అసెంబ్లీ ఎన్నికల్లో నిరాశే ఎదురైంది. కానీ అనూ హ్యంగా బిఎల్ఆర్‌గా పేరున్న బండారి లక్ష్మారెడ్డి హరీష్‌రావు మనిషిగా లాబీ యింగ్ చేసుకుని టికెట్ హామీ పొంది భారీ మెజారిటీతో గెలుపొందారు. మళ్ళీ ఇప్పుడు పార్లమెంట్‌లో పోటీ చేయడం కోసం బొంతు సీటు ఆశిస్తుంటే బిఆర్ఎస్ అధిష్టానం మాత్రం అటు ఆర్థిక అంశం, సామాజిక అంశాల ఆధారంగా మల్లారెడ్డి కుమారుడు భద్రారెడ్డికె పార్లమెంట్ స్థానం ఇవ్వడానికి సంసిద్ధంగా ఉన్నట్టు విశ్వచనీయ సమాచారం.

➤ మిగతా 2వ పేజిలో..

## రైతు రుణమాఫీపై అధ్యయనం


- రైతుల అప్పుల వివరాలు సేకరిస్తున్న అధికారులు
- డేటా రాగానే రుణమాఫీ అమలుచేస్తాం
- ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తాం
- ధరణి కమిటీ సభ్యుడు కోదండరెడ్డి కీలక ప్రకటన



2

## ప్రజలకు నిజాలు చెప్పాల్సిన అవసరం తమపై ఉంది

- కేంద్రం పెత్తనాన్ని బీఆర్ఎస్ గత పదేండ్లుగా అడ్డుకున్నది
- అంధకారంలో తెలంగాణ రైతాంగం భవిష్యత్తు
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్ర విమర్శలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్) :** తెలంగాణ నదీ జలాలపైన కేంద్రం పెత్తనానికి దాసోహమన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ చలో నల్లగొండ సభకు

➤ మిగతా 2వ పేజిలో..

# ఇది రాజకీయ సభ కానేకాదు.. పోరాట సభ

తీసుకొచ్చామని అన్నారు కేసీఆర్. ఆ పంటలకు నీళ్లు ఎలా ఇచ్చామో తెలు సుకోవాలని అన్నారు. ప్రజలు ఉద్యమించకపోతే ఎవరూ మనల్ని రక్షించరని అన్నారు కేసీఆర్. ఓట్లు ఉన్నప్పుడే కొందరు వస్తారని.. ఆ తరువాత ఎవరూ పట్టించుకోరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయాలని కేసీఆర్ డిమాండ్ చేశారు. తమకు ఎవరూ సహకరించకున్నా.. ఈ ప్రాజెక్టును 80 శాతం పూర్తి చేశామని తెలిపారు. నల్లగొండ సభలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. ఒకప్పుడు ఫ్లోరైడ్ తో అల్లాడిపోయిన నల్లగొండ జిల్లాను ఎవరూ పట్టించుకోలేదని.. తెలంగాణ, బీఆర్ఎస్ ప్రభు త్వం వచ్చిన తరువాత నల్లగొండ జీరో ఫ్లోరైడ్‌గా మారిందని అన్నారు. కేసీఆర్‌ను తిరగనివ్వ మంటున్నారు.. అంత మొనగాళ్లా? మీకు దమ్ముంటే మాకంటే గొప్పగా పాలించి చూపిం చండి. మేడిగడ్డకు వెళ్లి ఏం చేశారు.. అసెంబ్లీ అయ్యాక మేమూ వెళ్తాం. ఇప్పుడు కూడా ప్రాణ హితలో 5వేల క్యూసెక్కుల ప్రవాహం ఉంది. దమ్ముంటే.. ప్రాణహితలో నీటిని ఎత్తిపోయాలి. కేసీఆర్‌ను బద్నాం చేయాలని .. పొలాలు ఎండబె డతారా? కాళేశ్వరం ప్రాజెక్టు అంటే ఒక ఆటబొమ్మకాదు. ప్రాజెక్టులో 200 కి.మీ సొరంగాలు, 1500 కి.మీ కాల్వలు ఉంటాయి. రెండు మూడు పిల్లర్లు కుంగిపోయాయన్నది వాస్తవమే. ఎన్ని సార్లు ఇలా పిల్లర్లు కుంగిపోలేదు.. సాగర్‌లో కుంగలేదా? రైతు బంధు అడిగితే చెప్పుతో కొడతానంటారా.. ఎన్ని గుండెలు మీకు. మంత్రులకు అంత కండకావరమా.. కళ్లు నెత్తికెక్కాయా? పంటలు పండించే రైతులకు కూడా చెప్పులు ఉంటాయి. రైతు చెప్పుతో కొడితే మూడు పళ్లు రాలిపోతాయి. మీకు చేతకాకపోతే.. చేతకాదని చెప్పాలి" అని కేసీఆర్ అన్నారు. భారాస నేతలు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, కేశవరావు తదితరులు సభలో పాల్గొన్నారు. కొన్ని నెలల విరామం తర్వాత ప్రజాక్షేత్రంలోకి వచ్చిన కేసీఆర్‌కు పార్టీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. తెలివిలేక.. ప్రభుత్వాన్ని నడిపే చేతగాక మందిమీద బద్నాంపెట్టి బతుకుదామనుకుంటున్నారా? అట్లగాదు బిడ్డా జాగ్రత్తా..! బతుకనివ్వం.. వెంటపడుతం.. వేటాడుతాం అంటూ అధికార కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖరావు హెచ్చరించారు. ఛలో నల్లగొండ సభలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'రాష్ట్రం వచ్చాక కరెంటు తెచ్చాం. ఏడెనిమిది నెలల్లో కరెంటు బాగు చేసి ఏడాదిన్నర నుంచి 24గంటల కరెంటు రైతాంగానికి ఇచ్చాం. మీరంతా సంతోషంగా నడింట్లో పండుకొని పంటలు పండించారు. పాములు, తేళ్లు కరువంగా బాయిలకాడికి పోలే. కేసీఆర్ గవర్నమెంట్ పోంగనే కట్కేసినట్టే బంద్ అవుతుందా కరెంటు? నేను తొమ్మిదేళ్లు ఇచ్చిన కరెంటు దానికి ఏం రోగం అయ్యింది.. మాయ రోగం వచ్చిందా? యాడపోయే కరెంటు' అంటూ మండిపడ్డారు. 'దద్దమ్మల రాజ్యం ఉంటే గట్లనే ఉంటది. చాతగాని చవటల రాజ్యం ఉంటే గట్లనే ఉంటది. వాళ్లు ఉన్నంత మాత్రాన మనం నర్వస్ కావొద్దు. ఎక్కడికక్కడ మనం నిలదీయాలి. ఏమైందిరా బిడ్డ నా కరెంటు అని అడగాలి. ఇవాళ నేను ఒక మాట కుల్లకుల్లగా చెబుతున్న. మొన్నటిదాకా నడిచిన కరెంటు కాకుండా.. ఇదే మిర్యాలగూడ నియోజకవర్గంలో దామరచర్ల మండలంలో 4వేల మెగాపవర్ ప్లాంట్ కట్టినం జగదీశ్‌రెడ్డి నాయకత్వంలో. 90శాతం పనులు పూర్తయ్యాయి. రెండుమూడు నెలలు తిప్పలుపడితే 4వేల మెగావాట్ల పవర్ వస్తుంది. రామగుండంలో ఆ నాడు మొదలుపెట్టిన ఎన్టీపీసీ 800 మెగావాట్ల పవర్ వచ్చింది. ఇంకో 800 మెగావాట్లు రాబోతున్నది. ఆ నాడు నడిపిన నాడు ఉన్నదాని కంటే 5600 మెగావాట్ల పవర్ కరెంటు ఎక్కువగ ఉండంగ కూడా.. వీళ్లకు ఏం రోగం పుట్టింది.. కరెంటు ఎందుకు ఇస్తలేరు ? ఎందుకు తిప్పలుపెడుతున్నరు ? బిడ్డా ఛలో నల్లగొండతోనే ఆపం. ఎక్కడ దొరికితే అక్కడ బజార్లలో నిలదీస్తాం' అని స్పష్టం చేశారు. 'ప్రజలను కరెంటుకు తిప్పలు పెట్టినా.. నీళ్లకు తిప్పలుపెట్టినా.. మంచినీళ్లకు తిప్పలుపెట్టినా ఎక్కడికక్కడ మిమ్మల్ని నిలబెడుతాం. మీకు గవర్నమెంట్ ఇచ్చారు. మమ్మల్ని ఎవరిని అడిగినా చెప్పేటోళ్లం కదా.. అప్పజెప్పడం, ఆగమావడం.. బడ్జెట్ ఆపి తీర్మానం పెట్టుడు ఇదేనా మీ తెలివి అని కేసీఆర్ నిలదీశారు.అసెంబ్లీలో తీర్మానంతో, చలో నల్లగొండతో ఆగిపోదు.. కృష్ణా నదిలో న్యాయమైన వాటా తేలే వరకు ప్రతి సందర్భంలో ఈ ఐదు జిల్లాల ప్రజలు, కృష్ణా పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలు పోరాడేందుకు సిద్ధంగా ఉండాలి. ప్రజలకు అర్థమైతదనే ఈ సభ పెట్టాను. ఇది రాజకీయ సభ కాదు. ఇవాళ ఏ ఎన్నికలు లేవు. పార్లమెంట్ ఎన్నిలకు రెండు నెలలు ఉంది. రాజకీయాల కోసం రాలేదు. ప్రజలు మన హక్కుల మీద న్యాయమైన పోరాటాలకు సిద్ధంగా లేకపోతే బొందిగే పీసికేస్తరు తప్ప మనకు న్యాయం జరగదు. అందుకే మీ అందరికి దండం పెట్టి చెబుతున్నా. నేను మీ బిడ్డను. 15 ఏండ్లు పోరాడి చావు నోట్లో తలకాయపెడితే చివరకు ఈ తెలంగాణ తెచ్చింది నేను. అందుకే నాకు తెలంగాణ మీద ఫికర్ ఉంటది. నాశనం కావొద్దనే తపన ఉంటుంది. ప్రభుత్వ దమననీతిని ఎండగట్టేందుకు ఎప్పుడు పిలిచినా.. రావాలి అని కేసీఆర్ అన్నారు. రేపు చాలా చేయాల్సి ఉంటది. ఇప్పుడే కరెంట్‌ను ఇట్ల చేసింద్రు.. రేపు, మార్చి, ఏప్రిల్, మే నెలలో కరెంట్ ఇస్తరా.? అసెంబ్లీలోనే జనరేటర్ తెచ్చిపెట్టింద్రు..

అంతపాటి ఘనులు వీరు. ఇదే నరేంద్ర మోదీ ప్రభుత్వం మీటర్లు పెట్టాలి.. నా తలకాయి పోయిన సరే పెట్టను అని చెప్పాను. 25 వేల కోట్లు ఇవ్వలేదు. అయినా పెట్టలేదు. ఎందుకంటే నా తెలంగాణ రైతులు గుట్టకు ఒకడు, చెట్టుకు ఒకడు అయింద్రు. హైదరాబాద్ పోయి ఆటో రిక్షాలు నడిపే గతివచ్చింది. కాబట్టి వీరు మళ్లీ ఒక దరికి రావాలి. రైతాంగం బాగుంటే పని దొరుకుతదని చెప్పి.. అన్నీ చేశాం. రైతుబంధు ఎంత మంచిగా వచ్చేది.. బ్యాంకులో పడి ఫోన్ టింగ్ టింగ్‌మని మోగుతుండే.. ఇప్పుడు బ్యాంకుల పడుట లేదు. ఫోన్ మోగడం లేదు. ఏం మోగుతుంద్రా అంటే.. రోజు అసెంబ్లీలో అరుస్తా ఉన్నారు.. పనికిమాలిన మాటలు.. మీరంతా చూస్తున్నరు కదా.. మీరేం భయపడకండి.. మళ్లా మనమే వస్తం. అన్ని చేసుకుందాం. ఏం కానివ్వం తెలంగాణను. ఈ మధ్యలో దుర్మార్గం చేస్తే కొట్లాడుదాం.. పోరాడుదాం.. మన హక్కుల కోసం నిలబడుదాం అని కేసీఆర్ ధైర్యం చెప్పారు. ఉత్తర తెలంగాణ వర ప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టు పట్ల విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే ఒక ఆటబొమ్మ కాదు.. అవగాహన చేసుకొని మాట్లాడాలి అని కేసీఆర్ పేర్కొన్నారు. చలో నల్లగొండ సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. చలో నల్లగొండ సభ నుంచి ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా. ఇవాళ గోదావరికి ప్రధానమైన ఉపనది ప్రాణహిత. ఇవాళ కూడా 5 వేల క్యూసెక్కుల నీళ్లు వస్తున్నాయి. అవి ఎత్తిపోయాలి. ఎల్ఎండీ, ఎంఎండీ నింపాలి. రైతులకు నీళ్లు ఇవ్వాలి. కానీ ఏం జేస్తుంద్రు.. మేడిగడ్డ పోతాం. బూరుగుగడ్డ పోతాం. బొందలగడ్డ పోతాం.. ఏం తొకమట్ట ఉన్నాది మేడిగడ్డ వద్ద.. బిడ్డ ఈ స్టేజీ మీద ఉన్న నాయకులంతా అసెంబ్లీ అయిపోయాక మేం కూడా అక్కడికి పోతాం.. మీ బండారం బయటపెడుతాం. మీ చరిత్ర మొత్తం ఎండగడుతాం. ఉమ్మడి రాష్ట్రమే మంచిగుండే.. ఇప్పుడు మంచిగలేదట. శ్రీకాంత చారి ఎందుకు చనిపోయిండు. ఇదే జిల్లాలో ఉన్న బిడ్డ. ఉద్యమకారులు ఎందుకు చనిపోయారు ? అంతపెద్ద ఉద్యమం ఎందుకు జరిగింది ? లక్షలు, కోట్ల మంది ఎందుకు పాల్గొన్నరు ? ఇంత సోయితప్పి మంత్రులు మాట్లాడుతున్నరు' అంటూ విమర్శించారు. 'గవర్నమెంట్ వస్తే ఏం చేయాలి.. పోయి భద్రప్పల్లాగా సంతకాలు పెట్టారు. మెమోరాండం దొరికింది. నీళ్ల మంత్రిగా పని చేసింది కాబట్టి.. అనుభవం ఉంది కాబట్టి.. నష్టం ఎంత వస్తదో తెలుసుకాబట్టి వెంటనే హరీశ్‌రావు గర్జించిండు. గర్జిస్తే నాలుగైదు రోజులు నాటకాలు ఆడారు. అబద్ధాలు మాట్లాడారు. మొన్న నిలబెట్టి అసెంబ్లీలో గట్టిగ అడిగితే.. బడ్జెట్ అతిముఖ్యమైన విషయం. చరిత్రలో ఎప్పుడూ పక్కకుపెట్టి వేరే అంశాలు తీసుకోరు. మిమ్మల్ని బజారున నిలబెడుతామని.. ప్రజల ముందే తేల్చుకుంటామని నేను ఛలో నల్లగొండ అని పిలుపునిచ్చిన. నాకు చాతనైనా కాకపోయినా.. నా కట్టెకాలే వరకు తెలంగాణకు అన్యాయం జరిగితే చివరి శ్వాస వరకు పులిలాగా లేచి కొట్లాడుత తప్ప పిల్లిలాగ ఉండను. ఎట్టి పరిస్థితుల్లో ఆరునూరైనా ఏ విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగనివ్వను.. కొట్లాడుదాం' అన్నారు. మనం పిడికిలి బిగించాలి. అప్పుడే హక్కులు కాపాడగలుగుతాం' అంటూ పిలుపునిచ్చారు. 'అటు కేంద్రాన్ని కానీ.. అధికారులను గానీ.. కృష్ణా ట్రిబ్యునల్ గానీ, రాష్ట్ర ప్రభుత్వాన్ని భద్రప్ప పని చేయకుండా అప్రమత్తంగా ఉంచేటట్టు గానీ నడవాలంటే మనం ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పులుల్లాగా కొట్లాడాలి. ఈ మాట చెప్పేందుకే నేను ఇంత దూరం వచ్చిన. మిమ్మల్ని సమీకరించిన. ఇప్పుడు గవర్నమెంట్ వచ్చింది. వచ్చిననాటి నుంచి మీరు చూస్తున్నరు. కొత్త గవర్నమెంట్ వస్తే ఏం చేయాలి. పోయిన గవర్నమెంట్ కంటే నాలుగు మంచి పనులు చేస్తాం. ఒక్కటన్నా మంచి మాట ఉన్నదా? పొద్దున లేస్తే సొల్లుపురాణం.. కేసీఆర్‌ను తిట్టాలే. కేసీఆర్‌ను తిడితే మీరు పెద్దోళ్లు అవుతరా? కేసీఆర్ మీద బదనాం పెడితే పెద్దోళ్లు అవుతరా? ప్రజల హక్కులు గాలికొదిలేసి ఏ విధంగా అసెంబ్లీలో మాట్లాడుతున్నరో.. దుర్భాషలాడుతున్నరో.. దుర్మార్గమైన పద్ధతిలో మాట్లాడుతున్నరో టీవీల సాక్షిగా చూస్తున్నరు. ఎవరికీ అధికారం శాశ్వతం కాదు. కానీ, తెలంగాణ ప్రజల హక్కులు శాశ్వతం. మన వాటా శాశ్వతం. మన బతుకులు నిజం. మన పిల్లల భవిష్యత్ నిజం. దాని కోసం అధికారం ఉన్నా లేకున్నా తెలంగాణ ప్రజల పక్షాన కొట్లాడి రాష్ట్రం తెచ్చినం కాబట్టి.. బీఆర్ఎస్ సైనికులు కూడా అప్రమత్తంగా ఉండాలి.. మన పోరాటం కొనసాగుతూ ఉండాలి. ఆ విధంగా ముందుకెళ్లాలి' అంటూ కేసీఆర్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## స్థిరమైన అభివృద్ధికి ముఫ్త్ బిజ్లీ యోజన తోడ్పాటు

సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. "మరింత స్థిరమైన అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం 'పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన' పథకాన్ని ప్రారంభిస్తున్నాం. రూ.75 వేల కోట్ల పెట్టుబడితో తీసుకొస్తున్న ఈ ప్రాజెక్ట్‌తో.. ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించి కోటి కుటుంబాల్లో వెలుగులు నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీని కింద అందించే సబ్సిడీలను నేరుగా ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తాం. రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు బ్యాంకుల నుంచి భారీ రాయితీపై రుణాలు పొందొచ్చు. ప్రజలపై ఎలాంటి వ్యయభారం ఉండదని హామీ ఇస్తున్నాం" అని ప్రధాని మోదీ 'ఎక్స్ (ట్విటర్)'లో వెల్లడించారు.క్షేత్రస్థాయిలో ఈ పథకానికి ప్రచారం తీసుకొచ్చేందుకు.. పట్టణ స్థానిక సంస్థలు, పంచాయతీలకు ప్రోత్సాహకాలు అందించనున్నట్లు ప్రధాని తెలిపారు. వారు తమ పరిధిలో ఈ రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థను ప్రోత్సహించాలని సూచించారు. ఈ పథకంతో విద్యుత్ బిల్లులు తక్కువ రావడంతో పాటు ఉపాధి కల్పన జరుగుతుందని తెలిపారు. "సౌరశక్తిని, స్థిరమైన అభివృద్ధిని మరింత విస్తృతం చేద్దాం. గృహ వినియోగదారులు, ముఖ్యంగా యువత ఈ 'సూర్య ఘర్' పథకాన్ని బలోపేతం చేయాలని కోరుతున్నా. ఇందుకోసం దరఖాస్తు చేసుకోవచ్చు" అని మోదీ వెల్లడించారు. అయోధ్యలో రాముడి ప్రాణప్రతిష్ఠ అనంతరం ప్రధాని మోదీ ఈ పథకాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే.

## రైతు రుణమాఫీపై అధికారుల అధ్యయనం

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్) :** రైతు రుణమాఫీపై ధరణి కమిటీ సభ్యుడు, కాంగ్రెస్ సీనియర్ నేత కోదండరెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతుల అప్పుల వివరాలను అధికారులు సేకరిస్తున్నారని తెలిపారు. డేటా రాగానే రుణమాఫీ చేస్తామని స్పష్టంచేశారు. ధాన్యానికి మద్దతు ధర ఇస్తామని చెప్పారు. అలాగే బోనస్ కింద రూ. 500 చెల్లిస్తామన్నారు. వరికి మద్దతు ధర ప్రస్తుతం రూ. 2060 రూపాయలుగా ఉంది. తాము రూ. 2600 చెల్లిస్తామని కోదండరెడ్డి హామీ ఇచ్చారు. కాగా తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు వేగంగా చర్యలు తీసుకుంటోంది. 6 గ్యారంటీల్లో ఇప్పటికే రెండు అమల్లోకి తీసుకొచ్చింది. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. అలాగే ఆరోగ్యశ్రీ పథకం పరిధిని రూ. 10 లక్షలకు పెంచింది. ఇప్పుడు ఎంతో కీలకమైన రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేసేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రకటించింది. ఈ స్కీమ్ ద్వారా ఎకరాకు రూ. 15 వేలు ఆర్థికసాయం అందిస్తామని తెలిపింది. రైతు కూలీలను ఆదుకుంటామని భరోసా ఇచ్చింది. వారికి ఏటా రూ. 12 వేలు ఇస్తామని భరోసా కల్పించింది. రైతుల రుణాలను మాఫీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఒకేసారి రూ. 2 లక్షల రుణాన్ని మాఫీ చేస్తామని ప్రకటించింది. ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకునే దిశగా చర్యలు ప్రారంభించింది. రైతు రుణమాఫీపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని.. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పారు.మరోవైపు 6 గ్యారంటీల్లో మిగిలిన పథకాలను అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రయత్నాలు చేస్తోంది. ఇచ్చిన హామీలను 100 రోజుల్లోపే అమలు చేస్తామని సీఎం చాలాసార్లు చెప్పారు. ఆ మాట నెలబెట్టుకునే దిశగా కార్యాచరణ మొదలుపెట్టారు. త్వరలో గృహజ్యోతి పథకాన్ని అమలు చేయనున్నారు. ఇప్పటికే ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అర్హులను నిర్ణయించే ప్రక్రియ కొనసాగుతుంది. గృహజ్యోతి స్కీమ్ ద్వారా 200 యూనిట్ ఉచిత విద్యుత్ ను పేదలకు అందిస్తారు.అలాగే రూ. 500కే గ్యాస్ సిలిండర్లు అందించేందుకు చర్యలు చేపట్టారు. మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల పథకంపైనా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇలా 6 గ్యారంటీలను అమలు చేయడానికి చిత్తశుద్ధితో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రయత్నాలు చేస్తోంది.


## ప్రజలకు నిజాలు చెప్పాల్సిన అవసరం తమపై ఉంది

పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో కేటీఆర్ తో పాటు సహచర ఎమ్మెల్యేలందరూ బహిరంగ సభకు ప్రత్యేక బస్సులో తరలారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే కాకుండా.. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు కూడా ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయమైన తెలంగాణ భవన్ నుంచి నల్లగొండ సభకు వెళ్లే క్రమంలో మాజీ మంత్రి కడియం శ్రీహరి మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ నదీ జలాల పైన కేంద్రం పెత్తనాన్ని గత పది సంవత్సరాలుగా అడ్డుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం అని చెప్పారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాత్రం కేవలం రెండు నెలల్లోనే కృష్ణ, గోదావరి నది జలాల బోర్డులకు నదుల నిర్వహణను అప్పజెప్పిందని తెలిపారు.తెలంగాణ రైతాంగం భవిష్యత్తును అంధకారం చేసే ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ గళం ఎత్తిందని పేర్కొన్నారు. నది జలాల పరిరక్షణ కోసం, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈరోజు నల్గొండ జిల్లాలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ నిర్వహించే బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ భయపడిందని, మంగళవారం జరిగిన అసెంబ్లీలో తమపై అబద్దాలు ప్రచారం చేసిందన్నారు. తెలంగాణ ప్రజలకు నిజానిజాలు తెలియజేయాల్సిన అవసరం తమపై ఉందన్నారు మాజీ మంత్రి కడియం శ్రీహరి. ఈరోజు మా పార్టీ అధ్యక్షులు తెలంగాణ ప్రజలకు నది జలాల పైన, వాటిని కేంద్రానికి అప్పజెప్పితే వచ్చే నష్టాల పైన సభలో వివరిస్తారని తెలిపారు. తెలంగాణ నదీ జలాల పైన కేంద్రం పెద్దనాన్ని ఎట్టి పరిస్థితులలో ఒప్పుకోమన్నారు. ఈరోజు ప్రారంభమైన జల ఉద్యమం మొదటి అడుగు మాత్రమే అని హెచ్చరించారు.

## అంచనా 2వేల 472కోట్లు..
# ఖర్చు 4వేల 321కోట్లు

- మేడిగడ్డపై విజిలెన్స్ రిపోర్ట్‌లో సంచలన విషయాలు!!
- 133.67 శాతం అంచనాలు పెంచిన గత ప్రభుత్వం

**హైదరాబాద్ :** మేడిగడ్డ బ్యారేజ్‌కు సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. తెలంగాణ సర్కార్ విజిలెన్స్ విచారణ చేపట్టడంతో అనేక అక్రమాలు బయటపడ్డాయి. కేసీఆర్ సర్కార్ భారీగా అంచనాలను పెంచేసినట్టు విజిలెన్స్ విచారణలో తేలింది. మేడిగడ్డ ప్రాజెక్టు మొదట అంచనా రూ. 2 వేల 472 కోట్లు. ఏకంగా 133.67 శాతం అంచనాలు గత ప్రభుత్వం పెంచేసింది. 4 వేల 321 కోట్లు ఖర్చు చేసింది కేసీఆర్ సర్కార్. ఈ విషయాలను ఆధారాలతో సహా విజిలెన్స్ బయటపెట్టింది.డ్యామ్ కుంగిపోవడానికి గల అనేక కారణాలు, అనుమానాలను తెరపైకి తీసుకొచ్చింది విజిలెన్స్. డ్యామ్ నిర్మాణం పూర్తయ్యాక కాఫర్ డ్యామ్, షీట్ పైల్స్‌ను తొలగించలేదు. అందువల్లే పియర్స్ కుంగి ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తం చేసింది. నదీ సహజ ప్రవాహంపై కాఫర్ డ్యామ్ ప్రభావం పడిందని తేల్చింది. డిజైన్‌లో ఉన్నట్లుగా కటాఫ్ వాల్స్‌కు, రాఫ్ట్ వాల్స్‌కు మధ్య నిర్మాణం జరగలేదని విజిలెన్స్ విచారణలో తేలింది. అసలు నిర్మాణమే పూర్తి కాకపోయినా 2019న సెప్టెంబర్ 10న సర్టిఫికెట్ జారీ చేసింది. పనులు పూర్తికాకుండానే 2021 మార్చి 15న ఏజెన్సీకి పనులు పూర్తైనట్లు సర్టిఫికెట్ ఇచ్చేసింది అప్పటి గులాబీ సర్కార్. ఇంజనీర్ ఇన్ ఛార్జ్ ఇచ్చిన నోటీసును కూడా పట్టించుకోకుండా రూ. 159 కోట్ల సెక్యూరిటీస్ కూడా విడుదల చేసింది.ప్రాజెక్ట్ నిర్మాణ అనుమతుల విషయంలో కూడా భారీగా లోపాలు ఉన్నట్టు తేల్చింది విజిలెన్స్. అసలు అనేక నిర్మాణాలకు ఉన్నతాధికారుల అనుమతే లేనట్టు తేల్చింది. 2019 జూన్ 19న బ్యారేజ్ ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకూ ఏ ఏజెన్సీ గానీ, నీటిపారుదల శాఖ గాని ఎలాంటి తనిఖీలు, పరిశీలనలు చేయలేదని మొత్తం మేడిగడ్డ బ్యారేజ్ నిర్వహణ అస్తవ్యస్థంగా ఉందని తెలిపింది. ప్రతి వర్షాకాలం తర్వాత మేడిగడ్డ బ్యారేజ్ యాప్రాన్ ప్రాంతాన్ని మెయింటెనెన్స్ చేయాలి. కానీ అలా జరగలేదు. నిబంధనల ప్రకారం బ్యారేజ్ లో నీటి నిల్వల పెంపు, తగ్గుదల స్థాయిలను సరిగా మెయింటైన్ చేయలేదు. అసలు బ్యారేజ్ నిర్మించిన కాంట్రాక్టర్ నిర్మాణ పనుల మొత్తాన్ని పూర్తిచేయనే లేదని తేల్చింది విజిలెన్స్.మరో సంచలన విషయాన్ని బయటపెట్టింది విజిలెన్స్ రిపోర్ట్. లీకైన 6, 7, 8 పిల్లర్లను అస్సలు కాంట్రాక్ట్ సంస్థ ఎల్ అండ్ టి నిర్మించలేదు. ఆ పిల్లర్లను సబ్ కాంట్రాక్ట్ సంస్థ నిర్మించింది. ఈ వ్యవహారంపై పూర్తి ఆధారాలను విజిలెన్స్ సేకరించింది. మరో వైపు 3-డీ నమూనాల అధ్యయనాల ప్రకారం బ్యారేజ్ ఎగువ దిగువన వరద ప్రవాహాన్ని తగ్గించే పనులు చేపట్టనట్టు కూడా గుర్తించింది. ప్రాజెక్టులో ఏవైనా లోపాలున్నా.. నిర్మాణంలో అవకతవకలున్నా.. సరిచేయాల్సిన బాధ్యత నిర్మాణ సంస్థదే. కానీ ప్రాజెక్ట్ కుంగిన తర్వాత అలా జరిగే అవకాశం లేకుండా పోయింది. ఎందుకంటే 2021లో కంప్లీషన్ సర్టిఫికెట్ ఇవ్వడానికి ముందే డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ 2020 నవంబర్ 11 నుంచి మొదలవుతుందంటూ ఇంజినీర్ ఇన్ చీఫ్ లేఖ విడుదల చేశారు. వాస్తవానికి బ్యారేజ్ పూర్తిగా నిర్మించి.. రెండేళ్లు పూర్తయిన తర్వాత అంతా బాగుంది అనుకుంటేనే ఈ లయబిలిటీ సర్టిఫికెట్ ఇవ్వాలి. కానీ ఇంజినీర్ ఇన్ చీఫ్ నిర్మాణం పూర్తికాకుండానే ఈ సర్టిఫికెట్ ఇచ్చేశారు. అంతేకాదు సంస్థ సమర్పించిన బ్యాంక్ గ్యారంటీల తిరిగి చెల్లింపుకు అధికారులు అనుమతినిచ్చేశారు. దీంతో ఇప్పుడీ భారం మొత్తం ప్రజలపై పడనుంది. దీనిపై ఇంజినీర్ ఇన్ చీఫ్ పై సీరియస్ యాక్షన్ తీసుకోవాలని సిఫార్స్ చేసింది విజిలెన్స్. బ్యారేజ్ కుంగుబాటుకు గల కారణాలు కోసం ప్రాజెక్టు డిజైన్స్ అండ్ డ్రాయింగ్స్ పరిశీలించాలని విజిలెన్స్ రిపోర్ట్ అభిప్రాయం వ్యక్తం చేసింది. వాటితోపాటు జియోలాజిక్ ఇన్వెస్టిగేషన్ తో బ్యారేజ్ లోని అన్ని కాంపోనెన్లు డిజైన్ ప్రకారమే ఉన్నాయా? ఒక దానికొకటి అనుసంధానమై పటిష్టంగా ఉన్నాయా? అన్న విషయాలను పరిశీలించేందుకు నిపుణుల కమిటిని ఏర్పాటు చేయాలని విజిలెన్స్ నివేదిక ప్రభుత్వనికి సిఫార్స్ చేసింది.



## ప్రాజెక్టుల పేరుతో దోచుకున్నారు

చూస్తున్నారు. సీఎం కుర్చీ పోగానే.. నీళ్లు, ఫ్లోరైడ్ బాధితులు గుర్తొచ్చారా? కాలు విరిగిందని సానుభూతితో ఓట్లు పొందా లని చూస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వద్దకు వచ్చేందుకు కేసీఆర్ ఎందుకు భయప డుతున్నారు. రూ.వేల కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు కుంగితే చిన్న విషయంగా మాట్లాడుతున్నారు. ఏముంది చిన్న పిల్లర్లు కుంగాయని తేలికగా మాట్లాడుతున్నారు. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రా నికి అప్పగించింది కేసీఆరే. ప్రాజెక్టులను కేంద్రం నిర్వహించేందుకు గత ప్రభుత్వం నిధులు కూడా ఇచ్చింది. సాగునీటి శాఖపై అసెంబ్లీలో శ్వేత పత్రం పెడతాం.. కేసీఆర్ వచ్చి మాట్లాడాలి. ప్రజల కోసం బయటికి వెళ్లే అలవాటు కేసీఆర్‌కు ఏనాడూ లేదు. ఎంపీ ఎన్నికల్లో కొన్ని ఓట్లు తెచ్చుకునేందుకు కొత్త ఎత్తుగడ ఎత్తుకున్నారు" అని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరారవుతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీపీఐ ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు, ఎంఐఎం నేతలు ప్రాజెక్టును పరిశీలించిన వారిలో ఉన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ వంతెన కుంగిందని వార్తలు రాగానే తొలుత బీఆర్ఎస్ నేతలు స్పందించలేదు. ఏమీ పట్టనట్టు వ్యవహరించారు. ఆ ప్రాజెక్టుకు ఏమీ నష్టం జరగలేదని అన్నట్టు కిమ్మనకుండా ఉన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం మొదలుపెట్టిన రోజు కాళేశ్వరంలో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. ఆ సమయంలో రేవంత్ రెడ్డి అదే విషయాన్ని పదేపదే ప్రస్తావించారు. ఆ తర్వాత అన్నారం బ్యారేజ్ లో డ్యామేజ్ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోనికి అన్ని బ్యారేజ్ లది ఇదే పరిస్థితి అని నాడు కాంగ్రెస్ నేతలు మొత్తుకున్నారు. ఎన్నికల సమయంలో మేడిగడ్డ అంశంపై హాట్ టాపిక్ గా ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడటం వల్లే ప్రాజెక్టులకు ఈ పరిస్థితి దాపురించిందని రేవంత్ రెడ్డి అనేకసార్లు విమర్శించారు. అప్పటి సీఎం కేసీఆర్ సరైన శ్రద్ధ పెట్టకపోవడం వల్లే ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు జరిగాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతిపై విచారణ చేయిస్తామని హెచ్చరించారు. తొలుత సైలెంట్ గా ఉన్న బీఆర్ఎస్ నేతలు ఆ తర్వాత మేడిగడ్డపై స్పందించారు. బ్యారేజ్ కు డ్యామేజ్ జరగలేదని అప్పటి మంత్రి హరీశ్ రావు సన్నాయి నొక్కులు నొక్కారు. రెండు పిల్లర్ల మధ్య ఉండే గ్యాప్ ను చూసి పగుళ్లు అని ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ నేతలపై ఎదురుదాడికి దిగారు. సోషల్ మీడియాలో ఫేక్ ఫోటోలు పెట్టి కాంగ్రెస్ నేతలను హేళన చేసే ప్రయత్నం చేశారు.

## మల్కాజిగిరి బాద్ షా భద్రారెడ్డి ?

**ఇప్పటికే ప్రతి సమావేశంలో భాగస్వామ్యం...** అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత నుండే మల్కాజ్ గిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ లో రాజకీయ పావులు కదిలాయి.గ్రేటర్ పరిధిలో బి ఆర్ ఎస్ ఎక్కువ సీట్లు గెలుచుకోవడంతో పార్లమెంట్ స్థానాలను కూడా ఎక్కువగా గెలవాలని బి ఆర్ ఎస్ అధిష్టానం మొదటి నుండే ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు అర్థం అవుతుంది.ప్రస్తుతం ఉన్న పరిస్థితులల్లో కాంగ్రెస్ ను దీటుగా ఎదుర్కోవాలంటే మల్లారెడ్డి కుటుంబమే సరి అయినదని బి ఆర్ ఎస్ భావించినట్టు అర్థం అవుతుంది.దీనికి గాను మల్లారెడ్డి కుమారుడు భద్రారెడ్డి ని రంగంలోకి దింపి నియోజక వర్గంలో జరిగే ప్రతి సమావేశంలో పాల్గొనే విధంగా ప్రణాళికలు చేసినట్టు తెలుస్తోంది.ఇప్పటికే మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉండటం భద్రారెడ్డి కి మరింత కలిసి వచ్చే అంశంగా చెప్పవచ్చు.

**బొంతు గొంతు మార్చడంతో...** బిఅర్ఎస్‌లో టికెట్ పై ఆశలు వదులుకున్న బొంతు ,ముఖ్యమంత్రి ని కలవడంతో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది.మల్కాజ్ గిరి పార్లమెంట్ స్థానంలో మైనంపల్లి హనుమంతరావు సైలెంట్ గ ఉండటం తో మల్కాజిగిరి టికెట్ కోసమే బొంతు రామ్మోహన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసినట్టు సమాచారం.డిప్యూటీ మేయర్ మోతే శోభన్ రెడ్డి కూడా రేవంత్ రెడ్డి నీ కలవడంతో రాజకీయం మరింత రసవత్తరంగా మారుతుంది మరి కొంత మంది కార్పొరేటర్లు ,కార్యకర్తలు కూడా బొంతు తో పాటు కాంగ్రెస్ లోకి వెళ్లొచ్చు అని సమాచారం.బొంతు కాంగ్రెస్ వైపు చూస్తుండటం తో భద్రారెడ్డి కి మార్గం సులువు అయినట్టుగా తెలుస్తుంది.

## తెలంగాణలో బదిలీల పర్వం

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికారుల బదీల ప్రక్రియ కొనసాగుతోంది. చాలా శాఖల్లోనూ అధికారులకు స్థానచలనం కలుగుతోంది. ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖలోకి 395 మంది ఎంపీడీవోలను సర్కార్ వేరే చోటుకి పంపింది. అలాగే ఎక్సైజ్ శాఖలోనూ భారీగా బదిలీలు జరిగాయి.మరో రెండు నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ బదిలీలు జరుగుతున్నాయి. ఈసీ మార్గదర్శకాలతో ప్రభుత్వం 14 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్లకు స్థాన చలనం కల్పించింది. ఈ క్రమంలోనే తాజాగా కాంగ్రెస్ సర్కార్ 40 మంది మున్సిపల్ కమిషర్లను బదిలీ చేసింది.రానున్న రోజుల్లో మరికొన్ని శాఖల్లోనూ అధికారులకు స్థానచలనం జరిగే అవకాశాలున్నాయి. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందు ఎన్నికల విధులకు అనుబంధంగా ఉండే శాఖల్లోకి అధికారులను బదిలీ చేసే అవకాశం ఉంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ వస్తుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో బదిలీల ప్రక్రియను మరింత వేగవంతం చేశారు.

## మేడిగడ్డ నిర్మాణంలో ఎన్నో లోపాలున్నాయి

సీఎం రేవంత్ పేర్కొన్నారు. మేడిగడ్డలో అసలేం జరిగిందో ప్రజలకు నిజాలు తెలియాలన్నారు. డ్యామ్ డిజైన్ లో చాలా తప్పులున్నాయి. కాంగ్రెస్ హయాంలో కట్టిన పలు ప్రాజెక్టులు ఇప్పటికీ దృఢంగా ఉన్నాయని, ఇటీవల కట్టిన ప్రాజెక్టులు ఎందుకు కుంగిపోతున్నాయని ప్రశ్నించారు. సాగునీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలని, అలాంటి ప్రాజెక్టులను సరిగ్గా నిర్మించనిపక్షంలో నష్టపోయేది మనమేనన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఖజానా డబ్బు చాలా వృథా అయిందని, ఇష్టారాజ్యంగా ప్రాజెక్టులను నిర్మించి.. అభివృద్ధి చేశామని ప్రజల్ని మోసం చేశారని సీఎం రేవంత్ విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలని పెద్దలు చెప్పారని సీఎం రేవంత్‌రెడ్డితెలిపారు. దేవాలయాలు ఎంత పవిత్రమైనవో.. రైతులకు ప్రాజెక్టులూ అంతేనని చెప్పారు. ఐదో రోజు అసెంబ్లీ సమావేశాల్లో స్వల్పకాలిక చర్చలో ముఖ్యమంత్రి మాట్లాడారు."తెలంగాణకు ప్రధానంగా తాగు, సాగునీటి కోసం రెండు వనరులున్నాయి. అవి కృష్ణా, గోదావరి జలాలు. కృష్ణా జలాలపై ఇప్పటికే కొంత మేర శాసనసభలో చర్చించాం. విజిలెన్స్ కమిటీ ప్రాథమికంగా ఓ నివేదిక ఇచ్చింది. బ్యారేజీ నిర్మాణంలో తీసుకున్న నిర్ణయాలు, నిర్వహణలో నిర్లక్ష్యం సహా అనేక విషయాలను అందులో ప్రస్తావించింది. ఇప్పటికీ బ్యారేజీ వద్ద ఏం జరిగిందో ఎవరికీ తెలియదు. కొంతమంది సీనియర్లు ఉన్నప్పటికీ వారికి పూర్తి అవగాహన ఉందో లేదో తెలియదు. అందుకే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరినీ బ్యారేజీ సందర్శనకు రావాలని కోరాం. అదే జరిగితే అక్కడి వాస్తవ పరిస్థితులు ప్రతి ఒక్కరికీ తెలుస్తాయి. కాళేశ్వరం ప్రాజెక్టు ఎంతో గొప్పది.. అద్భుతం.. అని ప్రచారం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు భారాస నేతలకు ఏటీఎంలా మారిందని.. వారి ఇళ్లల్లో కనకవర్షం కురిసిందని మేం అనడం లేదు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలియాలి. అదొక్కటే మా ఉద్దేశం. ప్రాజెక్టుల వద్ద ఉన్న వాస్తవ పరిస్థితులను పరిశీలించి రెండు మూడు రోజుల్లో శ్వేత పత్రం విడుదల చేస్తాం" అని రేవంత్ రెడ్డి వివరించారు.

## సుదీర్ఘ నిరసనకు సిద్ధమైన రైతులు

కావాల్సినవన్నీ మా ట్రాలీల్లో ఉన్నాయి. ఆరు నెలలకు సరిపడా రేషన్, డీజిల్‌తో మేం మా ప్రాంతాల నుంచి బయలుదేరాం' అని ఓ రైతు మీడియాకు వెల్లడించారు. ఆయన రెండు ట్రాలీల్లో సామగ్రిని తీసుకొని పంజాబ్‌లోని గురుదాస్‌పుర్ నుంచి దేశ రాజధానికి వస్తున్నారు. తమ యాత్రను భగ్నం చేసేందుకు ట్రాక్టర్లకు డీజిల్ దొరక్కుండా చేస్తున్నారని పలువురు రైతులు ఆరోపించారు. 2020-21లో ఉద్యమించిన రైతులు పలువురు ప్రస్తుత ఆందోళనలో పాల్గొంటున్నారు. అప్పట్లో వారు కొన్ని నెలల పాటు దిల్లీలో చలిని లెక్క చేయకుండా నిరసన చేపట్టారు. హామీ ఇచ్చినట్టుగా కేంద్రం తమ డిమాండ్లను నెరవేర్చలేదని, ఇప్పుడు వాటిని సాధించుకున్నాకే తిరిగి వెనక్కివెళతామని వారు స్పష్టంచేశారు. కాగా రైతులు తలపెట్టిన మెగా మార్చ్‌లో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. పంజాబ్, హరియాణా మధ్య ఉన్న శంభు సరిహద్దు వద్దకు భారీ సంఖ్యలో వచ్చిన రైతులపై పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. దిల్లీ దిశగా కదులుతున్న వారిని అడ్డుకునేందుకు ఈ చర్యలు తీసుకున్నారు. దీంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. బాష్పవాయువు ప్రయోగంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగతో నిండిపోయిన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. అలాగే బలగాలు డ్రోన్లతో స్మోక్ బాంబ్స్‌ను జారవిడిచారు. దీంతో నిరసనకారులు, మీడియా ప్రతినిధులు పరుగులుపెట్టినట్లు తెలుస్తోంది. ఆందోళనకారులు వారి ప్రణాళిక ప్రకారం 'దిల్లీ చలో' మార్చ్‌ను ప్రారంభించారు. ఈ క్రమంలోనే పంజాబ్-హరియాణా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన బారికేడ్లను వారు బద్దలుకొట్టేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. దీంతో పోలీసులు వారిని అడ్డుకునేందుకు టియర్‌గ్యాస్ ప్రయోగించినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఉదయం 10 గంటలకు పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహిబ్ నుంచి వేలాదిమంది రైతులు ట్రాక్టర్లతో దిల్లీ కి బయల్దేరారు. అటు సంగ్రూర్ నుంచి మరో బృందం కూడా ఇంద్రప్రస్థ దిశగా కదిలింది. ఈ సందర్భంగా కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ జనరల్ సెక్రటరీ శర్వణ్ సింగ్ పంధేర్ మాట్లాడుతూ.. "మేం బారికేడ్లను బద్దలుకొట్టాలనుకోవడం లేదు. చర్చలతోనే మా సమస్యను పరిష్కరించుకోవాలని భావిస్తున్నాం. నగర సరిహద్దుల్లో భారీగా బలగాలను మోహరించారు. రహదారులపై బహుళ అంచెల్లో బారికేడ్లు ఏర్పాటుచేశారు. పలు చోట్ల కాంక్రీట్ బ్లాక్స్, ఇనుప కంచెలు, మేకులను అడ్డుగా పెట్టారు. దిల్లీ అంతటా నెల రోజుల పాటు 144 సెక్షన్ విధించారు. ముందు జాగ్రత్తగా పార్లమెంట్ సమీపంలో ఉన్న సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్‌ను మూసివేశారు.సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేయడంతో భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. గాజీపుర్, చిల్లా సరిహద్దుల్లోని హైవేలపై కిలోమీటర్ల మేర వాహనాలు బారులుతీరాయి. ట్రాఫిక్ నెమ్మదిగా కదులుతోంది. కిలోమీటరు దూరానికే గంటకు పైగా సమయం పడుతుండటంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఈ క్రమంలోనే రైతులను నిర్బంధించేందుకు వీలుగా దిల్లీలోని బావనా ప్రాంతంలో తాత్కాలిక జైలుగా ఏర్పాటు చేయాలని కేంద్రం ప్రతిపాదించింది. దీన్ని దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తోసిపుచ్చారు.

**IN THE COURT OF THE HON'BLE IV ADDL, SR. CIVIL JUDGE, R.R.DISTRICT, AT LB.NAGAR**

I.A.No. 419 OF 2018
IN
O.S. No. 518 OF 2018

**BETWEEN:**
Chakali Anjaiah & others, ....Petitioners/ Plaintiffs
**AND**
B.Pentaiah & others ...Respondents/ Defendants

**SUIT SUMMONS**

To
**R3:**
Smt.Pulimamidi Narsamma, W/o Late. Pentaiah, Aged about 66-Years, Occ: House-wife, R/o Pedda Toopra-Village, Shamshabad-Mandal, Ranga Reddy District- (T.S.)

**....RESPONDENT No.3**

WHEREAS the Petitioners/Plaintiffs had filed the above Suit as well as I.A. for Perpetual tual Injunction and Ad-Interim Injunction against the Respondents/Defendants in respect of Suit Schedule Property i.e. Land in Sy. No.155 Ext. Ac.1-23Gts., Sy.No.156 Ext. Ac.1-39Gts., Sy.No.157 Ext. Ac.1-28Gts., Sy. No. 158 Ext. Ac.2-05Gts., Sy.No.159 Ext. Ac.2-33Gts., Sy.No.161 Ext. Ac. 1-35Gts., Sy.No.162 Ext. Ac.1-39Gts., Sy. No.163 Ext. Ac.00-14Gts., situated at Pedda Toopra-village, Shamshabad Mandal, R.R. District as to "Not to Interfere". As the Respondent No.3 has been avoiding to receive the Court Notice and as per directions of this Hon'ble Court, the present publication is made against You i.e. Respondent No.3 for causing your appearance on 14.03.2024 at 10.30 AM to answer the Suit-claim.

Therefore, You i.e. Respondent No.3 is hereby called upon to appear either in person or through your Advocate duly instructed to appear in the above I.A. No. 419 of 2018 in O.S.No. 518 of 2018 Suit on 14.03.2024 at 10.30 AM to answer the said Petition in the above Court at L.B.Nagar, R.R. District, failing which the matter will be heard and decided by setting you Ex. Parte.

**(By Order of the Court)**
G. Raghuveer Pandith,
Sd/-
Advocate
Cell: 9848446149
H.No.23-178/5,
Madhura Nagar,
Shamshabad, R.R.
Dist.Counsel for the
Petitioners/Plaintiffs

**IN THE COURT OF HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT :: AT: L. B. NAGAR**

O.S. No. 350 OF 2023

**BETWEEN:**
Kamate Vasantha & others …Plaintiffs
**AND**
Smt. Nirmala Narendra Navada & others …Defendants

To
1.Smt. Nirmala Narendra Navada W/o Navada Narendra R/o Plot No.10, Karmarkar Colony, Mangal Nivas, South Shivaji Nagar, Sangli, Maharashtra - 416416, Ph:9860365057.

2.Dornala Sandeep Kumar S/o D. Satyanarayana R/o Plot No. 145, Indiranagar Colony, Moulali, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District - 40. Ph:9949049324, 7981885634.

3.Dornala Srinivas S/o D. Satyanarayana R/o S-24-158/a/15, Plot No. A37, Navodayanagar, Indiranagar, HB Colony, Moulali, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District - 40. Ph:9177423090

4.Smt. Sangeetha W/o Kailash C/o Dornala Sandeep Kumar S/o D. Satyanarayana R/o Plot No. 145, Indiranagar Colony, Moulali, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District - 40. Ph:9182085953.

5.Mandali Krishna S/o not known C/o Dornala Sandeep Kumar S/o D. Satyanarayana R/o Plot No. 145, Indiranagar Colony, Moulali, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District - 40. Ph:7416508891, 9059121963.

6.Mandali Anitha W/o not known C/o Dornala Sandeep Kumar S/o D. Satyanarayana R/o Plot No. 145, Indiranagar Colony, Moulali, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District - 40.

Take notice that the Plaintiffs have filed the above suit for Partition, Separate Possession and Declaration vide OS No. 350/2023 before the Hon'ble Prl Senior Civil Judge, R. R. District at L. B. Nagar, against you in respect of the schedule of property i.e., house plot bearing No. 11, Sy No. 87, admeasuring 358 sq yards at Badangpet Village, Balapur Mandal, earlier Saroornagar Mandal, R. R. District, North: Plot No. 12, South: Plotted area, East: 25` Wide Road, and West: 60` Wide H.T. Line Road, and the said case is posted on 22-03-2024 for your appearance, make it convenient and attend the above case before the above Hon'ble Court on 22-03-2024 at 10:30 AM, or else the Hon'ble court will proceed with the matter on merits and pass orders as per records available.

**//BY THE ORDERS OF THE HON'BLE COURT//**

**(S.VIJAY PRASHANTH)**
ADVOCATE
Off: 1-7-204, Road No.12,
Chaitanyapuri, Dilsukhnagar,
Hyderabad
Mobile: 9848040508.

# ఉమ్మడి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

## -పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క





**ఆదిలాబాద్, ఫిబ్రవరి 13(నినాదం న్యూస్ )** ఉమ్మడి ఆదిలాబాదు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా దర్బార్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా నాగోబా ఆలయంలో ఆదిలాబాద్ ఎంపీ, స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ, పిఓ లతో కలిసి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు, మెస్రం వంశీయులు అతిథులకు శాలువాలు, నాగోబా చిత్రపటాలతో సత్కరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన దర్బార్ లో పాల్గొని మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం ఆదివాసి, గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు. ఎంతో చరిత్ర కలిగి అక్షరంలో అగ్రభాగాన ఉన్న ఆదిలాబాదు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషిచేయాలని సూచించారు. గిరిజన ఆరాధ్య దైవం, కొంగు బంగారం, ఇలవేల్పు నాగోబా దేవతను భక్తి శ్రద్ధలతో పాటు ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా ఈ జాతర నిర్వహించుకోవడం జరుగుతుందని, ఇదే స్ఫూర్తితో చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయాలని అన్నారు. ఐటిడిఏ ద్వారా యువతకు వృత్తి నైపుణ్య శిక్షణలు అందించి స్వయం ఉపాధి కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గిరిజన ఆవాసాలకు రహదారులు, వంతెనల నిర్మాణం, విద్యా, వైద్యం, వ్యవసాయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా 60 కోట్ల రూపాయల వ్యయంతో నీటి శుద్ధి కేంద్రం పనులకు ఇటీవల శంఖుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యతనిస్తూ సంక్షేమం, అభివృద్ధి కొరకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రర్యాటక ప్రదేశాలను అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. దర్బార్ సందర్భంగా వచ్చిన ప్రజాఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి నాగోబా దర్బార్ ను ఆనవాయితీగా నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. నాగోబా ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్య, వైద్యం, గిరిజన అభివృద్ధి, సంక్షేమాన్ని నిధులు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఉట్నూర్ లో సిహెచ్సి ఆసుపత్రిలో టి-డయాగ్నస్టిక్ హబ్ కేంద్రాన్ని ప్రారంభంచుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పి.ఎస్ మాట్లాడుతూ, జాతర ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, పారిశుద్యం, త్రాగునీరు, విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగకుండా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామని తెలిపారు. విద్యా, వైద్యం, వ్యవసాయం, విద్యుత్, రహదారులు, త్రాగునీరు, పోడుభూములు సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించడం జరిగిందని అన్నారు. దర్బార్ లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఐటిడిఏ పిఓ ఖుష్బూ గుప్తా స్వాగతోపన్యాసం చేస్తూ, గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు తీసుకుంటున్న వివరాలను ఆమె వివరించారు. ఎస్పీ గౌస్ అలాం మాట్లాడుతూ, జాతర నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్న పోలీస్ లను నేరుగా సంప్రదించాలని ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్నారు. అంతకుముందు వివిధ ఆదివాసీ నాయకులు వారి సమస్యలను విన్నవించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శనలు ఆహ్వానితులను ఎంతగానో అలరించాయి. ఈ దర్బార్ లో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE IV ADDL, SR. CIVIL JUDGE, R.R.DISTRICT, AT LB.NAGAR**

O.S. No. 518 OF 2018

**BETWEEN:**
Chakali Anjaiah & others, ...Plaintiffs
**AND**
B.Pentaiah & others ...Defendants

**SUIT SUMMONS**

To
**D3:**
Smt.Pulimamidi Narsamma, W/o Late. Pentaiah, Aged about 66-Years, Occ: House-wife, R/o Pedda Toopra-Village, Shamshabad-Mandal, Ranga Reddy District- (T.S.)

**....DEFENDANT No.3**

WHEREAS the Plaintiffs had filed the above Suit for Perpetual Injunction against the Defendants in respect of Suit Schedule Property i.e. Land in Sy. No.155 Ext. Ac.1-23Gts., Sy. No. 156 Ext. Ac.1-39Gts., Sy.No.157 Ext. Ac.1-28Gts., Sy. No. 158 Ext. Ac.2-05Gts., Sy. No.159 Ext. Ac.2-33Gts., Sy.No.161 Ext. Ac.1-35Gts., Sy. No.162 Ext. Ac.1-39Gts., Sy. No.163 Ext. Ac.00-14Gts., situated at Pedda Toopra-village, Shamshabad Mandal, R.R. District as to "Not to Interfere". As the Defendant No.3 has been avoiding to receive the Court Summons and as per directions of this Hon'ble Court, the present publication is made against You i.e. Defendant No.3 for causing your appearance on 14.03.2024 at 10.30 AM to answer the Suit-claim.

Therefore, You i.e. Defendant No.3 is hereby called upon to appear either in person or through your Advocate duly instructed to appear in the above Suit on 14.03.2024 at 10.30 AM to answer the Suit-claim in the above Court at L.B.Nagar, R.R. District, failing which the matter will be heard and decided by setting you Ex. Parte.

**(By Order of the Court)**
G. Raghuveer Pandith,
Sd/-
Advocate
Cell: 9848446149
H.No.23-178/5,
Madhura Nagar,
Shamshabad, R.R.
Dist.Counsel for the
Petitioners/Plaintiffs

# భద్రాద్రి ఈవో రమాదేవి బదిలీపై నిరసన



**ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13(నినాదం) :** దక్షిణ అయోధ్య గా పేరుగాంచిన భద్రాద్రి ఆలయానికి దేశం నలుమూలల నుండి రామయ్య సన్నిధికి భక్తి ప్రపత్తులతో వచ్చే భక్తులకు అరాకొరా సౌకర్యాలు కల్పిస్తూ... పైరవీదారులకు పెద్దపీఠ వేసేవారు గత అధికారులు. ఆలయ ఈవో గా రమాదేవి భాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఆలయం లో గుణాత్మక మార్పు చోటుచేసుకుంది. ఆలయ అధికారుల నిర్లక్ష్యం పై ఈవో రమాదేవి కఠినంగా వ్యవహరించారు. చాలా కాలం పాటు ఒకే స్థానంలో తిష్ట వేసుకున్న వారికి స్థానచలనం కలిగించడంతో ఈవో ఆలయంలో అవినీతి జలగలకు రమాదేవి కంటకంగా మారారు. భద్రాద్రి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం పలు చర్యలు తీసుకోవడంతో ఈవో రమాదేవి పై రామ భక్తులకు గురి కుదిరింది. ఆలయం మరింత అభివృద్ధి చేందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్న తరుణంలో ఈవో రమాదేవి బదిలీపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి . ఈవో బదిలీ పై అర్చకులు, ఆలయ ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయంలో అవినీతి జలగలు రాజకీయ అండదండలతో ఈవో ను బదిలీ చేపించారంటూ ఆరోపిస్తున్నారు. ఆలయ అభివృద్ధికి ఈవో రమాదేవి కఠినంగా వ్యవహరిస్తూ ఒకింత అతి చేస్తున్నారనే విమర్శలున్నాయి. అయినా ఆలయంలో అవినీతి కి ఆస్కారం లేకుండా చేయాలంటే ఆమాత్రం కఠినంగా వ్యవహరించాల్సిన పరిస్థితీ నెలకొంది. ఈ నేపథ్యంలో ఆలయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఈవో రమాదేవి కీసరకు బదిలీ చేస్తున్నట్లు వచ్చిన జీవోను వెంటనే నిలిపివేయాలని భద్రాద్రి ఆలయ అర్చకులు ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ కార్య నిర్వహణ అధికారి కార్యాలయం ముందు ఆలయ అర్చకులు ఉద్యోగుల సంఘం నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఆలయ ఈవో రమాదేవి బదిలీని వెంటనే నిలిపివేయాలని నినాదాలు చేశారు.



**సెంథిల్ ఇన్ఫోటెక్ లిమిటెడ్**

157, ధనలక్ష్మీ సొసైటీ, మహేంద్ర హిల్స్, ఈస్ట్ మారేడ్ పల్లి, సికింద్రాబాద్- 500026, తెలంగాణ, ఇండియా
CIN No: L72200TG1997PLC026943

**డిసెంబర్ 31, 2023 నాటి త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ముగింపు కొరకు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల నమూనా**

| వివరములు | త్రైమాసికపు ముగింపు | | | తొమ్మిది నెలల ముగింపు | | సంవత్సరపు ముగింపు |
|---|---|---|---|---|---|---|
| | 31.12.2023 | 30.09.2023 | 31.12.2022 | 31.12.2023 | 31.12.2022 | 31.03.2023 |
| | (ఆడిట్ కాని) | | | (ఆడిట్ కాని) | | (ఆడిట్ అయినవి) |
| నిర్వహణల నుండి మొత్తము ఆదాయము | 2.20 | 3.70 | 2.10 | 8.65 | 8.75 | 11.76 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము (పన్ను మరియు అసాధారణ ఐటమ్స్‌కు ముందు) | 0.13 | 0.31 | 0.20 | 0.73 | 0.96 | 0.59 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము పన్నుకు ముందు (అసాధారణ ఐటమ్స్ తరువాత) | 0.13 | 0.31 | 0.20 | 0.73 | 0.96 | 0.59 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) పన్నుల తర్వాత (అసాధారణ ఐటమ్స్ తరువాత) | 0.13 | 0.31 | 0.20 | 0.73 | 0.96 | 0.45 |
| ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) | 0.13 | 0.31 | 0.20 | 0.73 | 0.96 | 0.45 |
| చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ఒక్కొక్కటి రూ. 10/- చొప్పున) | 505.00 | 505.00 | 505.00 | 505.00 | 505.00 | 505.00 |
| ఒక వాటాకు ఆదాయములు (ముఖ విలువ ఒక్కొక్కటి రూ. 10 చొప్పున) | | | | | | |
| బేసిక్ (రూ.) | 0.00 | 0.01 | 0.00 | 0.01 | | 0.01 |
| డైల్యూటెడ్ (రూ.) : | 0.00 | 0.01 | 0.00 | 0.01 | | 0.01 |

**గమనికలు:**
1) ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాలను ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించి, 12 ఫిబ్రవరి, 2024న జరిగిన బోర్డు డైరెక్టర్ల సమావేశములో ఆమోదించడమైనది.
2) సెబి (లిస్టింగ్ మరియు ఇతర డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసికపు మరియు సంవత్సరపు ఆర్థిక ఫలితాలతో పైన తెలిపిన వివరణాత్మక నమూనాను స్టాక్ ఎక్స్చేంజ్‌లో దాఖలు చేయడమైనది. త్రైమాసికపు మరియు సంవత్సరపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com వద్ద కూడా లభ్యమగును

బోర్డు ఉత్తర్వు ద్వారా
సెంథిల్ ఇన్ఫోటెక్ లిమిటెడ్ తరఫున
సం/- (సి. పిచ్చండి)
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 01256061

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 12.02.2024

**శ్రీ హవిష హాస్పిటాలిటీ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్**

(పూర్వపు) శ్రీ మాత్రే పవర్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ & శ్రీ శక్తి ఎల్‌పిజి లిమిటెడ్)
నమోదిత కార్యాలయం: వీనస్ ప్లాజా, బేగంపేట్, హైదరాబాద్-500016

**31 డిసెంబర్, 2023 నాటి త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ముగింపు ఆడిట్ కానీ ఆర్థిక ఫలితాల స్టేట్‌మెంట్**

INR లక్షలలో, ఇతర విధంగా తెలియజేస్తే తప్ప

| క్ర. సం. | వివరములు | త్రైమాసికపు ముగింపు | | | తొమ్మిది నెలల ముగింపు | | సంవత్సర ముగింపు |
|---|---|---|---|---|---|---|---|
| | | 31-డిసెంబర్-23 | 30-సెప్టెంబర్-23 | 31-డిసెంబర్-22 | 31-డిసెంబర్-23 | 31-డిసెంబర్-22 | 31-మార్చి-23 |
| | | ఆడిట్ కానివి | ఆడిట్ కానివి | ఆడిట్ కానివి | ఆడిట్ కానివి | ఆడిట్ కానివి | ఆడిట్ అయినవి |
| I | ఆపరేషన్స్ నుండి రెవెన్యూ | 391.58 | 379.28 | 423.30 | 1,105.50 | 1,267.02 | 1,620.55 |
| II | ఇతర ఆదాయం | 41.85 | 43.34 | 43.78 | 129.91 | 135.27 | 179.01 |
| III | **మొత్తం ఆదాయం (I+II)** | **433.43** | **422.62** | **467.08** | **1,235.41** | **1,402.29** | **1,799.56** |
| IV | **వ్యయములు** | | | | | | |
| | వినియోగించిన మెటీరియల్స్ వ్యయం | 60.84 | 61.69 | 74.14 | 176.85 | 212.00 | 226.30 |
| | ఉద్యోగుల ప్రయోజన వ్యయం | 133.04 | 132.57 | 134.04 | 385.78 | 349.54 | 497.70 |
| | ఆర్థిక వ్యయములు | 128.26 | 128.49 | 4.24 | 384.29 | 9.06 | 19.48 |
| | తరుగుదల మరియు రుణవిమోచన వ్యయం | 56.09 | 51.23 | 29.74 | 164.07 | 89.22 | 78.84 |
| | ఇతర వ్యయములు | 102.69 | 109.61 | 163.03 | 300.07 | 574.54 | 772.25 |
| | **మొత్తం వ్యయములు (IV)** | **480.92** | **483.58** | **405.20** | **1,411.06** | **1,234.36** | **1,594.57** |
| V | **లాభం/(నష్టం) పన్నుకు ముందు (III-IV)** | **(47.49)** | **(60.96)** | **61.88** | **(175.65)** | **167.93** | **204.99** |
| VI | **మొత్తం వ్యయం:** | | | | | | |
| | ప్రస్తుత పన్ను | - | - | - | - | - | - |
| | వాయిదా వేసిన పన్ను | - | - | - | - | - | 55.25 |
| | మొత్తం పన్ను వ్యయం | - | - | - | - | - | **55.25** |
| VII | **ప్రస్తుత సంవత్సరానికి నికర లాభం/(నష్టం) పన్ను తర్వాత (V-VI)** | **(47.49)** | **(60.96)** | **61.88** | **(175.65)** | **167.93** | **149.74** |
| VIII | **ఇతర సమగ్ర ఆదాయం (నికర పన్ను)** | | | | | | |
| | ఐటములు లాభం మరియు నష్టానికి తిరిగి వర్గీకరించబడలేదు | - | - | - | - | - | - |
| | ఈ ఐటములకు సంబంధించిన ఆదాయ పన్ను | - | - | - | - | - | - |
| IX | **మొత్తం సమగ్ర ఆదాయం/(నష్టం) (VII-VIII)** | **(47.49)** | **(60.96)** | **61.88** | **(175.65)** | **167.93** | **149.74** |
| X | **ఒక వాటాకు ఆదాయములు** | | | | | | |
| | ఒక వాటాకు బేసిక్ ఆదాయములు | (0.02) | (0.02) | 0.02 | (0.06) | 0.06 | 0.05 |
| | ఒక వాటాకు డైల్యూటెడ్ ఆదాయములు | (0.02) | (0.02) | 0.02 | (0.06) | 0.06 | 0.05 |

**గమనిక :**
1) పైన తెలిపిన ఫలితములు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 13 ఫిబ్రవరి, 2024న జరిగిన సమావేశంలో డైరెక్టర్ల బోర్డుచే రికార్డులోకి తీసుకోబడినవి. 31 డిసెంబర్, 2023 త్రైమాసిక మరియు తొమ్మిది నెలల ముగింపునకు ఆర్థిక ఫలితాలు కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లచే పరిమిత సమీక్ష క్రింద పరిశీలించబడినవి. 31 డిసెంబర్, 2023 త్రైమాసిక ముగింపునకు సంఖ్యలు 31 డిసెంబర్, 2023 అర్ధ సంవత్సర ముగింపునకు సంబంధించి ఆడిట్ చేయని సంఖ్యలకు మధ్య బ్యాలెన్సింగ్ సంఖ్యలుగా ఉన్నాయి మరియు 30 సెప్టెంబర్, 2023 ముగింపు కాలం వరకు ఆడిట్ కాని సంవత్సరం నుండి తేది వరకు సంఖ్యలు ప్రచురించబడినవి.
2) సెక్యూరిటీస్ & ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 (సవరించిన విధంగా) (లిస్టింగ్ రెగ్యులేషన్స్) నిబంధనల ప్రకారం మరియు ఇతర గుర్తింపు పొందిన అకౌంటింగ్ విధానాలు మరియు పాలసీల ప్రకారం మరియు ఆతర్వాత జారీ చేయబడిన సంబంధిత అంశాలతో చదవబడే విధంగా కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 133 క్రింద నిర్దిష్టపరిచిన విధంగా కంపెనీల (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015 (Ind AS)కు అనుగుణంగా ఈ ఫలితములు తయారు చేయబడినవి.
3) 2023 సంవత్సరము నుండి మరొక్క 30 సంవత్సరాల కాలము కొరకు భూమి యొక్క లీజు హోల్డ్ హక్కుల రెన్యువల్ కొరకు కంపెనీ వారు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) తో లీజు ఒప్పందము అమలు చేసింది. Ind AS 116 ప్రకారం లీజు లయాబిలిటీపై వడ్డీ వ్యయము, ఏర్పాటు చేయబడినది మరియు 31 డిసెంబర్, 2023 తొమ్మిది నెలల ముగింపు కొరకు ఆర్థిక వ్యయము రూ. 384.29 లక్షలు, అందులో రూ. 371.17 లక్షల లీజు లయాబిలిటీపై వడ్డీ, వ్యయం కలుపబడి ఉందని ఊహించబడుతోంది.
4) 28 సెప్టెంబర్, 2023న జరిగిన కంపెనీ ఎజిఎం సమావేశంలో శ్రీ వెంకట్ మనోహర్ దొంటంశెట్టి కంపెనీ యొక్క ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌కు విలువ చేర్చుట కొరకు నాన్ క్యాష్ పరిశీల కొరకు పూర్తిగా చెల్లించిన రూ. 2/- వంతున 4,55,00,000 స్వెట్ ఈక్విటీ వాటాలు జారి మరియు కేటాయింపుకు సంబంధించిన సభ్యుల సమ్మతిని పొందింది మరియు అది కంపెనీ యొక్క ప్రస్తుత ఈక్విటీ వాటాలకు అవి సరిసమానంగా ఉంటాయి.
5) గత సంవత్సరపు సంఖ్యలు అవసరమైనచోట రీ గ్రూప్ చేయబడినవి/ తిరిగి వర్గీకరించబడినవి.
6) కంపెనీ సింగిల్ బిజినెస్ సెగ్మెంట్ అనగా "హోటల్ వ్యాపారం" కలిగివుంది.
7) పెట్టుబడిదారుల ఫిర్యాదుల స్థితి–లేదు.

శ్రీ హవిష హాస్పిటాలిటీ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ తరఫున
సం/-
డి.వి. మనోహర్
ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00223342

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13 ఫిబ్రవరి, 2024

**బోధ్‌ట్రీ కన్సల్టింగ్ లిమిటెడ్**

Bodhtree
inspired technology

CIN. L74140TG1982PLC040516
నమోదిత కార్యాలయం : లెవల్-2, వింగ్-బి, మెలాంగ్ టవర్స్, పత్రికా నగర్, మాదాపూర్, హైటెక్ సిటీ, హైదరాబాద్- 500081. ఫోన్ నెం. 040-42619840, ఇ-మెయిల్ : cosecy@bodhtree.com, వెబ్‌సైట్ : www.bodhtree.com

**31.12.2023 నాటి త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ముగింపు కొరకు ఆడిట్ అయిన స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల నమూనా**

(రూ. లక్షలలో)

స్వతంత్ర

| క్ర. సం. | వివరములు | ఎన్‌సిఎల్‌టికి ముందు ఆర్డర్ తేది 12.12.2023 | ఎన్‌సిఎల్‌టికి ఆర్డర్ తరువాత కాలము (13.12.2023 నుండి 31.12.2023 | త్రైమాసికపు ముగింపు 31.12.2023 | త్రైమాసికపు ముగింపు 30.09.2023 | త్రైమాసికపు ముగింపు 31.12.2022 | తొమ్మిది నెలల ముగింపు 31.12.2023 | తొమ్మిది నెలల ముగింపు 31.12.2022 | సంవత్సరపు ముగింపు మార్చి 31, 2023 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ఆడిట్ కానిది | ఆడిట్ కానిది | ఆడిట్ కానిది | ఆడిట్ కానిది | ఆడిట్ కానిది | ఆడిట్ కానిది | ఆడిట్ కానిది | ఆడిట్ అయినవి |
| 1 | మొత్తం ఆదాయం | 232.49 | 0.00 | 232.49 | 91.84 | 2375.60 | 499.74 | 4055.82 | 4279.06 |
| 2 | నికర లాభము (పన్ను, మినహాయించబడిన మరియు/ లేదా అసాధారణ ఐటములకు పూర్వము) | (29.78) | (32.67) | (62.45) | (2.06) | (101.52) | (150.72) | (164.54) | (2605.07) |
| 3 | నికర లాభము పన్నుకు పూర్వము (మినహాయింపు మరియు / లేదా అసాధారణ ఐటముల తరువాత) | (29.78) | (32.67) | (62.45) | (1.74) | (101.52) | (150.72) | (164.54) | (2605.07) |
| 4 | నికర లాభము పన్నుల తరువాత (మినహాయింపు మరియు / లేదా అసాధారణ ఐటముల తరువాత) | (29.78) | (32.67) | (62.45) | (6.05) | (90.86) | (158.95) | (158.92) | (2626.25) |
| 5 | మొత్తం సమగ్ర ఆదాయము (పన్ను తరువాత లాభము కలిగియుండి మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)). | (29.78) | (34.16) | (63.94) | (0.77) | (91.98) | (164.04) | (159.28) | (1.11) |
| 6 | పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ఒక్కొక్క ఈక్విటీ షేర్ రూ.10/- చొప్పున) | 1995.82 | 1995.82 | 1995.82 | 1995.82 | 1995.82 | 1995.82 | 1995.82 | 1995.82 |
| 7 | రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వ్ కలపకుండా) క్రితం సంవత్సరం ముగింపు బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లు | | | | - | - | | - | - |
| 8 | ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (ఒక్కొక్కటి రూ.10/-) (సం॥నకు కాకుండా) | | | | | | | | |
| | (ఎ) బేసిక్ | (0.15) | (0.17) | (0.32) | (0.03) | (0.46) | 0.50 | (0.80) | (13.16) |
| | (బి) డైల్యూటెడ్ | (0.15) | (0.17) | (0.32) | (0.03) | (0.46) | 0.50 | (0.80) | (13.16) |

ఏకీకృత

| క్ర. సం. | వివరములు | ఎన్‌సిఎల్‌టికి ముందు ఆర్డర్ తేది 12.12.2023 | ఎన్‌సిఎల్‌టికి ఆర్డర్ తరువాత కాలము (13.12.2023 నుండి 31.12.2023 | త్రైమాసికపు ముగింపు 31.12.2023 | త్రైమాసికపు ముగింపు 30.09.2023 | త్రైమాసికపు ముగింపు 31.12.2022 | తొమ్మిది నెలల ముగింపు 31.12.2023 | తొమ్మిది నెలల ముగింపు 31.12.2022 | సంవత్సరపు ముగింపు మార్చి 31, 2023 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ఆడిట్ కానిది | ఆడిట్ కానిది | ఆడిట్ కానిది | ఆడిట్ కానిది | ఆడిట్ కానిది | ఆడిట్ కానిది | ఆడిట్ కానిది | ఆడిట్ అయినవి |
| 1 | మొత్తం ఆదాయం | 232.49 | 0.00 | 232.49 | 91.84 | 2375.60 | 499.74 | 4055.82 | 4279.06 |
| 2 | నికర లాభము (పన్ను, మినహాయించబడిన మరియు/ లేదా అసాధారణ ఐటములకు పూర్వము) | (29.78) | (32.67) | (62.45) | (1.74) | (103.82) | (150.72) | (63.25) | (2639.37) |
| 3 | నికర లాభము పన్నుకు పూర్వము (మినహాయింపు మరియు / లేదా అసాధారణ ఐటముల తరువాత) | (29.78) | (32.67) | (62.45) | (1.74) | (103.82) | (150.72) | (63.25) | (2639.37) |
| 4 | నికర లాభము పన్నుల తరువాత (మినహాయింపు మరియు / లేదా అసాధారణ ఐటముల తరువాత) | (29.78) | (32.67) | (62.45) | (5.99) | (93.16) | (158.95) | (68.30) | (2660.55) |
| 5 | మొత్తం సమగ్ర ఆదాయము (పన్ను తరువాత లాభము కలిగియుండి మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)). | (29.78) | (34.16) | (63.94) | (0.77) | (94.28) | (164.04) | (161.80) | (2659.43) |
| 6 | పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ఒక్కొక్క ఈక్విటీ షేర్ రూ.10/- చొప్పున) | 1995.82 | 1995.82 | 1995.82 | 1995.82 | 1995.82 | 1995.82 | 1995.82 | 1995.82 |
| 7 | రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వ్ కలపకుండా) క్రితం సంవత్సరం ముగింపు బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లు | - | - | - | - | - | - | - | 4819.45 |
| 8 | ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (ఒక్కొక్కటి రూ.10/-) (సం॥నకు కాకుండా) | | | | | | | | |
| | (ఎ) బేసిక్ | (0.15) | (0.17) | (0.32) | (0.03) | (0.47) | 0.50 | (0.34) | (13.33) |
| | (బి) డైల్యూటెడ్ | (0.15) | (0.17) | (0.32) | (0.03) | (0.47) | 0.50 | (0.34) | (13.33) |

పైన తెలిపిన ఆర్థిక ఫలితాలను ఆడిట్ కమిటీ ద్వారా పరిశీలించి మరియు సిఫార్స్ చేసి సమావేశంలో బోర్డు డైరెక్టర్ల ద్వారా ఆమోదించడమైనది

**గమనిక:** సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్స్ 33 క్రింద స్టాక్‌ఎక్స్చేంజ్‌లో పైన తెలిపిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను దాఖలు చేసినారు. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా కంపెనీ యొక్క వెబ్‌సైట్ మరియు స్టాక్‌ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com వద్ద కూడా లభించును.

బోర్డు డైరెక్టర్ల తరఫున మరియు కొరకు
బోధ్‌ట్రీ కన్సల్టింగ్ లిమిటెడ్
సం/-
సంతోష్ కుమార్ వంగపల్లి
పూర్తి కాలపు డైరెక్టర్
DIN: 09331903

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13.02.2024

## సంపాదకీయం

### ఎన్నికల వేళ తెలుగు రాష్ట్రాలలో

# పెరిగిన ఉత్కంఠ

2024 సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరవడుతోంది. సర్వే రిపోర్టులతో దేశమంతా ఎన్నికల వేడి రాజుకుంది. తెలుగు రాష్ట్రాల్లోనూ ఉత్కంఠ మొదలైంది. టీడీపీ, టీఆర్ఎస్‌లు అతి పెద్ద పరీక్షను ఎదుర్కోబోతున్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ లోని అధికార వైసీపీకి కూడా ఈ ఎన్నికలు పరీక్ష పెడుతు న్నాయి. పవన్ కల్యాణ్ జనసేన భవిష్యత్‌ని తేల్చే ఎన్నికలు ఇవి. అయితే గాలి ఎటువైపు వీస్తుందో ఎవరూ అంచనా వేయలేకపోతున్నారు. అయితే, తమ పరిస్థితికి అనుగుణంగా ఎ.పిలో పార్టీల ఎంఎల్ఎలు, ఎంపిలు అటూ ఇటూ మారుతున్నారు. ఇక తెలంగాణలో టీఆర్ఎస్ పార్టీ మనుగడకు వచ్చే లోక్‌సభ ఎన్నికలు పరీక్ష పెడుతున్నాయి. ఎన్నికల నాటికి ఆ పార్టీలో ఎంతమంది ఎమ్మెల్యేలు.. సిట్టింగ్ ఎంపీలు ఉంటారో తెలియని పరిస్థితి.. ఇప్పటికైతే బిఆర్ఎస్ నుంచి ఒక ఎంపీ కాంగ్రెస్ గూటికి చేరారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలవడం రేవంత్‌కు అనివార్యం. కాబట్టి బీఆర్ఎస్‌ను ఎంత బలహీన పరిస్తే ఆయన పని అంత సులువు అవుతుంది. ఇక ఏపి లో చంద్రబాబు నాయుడుకు ఇది అతి పెద్ద పరీక్షా సమయం. మరోవైపు జగన్ అధికారాన్ని కాపాడుకునేందుకు పథక రచన చేస్తున్నారు. బాబు 'రా కదిలిరా' అంటే.. జగన్ 'సిద్ధం' అంటూ యుద్ధం ప్రకటిస్తున్నారు. చంద్రబాబుతో పొత్తు పెట్టుకున్న పవన్ కళ్యాణ్ శాసనసభలోకి ప్రవేశించడమే లక్ష్యంగా పని చేస్తున్నారు. మరోవైపు, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హస్తం పార్టీని తిరిగి పట్టాలెక్కించే ప్రయత్నంలో ఉన్నారు. అందుకు వచ్చే ఎన్నికలు ఆమెకు మంచి అవకాశం. ఇప్పటికిప్పుడు సీట్లు గెలవకపోయినా కాంగ్రెస్ ఉనికిని ప్రదర్శిస్తే షర్మిల సక్సెస్ అయినట్టే. ఇక ఈ ఎన్నికల్లో బీజేపీ ఏ పార్టీ వైపు వెళ్లాలో ఆచి తూచి అడుగులు వేస్తోంది. నిన్నటి మొన్నటి వరకు వైసీపీకి 24 ఎంపీ సీట్లు ఖాయం అనే పరిస్థితి ఉంది. కానీ ఇప్పుడు టీడీపీ వైపు మొగ్గు చూపిస్తున్నాయి సర్వేలు. దాంతో బీజేపీ కూడా టీడీపీ తో పొత్తు పట్ల విముఖ ప్రదర్శించే పరిస్థితిలో లేదు. అంతేగాక బీజెపితో జట్టు కట్టడం కోసం చంద్రబాబు నాయుడు చాలా కాలంగా ప్రయత్నిస్తున్నారు. 2018లో ఎన్నికల ముందు ప్రత్యేక హోదా బదులు ప్యాకేజీకి ఒప్పుకున్న చంద్రబాబు చివరలో బిజెపి నుంచి విడిపోవడం, ఎన్‌డిఎ నుంచి బయిటకు రావడం కేవలం ప్రజలను నమ్మించడానికేనని అందరికీ తెలుసు. అయినా టీడీపీ బాబు ఘోరంగా ఓడిపోయింది. ఎన్నికల తరువాత బిజెపిని ఏనాడూ విమర్శించలేదు. ఇక పవన్ కళ్యాణ్ కూడా ఇలాగే వ్యవహరించారు. మోడీ, అమిత్‌షాల పట్ల అనుక్షణం విధేయత ప్రకటిస్తూ వచ్చారు. మరోవైపు ముఖ్యమంత్రి జగన్ తనపై ఉన్న కేసుల రీత్యా మోడీకి వంత పాడటం మినహా చేసేదేమీ లేదు. మోడీ సర్కార్‌కు పూర్తి మెజార్టీ వుండటంతో జగన్‌కు ఈ పరిస్థితి వచ్చింది. ఏదేమైనా ఏపీ లోని మూడు ప్రాంతీయ పార్టీలూ తమ ప్రయోజనాల కోసం మోడీ జపం చేస్తూ రాష్ట్ర ప్రయోజనాలను ఘోరంగా దెబ్బతీస్తున్నారనేది ప్రజలకు తెలియంది కాదు. నిజానికి బీజేపీ గత ఎన్నికల్లో 0.96 శాతం అంటే ఒక శాతం కన్నా తక్కువ ఓట్లు వచ్చాయి. అలాంటి బిజెపితో పొత్తు ఎందుకంటే అది కేంద్రంలో అధికారంలో ఉండటమే. ఎవరెటు పోయినా బీజేపీకి తన ప్రయోజనాలే ముఖ్యం. మరి కొద్ది రోజుల్లో కమలం పార్టీ తన వైఖరిని స్పష్టం చేయవచ్చు. అప్పుడు కానీ ఏపీ రాజకీయాలు మరింత రంజుగా మారతాయి. తెలంగాణలోనూ కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య బీజేపీ తన లాభాన్ని వెతుక్కుంటోంది. బీఆర్ఎస్ ఇప్పుడు బీజేపీని పల్లెత్తు మాట అనటంలేదు. కేవలం కాంగ్రెస్ పార్టీనే లక్ష్యంగా చేసుకుంది. ఇక సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతానికి బిఆర్ఎస్ నే టార్గెట్ చేశారు. ముందు బీఆర్ఎస్‌ని బలహీన పరచి ..ఎన్నికల నాటికి బీజేపీపై దాడిని తీవ్రం చేయాలనేది కాంగ్రెస్ ఎత్తుగడగా కనిపిస్తోంది.

# హస్తినలో రైతన్నల సింహ గర్జన..

**ఢిల్లీ సరిహద్దులో అన్నదాతల ఆందోళన....**



2020లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏడాదిపాటూ రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళనలు చేశారు. అప్పట్లో 3 కీలక వ్యవసాయ బిల్లుల సవరణను కేంద్రం వెనక్కి తీసుకుంది. ఇప్పుడు మళ్లీ ఆందోళనకు రైతులు సిద్ధమయ్యారు. గత రాత్రి నుంచే ఢిల్లీకి ట్రాక్టర్లను తరలిస్తున్నారు. దీన్ని, ఛలో ఢిల్లీ, ఛలో పార్లమెంట్ పేర్లతో పిలుపునిచ్చారు..ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ రాష్ట్ర రైతు సంఘాలు మంగళవారం 'మెగా మార్చ్' నిర్వహించనున్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు తమ ఇతర డిమాండ్లు పరిష్కరించేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు యునైటెడ్ కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చాతో పాటు మరికొన్ని రైతు సంఘాలు దాదాపు 200కు పైగా రైతు సంఘాలు మంగళవారం 'చలో ఢిల్లీకి' మార్చ్ నిర్వహించ తలపెట్టాయి. 2021లో రైతులు తమ ఆందోళనను విరమించుకున్నప్పుడు పెట్టిన షరతుల్లో. తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ పార్లమెంట్ ఎదుట నిరసనకు సిద్ధమయ్యాయి. ఇప్పుడు తమ డిమాండ్ల సాధనకు మరోసారి హస్తిన బాట పట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే వివిధ రాష్ట్రాల నుంచి ఢిల్లీకి మెగా మార్చ్ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే రైతుల ఉద్యమాన్ని అణిచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల ముందస్తు చర్యలతో సిద్ధం అయింది. ఇందులో భాగంగానే మార్చి 12 వ తేదీ వరకు నెల రోజుల పాటు ఢిల్లీలో 144 సెక్షన్ విధిస్తూ సోమవారం ఢిల్లీ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలోకి రైతులు ప్రవేశించకుండా కొన్ని ప్రాంతాల్లో సరిహద్దులను మూసివేసింది. ఇక మరికొన్ని సరిహద్దుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి భారీగా భద్రతా బలగాలను రంగంలోకి దింపింది. శాంతి, భద్రతల సమస్య తలెత్తవచ్చున్న ఆందోళనల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని ఢిల్లీ పోలీసులు తెలిపారు,. రైతుల నిరసనల కారణంగా ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశంతో పాటు హింస చెలరేగే అవకాశం ఉందన్న ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు దిల్లీ పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. డిమాండ్ల సాధన కోసం దేశవ్యాప్తంగా రైతులు మరోసారి కదం తొక్కేందుకు సిద్ధం అయ్యారు. ఈ క్రమంలోనే నేడు దేశ రాజధాని చలో ఢిల్లీకి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే అసలు రైతులు ఎందుకు ఆందోళన చేస్తున్నారు, రైతుల డిమాండ్లలో మరికొన్ని ఉన్నాయి. 2020-21లో తమపై పెట్టిన కేసుల్ని తొలగించాలనీ, లఖింపూర్ ఖేరీ ఘటనలో బాధితులకు న్యాయం చెయ్యాలనీ, 2023 ఎలక్ట్రిసిటీ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలనీ, %మీరా%పై స్వామినాథన్ కమిషన్ రిపోర్టును అమలు చెయ్యాలనీ, దేశవ్యాప్తంగా రైతులు, రైతు కూలీల రుణాలను మాఫీ చెయ్యాలనీ, ప్రపంచ వాణిజ్య సంస్థ నుంచి భారత్ తొలగాలనీ, వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులపై ఇంపోర్ట్ డ్యూటీ తగ్గించడం మానుకోవాలనీ, ఇంపోర్ట్ డ్యూటీ పెంచి దేశీయ రైతులను కాపాడాలనీ ఇలా చాలా డిమాండ్లను రైతులు వినిపిస్తున్నారు. అన్నదాతలు ట్రాక్టర్ ర్యాలీని 13న ఉదయం ప్రారంభించారు. పంజాబ్ ఫతేగఢ్ సాహిబ్ నుంచి వేలాది మంది రైతులు ట్రాక్టర్లతో ఢిల్లీ బయలుదేరారు. కొన్ని బృందాలుగా ఇంద్రప్రస్థ దిశగా కదిలింది. దీంతో దేశ రాజధాని సరిహద్దుల్లో పరిస్థితి ఉద్రిక్తంగా మారిపోయింది. వాహనాల రాకపోకలకు అంతరాయం కూడా ఏర్పడింది. సుదీర్ఘ ఆందోళనకు సిద్ధపడి.. అందుకు తగిన ఏర్పాట్లను చేసుకుని వచ్చినట్టు రైతులు వెల్లడించారు. ఆరు నెలలకు సరిపడే సామాగ్రి, వాహనాలకు డీజిల్‌ను తమవెంట తెచ్చుకున్నామని పంజాబ్‌కు చెందిన రైతులు తెలిపారు. సాగు చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల పాటు ఆందోళన నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. తమ సహనానికి పరీక్ష పెట్టినా డిమాండ్లు నెరవేరే వరకు నిరసనను కొనసాగిస్తామని తెలియజేస్తున్నారు. రైతులను అరెస్టులరూపంలో అరికట్టడం సాధ్యపడదు అని చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ ప్రయోగించారు. డ్రోన్ల సహాయంతో టియర్ గ్యాస్ ను ప్రయోగించడంతో, ఆందోళనకారులు తలోదిక్కు పరుగులు తీశారు. అయినా వెన్నక్కి తగ్గని అన్నదాతలు. గతంలో నిరసన తెలిపిన రైతులు ప్రభుత్వం ఇచ్చిన హామీలతో విరమించారు. అసలు ఆ హామీల అమలు ఎక్కడి వరకు వచ్చింది. మరి నేటి రైతుల ఆందోళనలపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటోందో అని దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది....

జాజుల దినేష్, 9666238266

# తెలంగాణ ఏర్పాటులో సుష్మా కీలక పాత్ర

### సుష్మా స్వరాజ్ మద్దతు తోనే తెలంగాణ బిల్లు ఆమోదం



తెలంగాణ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందడంలో సుష్మా స్వరాజ్ కీలకపాత్ర పోషించారు. ఆమె జన్మదిన సందర్భంగా సుష్మా పాత్ర గురించి ఒక్కసారి మననం చేసుకుందాం. 2014 ఫిబ్రవరి 18వ తేదీ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన రోజు. తెలంగాణ బిల్లుకు సభలో మూడింట రెండొంతుల మెజార్టీ కావాలి. దీనికి ఓటింగ్ కూడా జరపాల్సి ఉంటుంది. దీంతో సెక్రటరీ జనరల్ నిబంధనలు వివరిస్తూ.. సభకు నిరాటంకంగా అంతరాయాలు కలుగుతున్నప్పుడు, అధికార, ప్రతిపక్ష పార్టీలు అంగీకరిస్తే హెడ్ కౌంట్ (ఎంపీలను నిలబెట్టి, లెక్కించడం) సరిపోతుందని చెప్పారు. దీంతో సుష్మా స్వరాజ్ నిర్ణయం కీలకమైంది. ఆమె అంగీకరిస్తేనే స్పీకర్ మీరాకుమార్ ఈ పద్ధతికి ఒప్పుకునేలా కనిపించారు. సుష్మా స్వరాజ్ దానికి అంగీకరించారు. 'మీరు బిల్లు పెట్టండి. నేను లేచి నిలబడి మాట్లాడతాను. తర్వాత హోం మంత్రిని ఒక్కొక్క క్లాజు చదువుకుంటూ వెళ్లమనండి. అలాగే ఓటింగ్ కూడా పెట్టండి' అని సూచించారు. దీనికి అంతా అంగీకరించారు. లోక్‌సభలో తెలంగాణ బిల్లుపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష నాయకురాలి హోదాలో సుష్మా స్వరాజ్ ప్రసంగించగా, కాంగ్రెస్ పార్టీ తరపున జైపాల్ రెడ్డి ప్రసంగించారు. బిల్లును ప్రవేశపెట్టిన హోం మంత్రి సుశీల్ కుమార్ షిండేతో కలిపి చర్చలో ప్రసంగించింది మొత్తం ముగ్గురు మాత్రమే. ఈ సందర్భంగా ఆ నాడు తెలంగాణ బిల్లపై సుష్మా స్వరాజ్ ప్రసంగం ఇలా ఉంది.. "ధన్యవాదాలు అధ్యక్ష జీ. ఆంధ్రప్రదేశ్ పునర్‌నిర్మాణ బిల్లును ఆమోదం కోసం ఇప్పుడే హోం మంత్రి ప్రవేశపెట్టారు. మా పార్టీ తరపు నుంచి ఆ బిల్లుకు మద్దతు ఇచ్చేందుకు నేను నిలబడ్డాను. ఈ బిల్లుకు మేం మద్దతు ఇవ్వటమే కాదు. ఇది పాసయ్యేలా ఓట్లు కూడా వేస్తాం. ఎందుకంటే ఇది మా విశ్వసనీయతతో ముడిపడిన విషయం. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటుకు బిల్లును తీసుకొస్తే, బీజేపీ మద్దతు ఇచ్చి దాన్ని ఆమోదించేలా చేస్తుందని పార్లమెంటు బయట, పార్లమెంటు లోపల, తెలంగాణలోను, తెలంగాణ వెలుపల కూడా మేం ఎన్నోసార్లు డిమాండ్ చేశాం. అంతే కాదు, ఒకవేళ కేంద్ర ప్రభుత్వం కనుక బిల్లును తీసుకురాకపోతే, మా ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో తెలంగాణను ఏర్పాటు చేస్తాం అని కూడా హామీ ఇచ్చాం. అధ్యక్ష జీ.. మీరే సాక్షి. మీరు ఇదే స్థానంలో కూర్చున్నారు. నేను ఇక్కడి నుంచే మాట్లాడాను. తెలంగాణ కోసం ఆత్మాహుతి చేసుకుంటున్న పిల్లలకు విజ్ఞప్తి చేస్తూ తెలుగులో చెప్పాను. 'తెలంగాణ కోసం బలిదానం వద్దు. తెలంగాణ చూడటానికి బతకాలి. బతకాలి' అని. ఇప్పుడు ఈ బిల్లు వారి స్వప్నాలను సాకారం చేసేందుకు వచ్చింది. ఇప్పుడు దీన్ని వ్యతిరేకించి ఆ పిల్లల పట్ల విశ్వాస ఘాతుకానికి ఎలా పాల్పడతాం? కాబట్టే, మొత్తం విపక్షాలన్నీ వ్యతిరేకిస్తున్నప్పటికీ మేం నిలబడి ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. ఎందుకంటే తెలంగాణ ఏర్పడాలన్న ఆ పిల్లల స్వప్నం నిజం కావాలని. నేను కొన్ని విషయాలను రికార్డుల్లోకి తీసుకురావాలనుకుంటున్నాను. నా తొలి ఫిర్యాదు కాంగ్రెస్ అధిష్టానంపైన. సోనియా జీ నావైపు చూడటం లేదు. కానీ, ఆమె సభలోనే ఉన్నారు. నా తొలి ఫిర్యాదు మీమీదే సోనియా జీ. తెలంగాణ ఇస్తామని 2004లో మీరు వాగ్దానం చేశారు. 2014 వచ్చింది. మీ ప్రభుత్వం తొలి దఫా(2004-2009)లో ఏమీ చేయలేదు. రెండో దఫా (2009-2014)లో సైతం, 15వ లోక్‌సభ చివరి సమావేశం, చివరి వారంలో మీరు బిల్లును తీసుకొచ్చారు. 21వ తేదీన సమావేశాలు ముగుస్తాయి. ఈరోజు 18. కేవలం మూడు రోజులే మిగిలి ఉన్నాయి. మీరు విషయాన్ని లాగుతూ, లాగుతూ.. ఇక్కడి దాకా తీసుకొచ్చారు. ఎలా తీసుకొచ్చారంటే.. మీ పార్టీ వాళ్లు కూడా దీన్ని అంగీకరించట్లేదు. మీరు మీ పార్టీ వాళ్లనే ఒప్పించలేకపోయారు, మీరు మీ మంత్రులనే ఒప్పించలేకపోయారు, మీరు మీ ముఖ్యమంత్రిని కూడా ఒప్పించలేకపోయారు. అధ్యక్ష జీ, ఏ సభా ఇలాంటి దృశ్యం చూసి ఉండదు. ప్రధానమంత్రి సభలో కూర్చుని ఉన్నారు. ఆయన మంత్రిమండలిలోని సభ్యుడు వెల్‌లో నిలబడ్డారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సభలో కూర్చుని ఉన్నారు. అయినా ఫర్వాలేదంటూ ఆ పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చి నిలబడ్డారు. ఆ పార్టీ ముఖ్యమంత్రి ధర్నాలో కూర్చున్నారు. ప్రధానమంత్రి క్యాబినెట్‌లో బిల్లును ఆమోదిస్తే.. వాళ్ల ముఖ్యమంత్రి దాన్ని వ్యతిరేకించి వెనక్కి పంపించారు. ఇలాంటి దృశ్యాలను ఈ సభలో చూస్తున్నాం. అధ్యక్ష జీ మేం కూడా మూడు రాష్ట్రాలను ఏర్పాటు చేశాం. అడ్వాణీ ఇప్పుడు సభలో లేరు. కానీ, అప్పుడు ఆయన హోం శాఖ మంత్రి. ఆయన హయాంలోనే మూడు రాష్ట్రాలు ఏర్పాటయ్యాయి. ఒక్క రక్తపు చుక్క కూడా చిందలేదు. ఒక్క క్షణం కూడా సభలో అశాంతి లేదు. పూర్తి శాంతి, ఉత్సాహాలతో మూడు రాష్ట్రాల ఏర్పాటు జరిగింది. మూడు రాష్ట్రాలూ ఇప్పుడు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయి. ఇప్పుడు పార్టీలన్నీ విడిపోయాయి, సీమాంధ్ర, తెలంగాణ నాయకులు ఒకచోట కూర్చోవడం లేదు, నామా నాగేశ్వరరావు ఉన్నారు. ఆయన్ను నేను శాండ్ విచ్ అంటుంటాను. తెలంగాణ ప్రజలతో కలసి వస్తుంటారు. తెలంగాణను వ్యతిరేకించే వారితో కూడా కలసి వస్తుంటారు. కాంగ్రెస్ పార్టీది కూడా ఇదే పరిస్థితి. జగన్ పార్టీ పరిస్థితి కూడా ఇదే. అన్ని పార్టీలూ విడిపోయాయి." "నేను గర్వంగా చెప్పగలను.. ఇప్పుడు కూడా బీజేపీ సీమాంధ్ర, తెలంగాణ నాయకులు మాత్రం కలసికట్టుగా కూర్చుని, సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారు. బీజేపీ సీమాంధ్ర నాయకులు, కార్యకర్తలు చెబుతున్నారు.. తెలంగాణ ఏర్పాటు చేయాలి. హైదరాబాద్ కూడా తెలంగాణకే చెందాలి. కానీ, మాకు కూడా న్యాయం చేయండి' అని. న్యాయం కోసం వాళ్లు ఏం కోరుకుంటున్నారు? హైదరాబాద్‌లో రూ.1500 కోట్ల మిగులు ఆదాయం ఉంటే దాంతో తెలంగాణకు మేలు జరుగుతుంది. మరి కోస్తాంధ్ర, రాయలసీమకు జరిగే నష్టాన్ని ఎవరు పూడ్చుతారు? దాన్ని కేంద్ర ప్రభుత్వమే పూడ్చాలి. హోం మంత్రి హామీతో ఇది నెరవేరదు. నిధులు ఇచ్చే ఏర్పాటు చేయండి. వారి నష్టాన్ని పూడ్చే మాట చెప్పండి. మరోమాట వారు చెబుతున్నారు. హైదరాబాద్‌లో 148 సంస్థలు ఉన్నాయి, పదేళ్లపాటు అది సంయుక్త రాజధాని. కానీ, సీమాంధ్రలో ఏర్పాటు కావాల్సిన సంస్థలకు సూత్రప్రాయంగా ప్రణాళికా సంఘం నుంచి అనుమతి ఇవ్వండి. వాటికి టోకెన్ అమౌంట్‌గా కొంత నిధులు ఇవ్వండి. మధ్యంతర బడ్జెట్ రూపంలో వాటిని నిధులు సమకూర్చండి. వారు చెబుతున్న మూడో మాట.. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా అంటున్నారు. దానికోసం మండలాల బదిలీ జరగాల్సి ఉంది. దీనిపై వెంకయ్యనాయుడు సమక్షంలో వారి మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఈ మేరకు జైరామ్ రమేశ్ లేఖ మా వద్ద ఉంది. కానీ, దీన్ని క్యాబినెట్‌లో మార్చేశారు. ఒప్పందం ప్రకారం వాటిని బదిలీ చేయండి. అందుకే అధ్యక్ష జీ.. తెలంగాణ ఏర్పాటు కావాలి. హైదరాబాద్ కూడా తెలంగాణలోనే ఉండాలి. అయితే, సీమాంధ్ర వారికి కూడా న్యాయం జరగాలి. అందుకే ఇవన్నీ బిల్లులో ఉండాలి. ఇది నా కోరిక. ఈ బిల్లులో గవర్నర్‌కు అధికారాలను కట్టబెట్టారు. ఇలాంటి శక్తులు ఇవ్వాలంటే రాజ్యాంగాన్ని మార్చాల్సి ఉంటుంది. సాధారణ బిల్లుతో పాటు రాజ్యాంగ సవరణ బిల్లును కూడా తీసుకొస్తే మేం మద్దతు ఇస్తామని ప్రభుత్వానికి చెప్పాం. లోపాల బిల్లు తీసుకురావొద్దు.. అసలైన బిల్లు తీసుకురండి అని చెప్పాం. ఈ బిల్లు ఆమోదం పొందగానే బయటకు వెళ్లి పాటలు పాడతారు. "కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చింది. సోనియా అమ్మ తెలంగాణ ఇచ్చింది" అంటారు. సోనియా అమ్మను గుర్తుంచుకుంటే.. ఈ చిన్నమ్మను కూడా గుర్తుంచుకోండి. తెలంగాణకు మద్దతు ఇస్తామని మా పార్టీ జాతీయ అధ్యక్షుడు రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు కాబట్టి, జన చేతన యాత్రలో మా సీనియర్ నాయకుడు అద్వాణీ మాట ఇచ్చారు కాబట్టి మేం ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. మా విశ్వసనీయత కోసం మద్దతు ఇస్తున్నాం. ఏ రాజకీయ పార్టీకైనా, నాయకుడికైనా విశ్వసనీయతే ముఖ్యం. మనం ఏదైనా చెబితే ఎదుటివాళ్లు దానిపై నమ్మకం ఉంచాలి. అందుకే మేం ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. హోం మంత్రి సమాధానం ఇచ్చేప్పుడు సీమాంధ్రకు న్యాయం చేయాలని నేను చెప్పినవన్నీ ఈ బిల్లులో పెట్టాలని నేను కోరుతున్నాను. అలా సీమాంధ్రులు కూడా సంతోషిస్తారు. ఒకవేళ అలా చేయకుంటే.. రాబోయే ప్రభుత్వం మాదే. మేం న్యాయం చేస్తాం అని నేను ఇక్కడ నిలబడి చెబుతున్నాను. సీమాంధ్రవాళ్లూ.. బాధపడకండి. మీ భద్రతకు మాది పూచీ. ఈ హామీ ఇస్తూ నేను ఈ బిల్లుకు మద్దతు పలుకుతున్నాను. ఈ బిల్లు ఆమోదానికి మద్దతు తెలుపుతున్నాను. ధన్యవాదాలు." బిల్లు ఆమోదం పొందిన తర్వాత పార్లమెంటు భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుష్మా స్వరాజ్ మాట్లాడుతూ, "బిల్లును సభలో పెట్టాలి. కానీ, అది ఆమోదం పొందకూడదు. దీనికి కారణం బీజేపీనే అని నిందించాలి. బిల్లు పెట్టడం ద్వారా తెలంగాణ వారిని, దాన్ని ఆమోదించకుండా సీమాంధ్ర వారిని సంతృప్తిపర్చాలి'. ఇదే కాంగ్రెస్ ప్లాన్. ఇది మాకు స్పష్టంగా అర్థమయ్యింది. దీంతో సభలో ఆందోళనలు జరుగుతున్నా సరే మేం బిల్లుకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. అందుకే మేం మా వైఖరిని మార్చుకున్నాం. బిల్లుకు మద్దతు ఇచ్చాం' అని చెప్పారు. ఆగస్టు 6వ తేదీ రాత్రి సుష్మా స్వరాజ్ మృతి చెందిన సందర్భంగా, తెరాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్... "కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ మృతి పట్ల సంతాపం ప్రకటిస్తున్నాను. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ఆమె ఇచ్చిన మద్దతును తెలంగాణ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారు. చిన్నమ్మా, మీ ఆత్మకకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. అంటూ ట్విటర్ ద్వారా సుష్మాకు నివాళులర్పించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# అపార అనుభవశాలి దామోదరం సంజీవయ్య

### దామోదరం సంజీవయ్య జయంతి

దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రి, అలాగే తొలి దళిత ముఖ్యమంత్రి. సంయుక్త మద్రాసు రాష్ట్రంలో, ఆంధ్రరాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వంలో అనేకసార్లు ఆయన మంత్రి పదవులు నిర్వహించగా, రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పనిచేసిన ప్రత్యేకత ఆయనది. అలాగే కాంగ్రెస్ పార్టీ తొలి దళిత అధ్యక్షులు కూడా. 38 ఏళ్ల చిన్న వయసులోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఆయనకే దక్కింది. వివిధ శాఖల్లో మంత్రిగా పని చేసిన గొప్ప రాజకీయవేత్త, అపార అనుభవశీలి, స్నేహశీలి, సౌమ్యుడు, సాహితీవేత్త, ఆదర్శప్రాయుడు, చిరస్మరణీయుడు దామోదరం సంజీవయ్య. దామోదరం సంజీవయ్య, పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వంలో తెలుగు భాష వాడుక అధికం చేయడం, భూసంస్కరణల అమలు ఇలా ఎన్నో నిర్మాణాత్మక కార్యక్రమాలు ఆయన హయాంలో చేపట్టారు. దామోదరం సంజీవయ్య (ఫిబ్రవరి 14,1921 - మే 8,1972) 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లా, కల్లూరు మండలంలో, కర్నూలు నుండి ఐదు కిలోమీటర్ల దూరములో ఉన్న పెద్దపాడులో చదువుకోవటానికి అవకాశాలు లేని ఒక దళిత నిరుపేద కుటుంబంలో మునెయ్య, సుంకులమ్మ దంపతులకు జన్మించారు. పేద కుటుంబంలో పుట్టినా పట్టుదలే పెట్టుబడిగా 'లా' డిగ్రీ సాధించిన అనన్యుడు. పెద్దపాడులో 4వ తరగతి వరకు చదివి ఆ తరువాత కర్నూలులోని అమెరికన్ బాప్టిస్ట్ మిషన్ పాఠశాలలో చేరారు. 1935లో కర్నూలు మున్సిపాలిటీ ఉన్నత పాఠశాలలో చేరి 1938లో ఎస్.ఎస్.ఎల్.సీ జిల్లాలోనే ప్రథమునిగా ఉత్తీర్ణుడయ్యారు. తరువాత చిన్నయ్య ఆర్థిక సహాయముతో అనంతపురం దత్తమండల కళాశాలలో గణితము, ఖగోళ శాస్త్రములు అధ్యయనము చేశారు. 1942లో బీ.ఏ పూర్తి చేసిన తర్వాత జీవనోపాధి కొరకు అనేక చిన్నా చితక ఉద్యోగాలు చేశారు. అప్పుడు రెండవ ప్రపంచ యుద్ధము వలన ఉద్యోగాలు దొరకడము చాలా కష్టముగా ఉంది. సంజీవయ్య కర్నూలు పట్టణ రేషనింగ్ ఆఫీసులో గుమస్తాగా 48.80 రూపాయల జీతముతో ఉద్యోగములో చేరారు. 1944 లో కొంతకాలము మద్రాసు కేంద్ర ప్రజా పనుల శాఖ కార్యాలయములో సహాయకునిగా పనిచేశాడు. 1945 జనవరిలో కేంద్ర ప్రజా పనుల శాఖ తనిఖీ అధికారిగా బళ్లారిలో పని చేశారు. ఈ గజెటెడ్ హోదా కల ఉద్యోగము డిసెంబరు 1945 లో రద్దయ్యేదాకా 11 నెలల పాటూ పని చేశారు. ఆ తరువాత కొంత సమయము మద్రాసులోని పచ్చయప్ప పాఠశాలలో అధ్యాపకునిగా పని చేసారు. సంజీవయ్య 1946లో అప్పటి బళ్లారి జిల్లా జడ్జి కే.ఆర్.కృష్ణయ్య చెట్టి ప్రోత్సాహముతో మద్రాసు లా కాలేజీలో 'ఎఫ్.ఎల్' లో చేరారు. అప్పట్లో కాలేజిలో స్కాలర్‌షిప్పు ఇచ్చే పద్ధతి ఉండేది కాదు. అందువలన సంజీవయ్య మద్రాసు జార్జ్‌టౌన్ లోని ప్రోగ్రెస్సివ్ యూనియన్ ఉన్నత పాఠశాలలో పార్ట్ టైం గణిత అధ్యాపకునిగా పనిచేశారు. అక్కడ ఇచ్చే 90 రూపాయల జీతముతో హాస్టలు ఖర్చులు భరించేవాడు. లా చదువుతున్నపుడు సంజీవయ్యకు రోమన్ న్యాయానికి సంబంధించిన లాటిన్ పదాలు గుర్తు పెట్టుకోవడము కష్టమయ్యేది. లాలో ఆయనకు సహాధ్యాయి అయిన ప్రముఖ రచయిత రావిశాస్త్రి వాటిని తెలుగు పాటగా మలిచి పాడుకుంటే బాగా గుర్తుంటాయని సలహా ఇచ్చారు. లా చదివే రోజుల్లో సంజీవయ్య చంద్రగుప్త అనే నాటకములో పాత్ర ధరించాడు. శివాజీ అనే ఇంకొక నాటకాన్ని తామే రచించి రంగస్థలము మీద ప్రదర్శించారు. ఈయన గయోపాఖ్యానము గద్యముగా రచించారు. అయితే ఇందులో ఏ ఒక్కటి ప్రస్తుతము లభ్యము అవుటలేదు. లా పట్ట చేతపుచ్చుకొని సంజీవయ్య 1950 అక్టోబర్ లో మద్రాసు బార్ లో న్యాయవాదిగా నమోదు చేసుకొన్నాడు. ఆయన గణపతి వద్ద ఆ తరువాత జాస్తి సీతామహా లక్ష్మమ్మ వద్ద సహాయకునిగా పనిచేశారు. సంజీవయ్యకు విద్యార్థిగా ఉన్న రోజుల్లో రాజకీయాలపై, స్వాతంత్ర్యోద్యమముపై ఏమాత్రము ఆసక్తి చూపలేదు. కానీ లా అప్రెంటిసు చేస్తున్న సమయములో వివిధ రాజకీయ నాయకుల పరిచయము, సాంగత్యము వలన రాజకీయాలలో ప్రవేశించాలనే ఆసక్తి కలిగినది. సంజీవయ్య మంచి వక్త. తెలుగులోనూ, ఇంగ్లీషులోనూ ధారాళంగా, మనోరంజకంగా మాట్లాడేవారు. 1950 జనవరి 26న రాజ్యాంగము అమలు లోకి రావడముతో అప్పటి దాకా రాజ్యాంగ రచన నిర్వహించిన భారత రాజ్యాంగ సభ ప్రొవిజనల్ పార్లమెంట్ గా అవతరించింది. అయితే ప్రొవిజనల్ పార్లమెంటులో, రాష్ట్రాల శాసనసభలలో రెండిట్లో సభ్యత్వము ఉన్న సభ్యులు ఏదో ఒక సభ్యత్వముని ఎన్నుకోవలసి వచ్చింది. షెడ్యూల్డ్ కులమునకు చెందిన ఎస్.నాగప్ప అలా తన శాసనసభ సభ్యత్వము అట్టిపెట్టుకొని ప్రొవిజనల్ పార్లమెంటుకు రాజీనామా చేయడముతో ఆ స్థానమును పూరించడానికి బెజవాడ గోపాలరెడ్డి, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ తరపున సంజీవయ్యను ఎంపిక చేశాడు. ఎన్నికలు జరిగి తొలి విధానసభ ప్రమాణ స్వీకారము చేయడముతో 1952 మే 13 న ప్రొవిజనల్ పార్లమెంటు రద్దయినది. టంగుటూరి ప్రకాశం పంతులు మంత్రివర్గములో ఆరోగ్యశాఖా మంత్రిగా ఉండగానే సికింద్రాబాదులో పాఠశాల ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న కృష్ణవేణిని సంజీవయ్య 1954, మే 7 న పెద్దలు కుదిర్చిన పెళ్ళి చేసుకున్నాడు. వీరికి సంతానము లేదు. సుజాత అను ఒక బాలికను దత్తత తీసుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సంజీవరెడ్డి తన ప్రత్యర్థి అయిన పిడతల రంగారెడ్డిని దెబ్బకొట్టాలని కర్నూలు జిల్లాలోని బస్సురూట్లను జాతీయాకరణ చేశారు. అప్పుడు సుప్రీంకోర్టు వ్యతిరేక వ్యాఖ్యలు చేసినందువల్ల సంజీవరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయవలసి వచ్చింది. ఆ స్థానంలో తాత్కాలికంగా కేంద్ర మధ్యవర్తిగా దామోదరం సంజీవయ్యను 1960 జనవరిలో రాష్ట్రానికి తీసుకువచ్చారు. సంజీవయ్య శాసన సభలో అధిక సంఖ్యాకుల బలంతో వచ్చిన వ్యక్తి కాదు. సహజంగా కుల, ముఠా రాజకీయాల మధ్య సతమత మయ్యారు. బలీయమైన రెడ్డి వర్గం ఎ.సి.సుబ్బారెడ్డి నాయకత్వాన ఎదురు తిరిగి సొంత పక్షం పెట్టుకున్నారు. 1962లో ఎన్నికలు జరిగి తిరిగి కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చినపుడు సంజీవయ్య పోటీ చేద్దామను కున్నారు కానీ ఢిల్లీ నాయకత్వం అందుకు అంగీకరించ లేదు. ఎ.సి. సుబ్బారెడ్డి మరీ తలబిరుసు తనంతో కులం పేరు ఎత్తి సంజీవయ్యను ఎద్దేవ చేసారు. 1962లో ముఖ్యమంత్రిగా దిగిపోయిన సంజీవయ్య, గవర్నరుకు రాజీనామా సమర్పించిన మర్నాడే సికిందరా బాదులో తన భార్యను వెంట బెట్టుకుని అజంతా టాకీసులో సినిమాకని నడచి వెళ్ళారు. సంజీవయ్య వ్రాసిన లేబర్ ప్రాబ్లమ్స్ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పుస్తకాన్ని ఆక్స్ ఫర్డ్ వారు ప్రచురించారు. 1950 - 1952 ప్రొవిజనల్ పార్లమెంటు సభ్యుడుగా, 1952 ఏప్రిల్ 20 - 1953 అక్టోబర్ 1 రాజాజీ మంత్రివర్గములో మద్రాసు రాష్ట్ర మున్సిపల్, సహకార శాఖా మంత్రిగా, 1953 అక్టోబర్ 1 - 1954 నవంబర్ 15 ప్రకాశం మంత్రివర్గములో ఆంధ్ర రాష్ట్ర ఆరోగ్య, హరిజనోద్ధరణ, పునరావాస శాఖా మంత్రిగా, 1955 మార్చి 28 - 1956 నవంబర్ 1 బెజవాడ గోపాలరెడ్డి మంత్రి వర్గములో ఆంధ్ర రాష్ట్ర రవాణా, వాణిజ్య పన్నుల శాఖా మంత్రిగా, 1956 నవంబర్ 1 - 1960 జనవరి 10 నీలం సంజీవరెడ్డి మంత్రి వర్గములో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శ్రమ, స్థానిక స్వయం పరిపాలనా శాఖ మంత్రిగా, 1960 జనవరి 11 - 1962 మార్చి 29 ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, 1962 జూన్ - 1964 జనవరి 6 అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు. 1964 జనవరి 24 - 1964 జూన్ 9 నెహ్రూ ప్రభుత్వములో కేంద్ర శ్రమ, ఉద్యోగ శాఖామంత్రిగా, 1964 జూన్ 9 - 1966 జనవరి 23 లాల్ బహుదూర్ శాస్త్రి ప్రభుత్వములో కేంద్ర శ్రమ, ఉద్యోగ శాఖమంత్రిగా, 1966 జనవరి 24 - 1967 మార్చి 12 ఇందిరా గాంధీ ప్రభుత్వములో కేంద్ర పరిశ్రమల శాఖామంత్రి 1970 ఫిబ్రవరి 18 - 1971 మార్చి 18 ఇందిరా గాంధీ ప్రభుత్వములో కేంద్ర శ్రమ, పునరావాస శాఖ మంత్రిగా, 1971 మార్చి 18 నుండి 1972 మే 7 వరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా పని చేశారు. 1967లో ఎన్నికల ప్రచార సమయములో విజయవాడ నుండి హైదరాబాదుకు వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఆ ప్రమాదం నుంచి పూర్తిగా ఎన్నటికి కోలుకో లేకపోయారు. 1972 మే 7 వ తేదీ రాత్రి 10:30 గంటల ప్రాంతములో ఢిల్లీలో గుండె పోటుతో మరణించారు. ఆయన స్మారకార్థం పాటిగడ్డ సమీపమున ఒక ఉద్యానవనమును పెంచి ఆయన పేరు మీదుగా సంజీవయ్య పార్కు అని పేరు పెట్టారు. 2008 లో విశాఖపట్నంలో స్థాపితమైన ఆంధ్ర ప్రదేశ్ నేషనల్ లా యూనివర్సిటీకి ఆయన జ్ఞాపకార్థం 2012 లో దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ అని పేరుమార్చారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# వసంత పంచమి

"వసంత పంచమి"గా పిలువబడే మాఘ శుద్ధ పంచమి ప్రధానంగా రుతు సంబంధ పర్వదినం. ఈదినమే చదువుల తల్లి "సరస్వతి జయంతి"గా కొన్ని చోట్ల భావించ బడుతుంది. దీనిని " సరస్వతి పూజా దినంగా, శ్రీపంచమి, మదన పంచమి, రతి కామ దమనోత్సవ పర్వదినం"గా పంచాంగ కర్తలు పరిగణిస్తారు. వసంత పంచమి నామాన్ని బట్టే దీనిని రుతు సంబంధమైనదిగా భావించవచ్చు. మకర సంక్రాంతి తరువాత ఉత్తరాయణం ప్రారంభంఅవుతుంది. ఆకాలంలోనే క్రమంగా వసంత రుతు లక్షణాలైన చెట్లు చిగుర్చడం, పూలు పూయడం కనిపిస్తుంది. మాఘ మాసమే వసంత రుతువుకు ఆరంభమనే వాదనకూడా ఉంది. వసంతోత్సవారంభానికి వసంత పంచమినే కొందరు పంచాంగ కర్తలు ఉదహరిస్తారు. రాగల వసంత రుతువుకు శిశిరంలోనే స్వాగతించే పండుగ ఇది. ఈనాటి కృత్యాలలో నూతన వస్త్రధారణం, తైల స్నానాలు ప్రధానాలని చెప్పబడింది. నూతన వస్త్ర ధారులై, బుక్కా, వసంతం చల్లుకునే పండుగ అయి నందునే వసంత పంచమి అని నామాంకితమైంది. "నవాన్న భక్షణ దినం"గా, సంక్రాంతికి వచ్చే ధాన్యాన్ని ఈ రోజు అన్నం వండి కులదేవతలకు నివేదించి తినే ప్రాచీన ఆచారమూ కొన్ని ప్రాంతాలలో ఉన్నది. ప్రాచీన కాలంలో "రోమనులు" కూడా "వసంత రుతు పండుగ"ను ఇదే రోజు, ఇదే మాదిరిగా చేస్తుండే వారని పేర్కొనబడింది. బ్రహ్మ వైవర్త పురాణంలో.. ప్రకృతి ఖండంలో నాలుగో అధ్యాయంలో అన్ని శక్తులలో ప్రధానమైన శక్తిగల సరస్వ తిని వసంత పంచమినాడు పూజించాలని చెప్పబడింది. కనుక వసంత పంచమి "విద్యారంభ దినం". జ్ఞానప్రాప్తి కోసం సరస్వతిని ఆరాధించమని బ్రహ్మవైవర్త పురాణం చెప్తోంది. విద్యకు అధిదేవతయైన సరస్వతిని మాఘ మాసమందు తాటియాకులు, గంటము, గ్రంథము లాది విద్యా సాధనములను దేవి ఎదుట ఉంచి, గంధ పుష్పాదులతో గ్రంథ రచన ప్రారంభ సమయంలో పూజించే ఆచారం ఉండినట్లు సురవరం ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. "యాకుందేందు తుషార హార ధవళా యా శుభ్ర వస్త్రాన్వితా యా వీణావరదండ మండిత కరా యా శ్వేత పద్మాసనా, యా బ్రహ్మాచ్యుత శంకర ప్రభృతిభి దేవై సదా పూజితా, సామాంపాతు సరస్వతీ, భగవతీనిశ్శేష జడ్యా పహః" శ్లోక పఠనంతో పిల్లల చదువు ప్రారంభం అవుతుంది. సరస్వతీదేవి అహింసాదేవి. ఆయుధాలు ఏమీ ధరించని దేవత. తెల్లటి పద్మం మీద సరస్వతి నిల బడి ఉన్నట్లు, ఒక కాలు నిలువుగాను, మరొక కాలు దానిమీద అడ్డంగాను ఉంచు కుని, ఒక చేత వీణ మరొక చేత పుస్తకము ధరించి ఉన్నట్లు పద్మ పురాణ లిఖితం. పూజా సందర్భంలో చదువుకు, వ్రాతకు సంగీతానికి సంబంధించిన పరికరాలను ఆమె ముందుంచడం అనవాయితీ.

# ఉప్పెనై ఉద్యమిద్దాం

- తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడుకుందాం
- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద
- నల్లగొండ బహిరంగ సభకు భారీగా తరలివెళ్ళిన కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ శ్రేణులు

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** ఉప్పెన ఉద్యమిధం తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడుకుందాం అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద నియోజకవర్గ ప్రజలు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అనుభవ రాహిత్యంతో సస్యశ్యామలంగా ఉన్న తెలంగాణ ప్రాంతం నేడు ఎడారిగా మారే పరిస్థితి నెలకొన్నదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నీటి ప్రయోజనాలను కాపాడాలంటూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన "ఛలో నల్గొండ" భారీ బహిరంగ సభకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, నిజాంపేట్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, దుండిగల్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







మల్కాజిగిరి చౌరస్తా వద్ద నున్న గాంధీ పార్క్ లో చెత్త ఉందని వచ్చిన కంప్లైంట్ కు స్పందిస్తూ మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ ఎస్ ఎఫ్ ఏ ఎల్లయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ తో కలిసి పరిశీలించి, అక్కడ ఉన్న వెటర్నరీ డాక్టర్ స్వాతి కొరికే మేరకు నూతన వాటర్ ట్యాంక్ తో పాటు, అలాగే గాంధీ పార్క్ గోడలకు వెంటనే మెష్ వేయించారు. ఈ కార్యక్రమం లోవెటర్నరీ డాక్టర్ స్వాతి, సునీల్ యాదవ్, ఎల్లయ్య, రమేష్, రవి, పరమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

*– మల్కాజిగిరి, ఫిబ్రవరి 13(నినాదం న్యూస్)*

## ఘనంగా సరోజినీ నాయుడు జయంతి



**శేరిలింగంపల్లి- నినాదం న్యూస్ :** సరోజినీ నాయుడు జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని చందానగర్ లోని తపశ్రీ ఫౌండేషన్ లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సరోజినీ నాయుడు జయంతికి ముఖ్యఅతిథిగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడపైన రామస్వామి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటానికి ఆకర్షితులై గోపాలకృష్ణ గోకులే సూచనలతో కాంగ్రెస్ పార్టీ చేరి మహాత్మా గాంధీ జవహర్లాల్ నెహ్రూ వంటి స్వాతంత్రోద్యమ నాయకులతో కలిసి ఉద్యమంలో భాగస్వాములు చురుకైన పాత్ర పోషించారన్నారు. మహిళా హక్కులను, స్త్రీ,విద్యను ప్రోత్సహిస్తూ, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచి మంచి వక్తగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.ప్రజలలో జాతీయభావాన్ని పెంపొందించడానికి ప్రేరణ త్మకమైన ఉపన్యాసాలు ఇచ్చేవారని సరోజిని చేసిన సేవలను కొనియాడారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే





**మల్కాజిగిరి, ఫిబ్రవరి 13(నినాదం న్యూస్)** నేరేడ్ మెట్ డివిజన్ యాప్రాల్ లోని శ్రీ మల్లన్న దేవాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన శ్రీ మల్లన్న స్వామి కళ్యాణ మహొత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లన్న స్వామి ఆలయ కమిటీ సభ్యులు రవి కుమార్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, రాము యాదవ్, జేఏసి వెంకన్న, మధుసూదన్ రెడ్డి, రమేష్, సర్వే నరేష్, యాదవ సంఘం సభ్యులు, స్థానిక భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** ఫిబ్రవరి 16 న నిర్వహించ తలపెట్టిన అఖిల భారత రైతు, కార్మికుల భారత సమ్మెను జయప్రదం చేయాల్సిందిగా కోరుతూ నేడు కుత్బుల్లాపూర్ ఏఐటీయూసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో షాపూర్‌నగర్ నుండి ఐడీపీఎల్ వరకు ఆటో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి స్వామి, శ్రీనివాస్ జండా ఊపి ప్రారంభించగా ఐడీపీఎల్ వద్ద జరిగిన సమావేశానికి హరినాథ్ అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా ఉమ మహేష్, సీఐటీయూ అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ బీజేపీ మోడీ అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ వ్యక్తులైన ఆధాని,అంబానికి లాభం చేకూరేలా చట్టాలు చేసి రైతులను,కార్మికులను మోసం చేస్తున్నారని విమర్శించారు. రైతుల లాభాలను రెట్టింపు చేస్తానని చెప్పిన మోడీ రైతుల ఖర్చులను మాత్రం రెట్టింపు చేసి ఎలాంటి ఆదాయం పెరగకుండా మరింత దిగజారేలా చేశారని విమర్శించారు. బీజేపీ తీసుకిరాదల్చిన రైతు చట్టాల వల్ల వస్తువులు బ్లాక్ మార్కెట్ ఏర్పడి రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలు తగ్గాలంటే మోడీని రానున్న ఎన్నికల్లో ఓడగొట్టాలని దానికి సంకేతంగా జరిపే సమ్మె లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు రాములు,ఆటో యూనియన్ నాయకులు రాజకుమార్, ఎల్లస్వామి,పూర్ణచందర్, గోపి,ప్రభాకర్, కరుణాకర్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి





- మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 32వ డివిజన్ రాజీవ్ గృహ కల్ప తెలుగు తల్లి విగ్రహం వద్ద మల్లారెడ్డి సేవ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మెన్ డా.చామకూర భద్రా రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి మేయర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన మల్లారెడ్డి సేవా ట్రస్ట్ వారికి, హాస్పిటల్ యాజమాన్య సిబ్బందికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని,ఉచిత వైద్య పరీక్షలను చేయించుకొని అవసరమైన వారు కావలసిన మందులను పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్,కొలన్ వీరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ బీసీ సెల్ జెనరల్ సెక్రెటరీ దశరథ్, స్థానిక రాజీవ్ గృహకల్ప 31,32,33 డివిజన్ల అధ్యక్షులు బిక్షపతి,అశోక్,ముత్యాలు,మహిళా నాయకులు స్వర్ణ కుమారి,నర్మద,సుకన్య,యువ నాయకులు తొంట చందు,నాయక్,ఆర్ జి కే నాయకులు,కాలనీ వాసులు, పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి ప్రజలకు అందుబాటులో ఉంటా..

- ప్రతి సమస్యకి పరిష్కారం చూపుతా
- మీ వెంటే ఉంటా మీ అడుగులో అడుగై నడుస్తా
- శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి – నినాదం న్యూస్:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మంగళవారం అల్విన్ డివిజన్ పరిధిలోని జయశంకర్ నగర్ బస్తీలో పర్యటించి స్థానికంగా నెలకొన్న ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి సరఫరా సమస్యను స్థానికులు జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు.వారి పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజల, ప్రభుత్వం మధ్య సమస్యలను తీర్చే వారధిగా నిలుస్తామని ఆయన ఈ మేరకు వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, మనెపల్లి సాంబశివరావు, శేషు,శిరీషా సత్తూర్,రవి,రఫిక్, కృష్ణ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## చలో నల్గొండ సభకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

- జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి – నినాదం న్యూస్:** కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ తీసుకున్న నిర్ణయంపై,కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ మాజీ సీఎం కేసీఆర్ పిలుపు మేరకు నల్గొండ బహిరంగ సభ కు కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ హమీద్ పటేల్,దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, ఉప్పలపాటి శ్రీకాంత్,మంజుల రఘునాథ్ రెడ్డి,రోజాదేవి రంగరావు,సింధు ఆదర్శ్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ సాయి బాబా,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం భారీ ర్యాలీగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో తరలివెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రైతుల ప్రయోజనాలను గండి కొట్టే విధంగా కృష్ణా నది మీద ఉన్న సాగు నీటి ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతను కేంద్రానికి దారాదత్తం చేస్తూ తెలంగాణా లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న విధానాలను ఆయన తీవ్రంగా ఖండించారు. తెలంగాణ సాగునీటి హక్కును కాపాడుకునేందుకు ఎంతకైనా పోరాడుతమని,తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడుతామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్పొరేటర్‌ను కలిసిన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామార%శీ % డివిజన్ శ్రీరాంనగర్ "ఏ" లో నూతనంగా ఏర్పాటైన నవయువ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు డివిజన్ కార్పొరేటర్ శ్రీ రావుల శేషగిరి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కమిటీ సభ్యులందరినీ శాలువాలతో సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.



## శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ఆహ్వాన పత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద మెట్ కానిగూడ శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 25,26,27 వ తేదీలలో మూడు రోజులపాటు నిర్వహించనున్న శ్రీ మల్లికార్జున స్వామి వారి జాతర ఆహ్వాన పత్రిక ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆవిష్కరించారు.ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లికార్జున స్వామి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. జాతరకు హాజరయ్యే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు, పాక్స్ డైరెక్టర్ పరుస శ్రీనివాస్ యాదవ్, సభ్యులు సత్యనారాయణ యాదవ్, గోపాల్ యాదవ్, బాలరాజ్ యాదవ్, మహేందర్ యాదవ్, భీమ్ యాదవ్, శ్రీశైలం యాదవ్, సంపత్ యాదవ్ పాల్గొన్నారు.


## పేద ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, ఫిబ్రవరి ( నినాదం న్యూస్):** పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగం ఉందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మచ్చ బొల్లారం డివిజన్ వెంకటేశ్వర నగర్ కు చెందిన హనుమంతు రావు అనారోగ్యంతో బాధపడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి కి దరఖాస్తు చేసుకోగా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి రూ1,50,000/-, విలువగల మంజూరైన పత్రన్ని లబ్ధిదారురాలు హనుమంతు రావు కుటుంబ సభ్యులకు మల్కాజ్గిరిఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగాఅందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డోలీ రమేష్, శ్రీనివాస్ తదతరులు పాలుగొన్నరు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడ శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకల సందర్భంగా ప్రగతి నగర్ ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు, పెన్నులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి , నిజాంపేట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, రమేష్, మహేష్, రాఫత్,చిరంజీవి,మధుసూదన్ రెడ్డి, సాగర్ రెడ్డి లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులను వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కులం హనుమంత రెడ్డి మాట్లాడుతూ జన్మదిన వేడుకల సందర్భంగా వృధా ఖర్చులు మానుకొని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కావలసిన సహాయాన్ని అందించుటకు మేడ శ్రీనివాసరావును ఆదర్శంగా తీసుకొని ముందుకు రావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కావలసిన సదుపాయాలు కల్పించుటలో స్థానిక నేతలు సహకరించాలని వివరించారు.

## నల్గొండ బహిరంగ సభకు తరలిన బిఆర్ఎస్ నాయకులు..



**సదాశివపేట, ఫిబ్రవరి 13(నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం కృష్ణ బేసిన్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ నేడు నల్గొండలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో సదాశివపేట మండల బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు ,ఎంపీటీసీలు, నాయకులు,కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, ఎంపీటీసీలు సునీత సుధాకర్, సొసైటీ వైస్ చైర్మన్ పాండు నాయక్, రాజా మాజీ సర్పంచులు సంగమేశ్వర్ కుమార్ అశోక్, మాజీ ఎంపిటిసి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆరిపోద్దిన్ సంగన్న, మనోహర్, నాయకులు ప్రసాద్ గౌడ్ లక్ష్మణ్ గౌడ్ నరేష్ రాజశేఖర్ రెడ్డి నవీన్ రమేష్ బాపూజీ పాల్గొన్నారు.

## గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 13 నినాదం న్యూస్:** బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ, మోడీ ప్రభుత్వం వైఫల్యాలపై చార్జ్ షీట్ ప్రకటించాలని ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని మండల కేంద్రంలో మంగళవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో భగత్ సింగ్ సెంటర్లో పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా అఖిల పక్షం నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయింది అయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదు. అనేక పోరాటాలతో త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను తెచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం.ముమ్మాటికి ఈ 4 లేబర్ కోడ్ లు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. కనీస వేతనాలు నిర్ణయించే విధానాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం అని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కు సమ్మె ఆ సమ్మె చేస్తున్నటువంటి కార్మికుల మీద నానా రకాలుగా ఇబ్బంది పెడుతూ అక్రమ కేసులు పెడుతూ చిత్రహింసలు పెడుతుంది. ఈ కేంద్ర ప్రభుత్వం అందుకే ఈనెల 16న జరుగు దేశవ్యాప్త సమ్మెకు గ్రామీణ భారత్ బంద్ కు అమాలి కార్మిక రంగం ఆటో వర్కర్స్ యూనియన్ వ్యవసాయ కూలీలు ఆశ వర్కర్లు మధ్యాహ్న భోజన వర్కర్లు అంగన్వాడి టీచర్స్ తదితర కార్మిక వర్గ యూనియన్ల నుండి పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు మెస్ గోపాల్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వజ్జ పగడయ్య, మండల్ కోఆప్షన్ సభ్యులు ఎస్కే రహీం మాజీ జెడ్పిటిసి గొగ్గెల లక్ష్మి, గుంతోజు శివ, నిట్ట అబ్బి తదితరులు పాల్గొన్నారు.


## అభివృద్ధి పనులపై మేయర్ సమీక్ష





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమీషనర్ రామకృష్ణ రావు, ఎస్. ఈ సత్యనారాయణ తో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయా విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులు, పెండిగ్ లో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు,కావాల్సిన నిధులు,అవసరమైన మౌలిక సదుపాయాలపై సమావేశంలో చర్చించారు. సమీక్ష సమావేశంలో మేయర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి, పెండింగ్ దశలో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్పొరేషన్ పరిధిలో రోడ్లు,డ్రైనేజ్ లు,పార్క్ ల అభివృద్ధి,ట్రాఫిక్ ఇబ్బందులు నియంత్రణ,రోడ్ ప్యాచ్ వర్క్స్ ,విద్యుత్ తీగలకు అడ్డుగా పెరిగిన చెట్ల కొమ్మలు,వాటి తొలగింపు,లేక్ డెవలప్మెంట్,ఫుట్ పాత్ ల పై అక్రమ షాపులు,పండ్లు, ఇతర బండ్ల తొలగింపు,ప్లాస్టిక్ కవర్ల నిషేదంపై తగు చర్యలు, వంటి విషయాలపై ఇంజినీరింగ్,టౌన్ ప్లానింగ్ ,శానిటేషన్,ఎలక్ట్రికల్, హార్టికల్చర్,ఆయా విభాగాల అధికారులతో చర్చించి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్



**మహేశ్వరం, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ సృష్టిస్తున్న ఎంతటి వారైన వారిపై కఠిన చర్యలు తప్పవని సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరసింహ నాయక్ ఆదేశం మేరకు ఎస్సై వెంకటప్ప, ఏఎస్ఐ అలివేలు పేర్కొన్నారు. మంగళవారం ఐ ఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సంతోష్ నగర్ చౌరస్తా ఆర్కె బ్రాండ్ వరల్డ్ షాప్ వద్ద ట్రాఫిక్ ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించారు. ఈ డ్రైవ్ లో ట్రాఫిక్ రద్దీకి ఇబ్బందులను సృష్టిస్తున్న దుకాణదారులపై, గుడ్స్ ఆటోలపై కేసులను నమోదు చేసి జరిమానాలనువిధించారు. రోడ్డుపైనే ఇరువైపుల వాహనాలను నిలిపి ట్రాఫిక్ ఇబ్బందులను సృష్టిస్తున్నారని అదే విధంగా డీమార్ట్ వివిధ వైన్స్, రెస్టారెంట్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందుల ఫిర్యాదులు వస్తున్నాయని దీనిపై కూడ ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వాహనానికి నెంబరు ప్లేట్ కనబడకపోవడం ద్వారా ఎన్నో నష్టాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు, ఉదేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ కనిపించకుండా చేసినట్లయితే వాహన యజమాని పై మోటర్ వెహికల్ యాక్ట్ 129 (2) రూ. 2వేలు వరకు జరిమానా లేదా నెల రోజులు జైలు శిక్ష పడే అవకాశం ఉందని ట్రాఫిక్ ఏఎస్ఐ అలివేలు తెలిపారు. వాహనదారులు రోడ్డు ఏకకముందు తమ వాహనానికి ముందు వెనుక నెంబర్ ప్లేట్ సరిగా ఉంచుకొని రోడ్డు ఎక్కాలని ట్రాఫిక్ ఏఎస్ఐ సూచించారు. ఈ డ్రైవ్ ఏఎస్ఐ అలివేలు పలు కేసులను నమోదు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల్లో పాలన ఏమాయే

- సమస్యలు పరిష్కరించకుండా అధికారులు ఎటుపాయే
- కొత్త కమలాపురం.. పాత కమలాపురంలో సమస్యల తిష్ట





**కారేపల్లి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** అసలే గిరిజన పంచాయితీలు. పాలకవర్గాల సమస్యల పరిష్కారంలో వారి వంతు పాత్ర పోషించి ఐదేళ్ల పదవి కాలం పూర్తయింది. ఇప్పుడు తంతు మొత్తం స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులపై ఏర్పడింది. నెల కావస్తున్న ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా సమస్యలు వెక్కిరిస్తున్నాయి.

**ఎక్కడ చూసినా అంతంత మాత్రమే**

కొత్త కమలాపురంలో కొత్తగా ఉండాల్సిన గ్రామం సుపరిపాలన దానికి భిన్నంగా ఉంది. ఎక్కడ చూసినా పారిశుద్ధం తాండవిస్తుండటంతో రహదారులు అధ్వానంగా ఉన్నాయి. సమస్యలు పరిష్కరించాల్సిన పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేయడం విశేషం. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురికి నీరు అంతా మట్టి రోడ్ల పక్కనే దర్శనమిస్తున్నాయి. కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లించి రోగాలు వ్యాప్తి చెందకుండా చూడాల్సిన అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

**పాత కమలాపురంలో అంతా పాతనే**

పేరుకి పాత కమలాపురం అయినా అభివృద్ధి కొత్తగా చూపించాల్సిన అధికారులు పేరుకు తగ్గట్టుగా పాతగానే కనిపిస్తుంది. ఇక్కడ కూడా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పారిశుద్ధం అస్తవ్యస్తంగా మారుతుంది. ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన స్పెషల్ ఆఫీసర్, కార్యదర్శులు పట్టనట్లుగా ఉంటున్నారని గ్రామాల్లో చర్చ జరుగుతుంది..

### అడవి జంతువులకు విద్యుత్ తీగలను అమరిస్తే..

# కఠినచర్యలు తీసుకుంటాం

- టేకులపల్లి సిఐ సురేష్




**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 13 నినాదం న్యూస్:** అడవి జంతువులను వేటాడడానికి ఎవరైనా వ్యక్తులు విద్యుత్ తీగలను అమర్చినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టేకులపల్లి సిఐ సురేష్ హెచ్చరించారు. కొన్ని రోజుల క్రితం ఈ విషయంపై సర్పంచులతో అధికారులతోనూ సమావేశాన్ని కూడా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు అడవి జంతువులను వేటాడే వేటగాళ్లు కరెంట్ తీగలు ఏర్పాటు చేయడం వలన పంట పొలాలకు పనులకు వెళ్లే రైతులు, జంతువులు విద్యుత్ షాక్ గురై ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందన్నారు. జిల్లాలలో గతంలో కూడా ఇలాంటి ఘటనలు సంభవించి అమాయకులు ప్రాణాలను కోల్పోవడం జరిగిందని తెలియజేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ జంతువులను వేటాడడం కోసం కరెంటు తీగలను ఏర్పాటు చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. భూపాలపల్లి జిల్లాలో కూంబింగ్ ఆపరేషన్లో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ ఆఫీసర్ అడవిలో ఆక్రమంగా ఏర్పాటు చేసిన కరెంట్ తీగలకు తగిలి ప్రాణాలను కోల్పోవడం చాలా బాధాకరమని ఈ సందర్భంగా దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. ఎవరైనా వ్యక్తులు ఈ విధంగా ఆక్రమంగా కరెంటు తీగలను ఏర్పాటు చేసినట్టు తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.

# మెట్రో రైలును పొడిగించండి



- బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



**సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
మెట్రో రైలును రామచంద్రాపురం, పటాన్చెరు, సంగారెడ్డి వరకు పొడిగించాలని బిజెపి నాయకులు మహా ధర్నా నిర్వహించారు. మహా ధర్నా కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి, దుబ్బాక మాజీ శాసనసభ్యులు ఎం. రఘునందన్ రావు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా శ్రీమతి గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ గతంలో కూడా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మెట్రో రైలు ను సంగారెడ్డి వరకు పొడిగించాలని అనేక ధర్నాలు నిర్వహించమని, అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంగారెడ్డి వరకు పొడిగించాలని టిఆర్ఎస్ ప్రభుత్వం కోరడం జరిగిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ప్రభుత్వాన్ని ఒప్పించి సంగారెడ్డి మెట్రో రైలు తీసుకురావడానికి ప్రయత్నం చేయాలని అన్నారు. అదేవిధంగా సంగారెడ్డి జిల్లాలో పటాన్చెరువు, ఇస్నాపూర్, లకడారం, సంగారెడ్డి ప్రాంతాలలో అనేక పరిశ్రమలు ఉండడం వల్ల దేశంలో వివిధ రాష్ట్రాల నుండి కార్మికులు సంగారెడ్డి జిల్లాలో ఉన్నందున సంగారెడ్డి కి రవాణా కోసం మెట్రో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పంజా విజయకుమార్, జానవాడే సంగప్ప, పులిమామిడి రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శిలు రాజశేఖర్ రెడ్డి, కులకర్ణి, మాణిక్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, కన్వీనర్లు కోకన్వీనర్లు మండల అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జులు పాల్గొన్నారు.

# పిండ మార్పిడితో దేశీయ పాడి సంపద వృద్ధి

**కోరుట్ల పశు వైద్య అధ్యాపకులు డాక్టర్ కె రామచంద్ర రెడ్డి**



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** పిండ మార్పిడి ద్వారా దేశవాళి దూడలను తెలంగాణలో అభివృద్ధి పరిచేందుకు శాస్త్రీయ ప్రయోగాలు చేస్తున్నట్లు కోరుట్ల వశువైద్య కళాశాల ప్రధాన ఆచార్యులు, పిఎల్ కె. రాంచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని మహిళ సహకార డెయిరీ సభ్యులకు చెందిన పాడి పశువులపై పిండ మార్పిడి పద్ధతులను ప్రయోగించారు. ఈ సందర్భంగా రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ కోరుట్ల పశువైద్య కళాశాల, పివి. నరసింహారావు వశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల మిషన్ చేపట్టినట్లు తెలిపారు. రానున్న ఐదు, ఆరు నెలలో రైతుల ఆవులలో పిండమార్పిడి చేస్తామని, పాడి రైతులు వినియోగించుకోవాలని కోరారు. మేలు జాతి దేశవాళి ఆవుల సంతతిని అభివృద్ధి వరుకొని, ఎక్కుల పాల ఉత్పత్తి, ఆదాయం, ప్రజలకు ఆరోగ్యం చేకూర్చే ఆవు పాలను ఉత్పత్తి చేయడమే లక్ష్యమన్నారు. గ్రామాలలో సుమారు 15 ఆవులకు పిండమార్పిడి ద్వారా గర్భధారణ చేయాలనుకుంటే శాస్త్రవేత్తలు మీ గ్రామాలకే వస్తారని వెల్లడించారు.

## నల్గొండ బహిరంగ సభకు తరలిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు







**మల్కాజిగిరి, ఫిబ్రవరి 13(నినాదం న్యూస్)**
తెలంగాణ నదీ జలాల పైన కేంద్రం పెత్తనానికి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఖరికి నిరసన గా బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ సిఎం కేసీఆర్ పిలుపు మేరకు మంగళవారం నల్గొండ లో జరిగే చలో నల్గొండ భారీ బహిరంగ సభ కు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గం నుండి వంద కు పైగా కార్లు, ఇరవై బస్సు లలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు బారిగా తరలివెళ్లారు.

## చలో నల్గొండకు తరలిన బీఆర్ఎస్ నాయకులు



**అల్వాల్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్) :** నల్లగొండ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కార్వాన్ తో బయలుదేరి వెళ్లారు. కార్పొరేటర్లు విజయశాంతి శ్రీనివాసరెడ్డి, సబిత అనిల్ కిషోర్. ఉద్యమ నాయకుడు రా%ష్ట్రఎం%పర్తి చంద్రశేఖర్. జామ మహేందర్. ఢిల్లీ పరమేష్. జార్జ్. బి.యన్ రాజు. టీఆర్ఎస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు మహిళా సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.

## జేఈఈ మెయిన్స్ 2024లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్షత్రియ విద్యార్థులు

**ఆర్మూర్, ఫిబ్రవరి 13( నినాదం న్యూస్)**





ఆర్మూర్, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్ జనవరి 2024 ఫలితాలలో క్షత్రియ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచినారు.చౌల్ శ్రీనాథ్ తండ్రి పేరు చౌల్ విజయ్ ప్రతాప్, అప్లికేషన్ నంబర్.240310049000, మొత్తం 93.04 పర్సం టైల్ మేకల పూజిత తండ్రి పేరు ఎం మోహన్, అప్లికేషన్ నంబర్.240310106592, మొత్తం 87.81 పర్సం టైల్ సాధించారు.ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల చైర్మన్ శ్రీ అల్జాపూర్ శ్రీనివాస్, సెక్రటరీ శ్రీ అల్జాపూర్ దేవేందర్, ట్రెజరర్ శ్రీ అల్జాపూర్ గంగాధర్, ప్రిన్సిపల్ శ్రీ నాగేశ్వరరావు,అధ్యాపక బృందం అభినందించారు.

# తెలంగాణలో 10 పార్లమెంటు స్థానాల్లో బీజేపీ గెలుస్తుంది

- నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజేపి తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక స్థానాల్లో గెలిచి అతి పెద్ద పార్టిగా అవిర్భవిస్తుందని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ జోస్యం చేప్పారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఎంపీ అర్వింద్ చిట్ చాట్ గా మాట్లాడుతు... బీజేపీలో ఘర్ వాపసి నడుస్తోంది బిఆర్ఎస్ ఖాళీఅవుతుందని అన్నారు. బీజేపీలో పోటీ ఎక్కువగా ఉంటుందని, పార్లమెంటు ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయి అన్నారు. మూడో సారి కూడా కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందిని మోడీ మూడోసారి ప్రధాని కానున్నారు అన్నారు. దేశ వ్యాప్తంగా బిజెపికి 68 శాతం ఓట్లున్నాయి..ఉత్తర భారత దేశంలో కాంగ్రెస్ కు ఒక్క పార్లమెంటు సీటు కూడా రాదు అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ ఫరిధిలో 5 లక్షల ఓట్లు లక్ష్యంగా పార్లమెంట్ ఎన్నికలలో



పోరాడుతామని అన్నారు. నిజామాబాద్ లో ఎంపిగా పోటి చేస్తామని సవాల్ చేసిన కల్వకుంట్ల కవిత కనిపించడం లేదని అన్నారు. అమేను పార్లమెంట్ ఎన్నికలలో పోటి చేయాలని పార్టీ నాయకులు కార్యకర్తలు నిరసనలకు దిగాలని అన్నారు. అసెంబ్లి ఎన్నికల తరువాత కవిత పార్టి క్యాడర్ ను వదిలేశారని అన్నారు. నిజమాబాద్ పార్లమెంటులో 5 లక్షల స్వయంసహాయక సంఘాలకు కోట్లాది రూపాయల రుణాలు ఇచ్చినం, 7 లక్షల పైన ఆయుశ్మన్ భారత్ కార్డులిచ్చాము అని గుర్తు చేశారు. మహిళ సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఇవ్వటం లేదు అన్నారు. నిజామాబాద్ మార్కెట్లో పసుపు రేటు నిన్న క్వింటాళ్ కే రూ. 13999 గా ఉంది, భవిష్యత్తులో పసుపు రేటు మరింత పెరుగుతుందని దాదాపు 20 వేలకు తగ్గకుండా ధర రావడం ఖాయమన్నారు. గత 2 ఏళ్లుగా పసుపు రైతులకు మేలు చేసేలా స్పైసీస్ బోర్డు, పసుపు బోర్డు పని చేస్తోండ గా కేంద్రం పసుపు ఎగుమతులు పెంచటం ద్వారా రైతులకు మంచి ధరలు వస్తున్నాయి అన్నారు. ప్రధాని మోడీ చొరవతో పసుపు రైతులకు మేలు చేకూరనుంద అని అన్నారు. ఈ సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ, బల్దియా ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, నాయకులు పోతనకర్ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రోడ్లపై తిరిగే పశువులకు కూడా టీకాలు వేయించాలి



**ఆర్మూర్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
ఆర్మూర్ వెటర్నరీ హాస్పిటల్ పరిది లోని పశువులకు టీకాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో 143 పశువులకు టీకాలు ఇవ్వడం జరిగింది.ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో రోడ్లపై తిరిగే ఆవులకు సంబంధించిన రైతులకు విజ్ఞప్తి వాటిని రోడ్లపై వదిలేయడం వలన వాహనదారులకు ఇబ్బంది కలగకుండా అలాగే పశువులు కూడా ప్లాస్టిక్ తిని అనారోగ్యం బారిన పడుతున్నాయి కావున వాటికి సంబంధించిన రైతులు వాటిని అలా వదిలేయకుండా వాటిని కూడా తీసుకొని వచ్చి టీకాలు ఇప్పించాలని పశువుల వైద్యాధికారి అధికారి జియావుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పశువుల ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస వేడుకలు



**చింతపల్లి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద ఉన్న సాయిబాబా నగర్ కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో మంగళవారం చిన్నారులకు అక్షరాభ్యాస వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సుగుణ చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు గోవిందు అంజలి, హెల్పర్ సల్మా బేగం, మాతలు, చిన్నారులు ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల ముందస్తు అరెస్ట్...



**పరకాల, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదు నుండి పరకాల మీదుగా మేడిగడ్డ సందర్శనకు వెళుతున్న సందర్భంగా పరకాల పట్టణ కేంద్రంలో ఎలాంటి అల్లర్లు కాకుండా ప్రతిపక్షాలను మరియు విద్యార్థి సంఘం నాయకులను పరకాల పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ కు తరలించడం జరిగింది. అరెస్టు అయిన వారు పరకాల బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శీను, బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ మలకపేట దోమల శ్రీనివాస్.గంట సమ్మిరెడ్డి. బీజేపీ నాయకులు పిట్ట వీరస్వామి. ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడుబొచ్చు కళ్యాణ్. పరకాల ఆటో యూనియన్ ప్రెసిడెంట్ బొట్ల భాస్కర్ అరెస్టు చేసి అదుపులోకి తీసుకోవడం జరిగింది.

## కామ్రేడ్ రౌతు మనోహర్ త్యాగాలు మరువలేనివి



**పరకాల, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
కార్మిక కర్షక పేద బడుగు బలహీన వర్గాల సమస్యల పట్ల నిరంతరం పోరాటం సలిపిన ఆదర్శ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు రౌతు మనోహర్ సేవలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉంటాయని పలువురు నాయకులు కొనియాడారు. సిపిఎం పార్టీ ప్రముఖ నాయకులు మనోహర్ మూడవ వర్ధంతి సందర్భంగా పరకాల లో మంగళవారం అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి పాల్గొని మాట్లాడారు కామ్రేడ్ రౌతు మనోహర్ తన జీవితకాలం మొత్తాన్ని పేద ప్రజల సమస్యల పరిస్కరం కొసం పోరాటాలకే అంకితం చేసిన ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు అయన కొనియాడారు. వృద్ధాప్యంలో కూడా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి తన జీవనం సాగించారని అలాంటి కమ్యూనిస్టు యోధున్ని కోల్పోవడం పరకాల ప్రాంత నికి తీవ్రమైన లోట్టు అని అయన అన్నారు. శ్వాస ఉన్నంతవరకు సమాజ సేవ చేసి విశ్వాస విడిచిన తర్వాత కూడా సమాజ సేవ కోసం తన దేహాన్ని కాకతీయ మెడికల్ కాలేజీకి ఇచ్చిన గొప్ప కమ్యూనిస్టు యోధునని అన్నారు.భవిష్యత్తు తరాల వారు మనోహర్ వారిని స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు దొగ్గల తిరుపతి సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు నేదునూరి రాజమౌళి పసరగొండ మహేందర్ లతోపాటు బోట్ల నరేష్, నక్క చిరంజీవి, రేపాల నరసింహ రాములు , దామర రాజేందర్ చంద్రమౌళి మంద శ్రీకాంత్ రఘుపతి పూజారి సాంబయ్య లతోపాటు కుమారులు రౌతు రమేష్ శ్రీరాములు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సాధ్వినియోగం చేసుకోవాలి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
జిల్లా కేంద్రంలోని నాగారం లోని పదవ డివిజన్‌లొ గోశాల దగ్గర ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర -2 కార్యక్రమానికి ముఖ్యతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ భారత దేశ అభివృద్దే లక్షంగా దేశంలో పల్లెలు, పట్టణాల అభివృద్దే ద్యేయంగా పని చేయడం జరుగుతుందని, అట్టడుగుస్థాయి చిట్టచివరకు ఉన్న నిరుపేదలకు కూడ కేంద్ర ప్రభుత్వ ఫలాలు అందించాలనే లక్ష్యంతో బిజెపి పార్టీ పని చేస్తుందని, అందులోనే భాగంగా నవంబర్ 15న ఆదివాసీ ముద్దుబిడ్డ బిర్స ముండా జయంతి, ఆదివాసీ గౌరవ దివస్ సందర్బంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పేరుతో ఢిల్లీ నుండి గల్లీ, గల్లికి మోడీ గారి సంక్షేమ పథకాల బండి రెండో విడత వస్తుందని, కేంద్రప్రభుత్వం ప్రజాశ్రేయస్సు కోసం వారి సంక్షేమం కోసం ఉజ్వల యోజన క్రింద ఉచిత గ్యాస్ కనెక్షన్స్,గరీబ్ అన్న కళ్యాణ్ యోజన కింద ఉచిత రేషన్ బియ్యం పంపిణీ, ఉచిత కరోనా టీకా,స్వచ్ భారత్ కింద మరుగుదొడ్ల నిర్మాణం, ఆయుష్మాన్ భారత్ పథకంతో ఐదు లక్షల బీమా, ముద్ర యోజన కింద చిరు వ్యాపారులకు చేయూతగా, సుకన్య సమృద్ధి యోజన ద్వారా ఆడబిడ్డలకు ఆర్థిక భద్రత, అవస్ యోజన కింద పేదలకు ఇళ్ల నిర్మాణం, విశ్వకర్మ



యోజన కింద చేతి వృత్తుల వారికీ చేయూతగా ఇలా అనేక సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందని, ఇంకా అర్హులైన వారందరు వెంటనే దరఖాస్తు చేసుకొని లబ్ది పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్,ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ధర్మనాయక్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ, కార్పొరేటర్లు స్రవంతి రెడ్డి,మాస్టర్ శంకర్, ఇప్పకాయల కిషోర్,సుదీర్,ప్రవలిక శ్రీధర్, మెట్టు విజయ్,సుక్క మధు,ఆకుల శ్రీనివాస్,వెల్డింగ్ నారాయణ,మండల అధ్యక్షులు వీరేందర్,గడ్డం రాజు,పవన్,చిరంజీవి సతీష్ గట్ల గంగాధర్, దీపక్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి సర్పంచ్ సేవలు చిరస్మరణీయం

**పరకాల, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
నడికూడ మండలం చర్లపల్లి గ్రామం సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి సేవలు చిరస్మరణీయమని చర్లపెల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ అన్నారు. సర్పంచుల ఐదు సంవత్సరముల పదవీకాలం గత నెలతో ముగిసిన సందర్భంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ బృందం మరియు అంగన్వాడీ టీచర్స్ సంయుక్తంగా కలిసి ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి కి పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానం చేసి సన్మాన పత్రాన్ని బహుకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ సర్పంచిగా తన పదవి కాలంలో గ్రామ అభివృద్ధితోపాటు, పాఠశాల విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేసి మన ఊరు మన బడినీ త్వరితగతంగా పూర్తి చేసిన సర్పంచ్ సేవలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా అన్నారు. పదవులు వ్యక్తికి వన్నెతెస్తే ఆ పదవికే వెన్నెతెచ్చిన వ్యక్తి చాడ తిరుపతిరెడ్డి అని కూడ అన్నారు. పదవి ఉన్నా లేకున్నా పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి అన్నారు.



చర్లపల్లి అంగన్వాడి సెంటర్ ను సుందరంగా జిల్లాలోనే తీర్చిదిద్దిన ఘనత సర్పంచ్‌దేనని అంగన్వాడీ టీచర్స్ లక్ష్మీ ,సంధ్య, సరిత,మంజుల అన్నారు. సర్పంచ్ లకు చాడ తిరుపతిరెడ్డి రోల్ మాడల్ అని పంచాయతీ కార్యదర్శి శ్వేత, విద్యా వాలంటీర్ పర్శవేని జ్యోతి, ఐఆర్పి రమేష్ అన్నారు. సన్మాన గ్రహీత మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి, పాఠశాల విద్యాభివృద్ధికి, విద్యార్థులకు పదవి ఉన్నా లేకున్నా నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఆయాలు సుశీల, అరుణ, సరోజన పాల్గొన్నారు.

## గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించాలి



**కోదాడ, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలోని 2,3 వార్డులలో నీటి సమస్య తీవ్రంగా ఉందని గత పది రోజులుగా త్రాగునీరు రాకపోవడంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే నీటి సమస్యను పరిష్కరించాలని గ్రామ మైనార్టీ సంఘం యూత్ అధ్యక్షులు షేక్ సుభాని పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... గ్రామంలో నీటి సమస్య అధికమవుతుందని, గత కొన్ని రోజులుగా గ్రామ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించడం లేదన్నారు. నీటి తీవ్రతను ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకు వెళ్లిన వారు గ్రామ అధికారులు తెలియజేయాలని, గ్రామ అధికారులకు తెలియజేస్తే ప్రత్యేక అధికారి తెలియజేయాలని పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రాబోతున్న వేసవికాలం దృష్ట్యా నీటి ఎద్దడిని తగ్గించి, ప్రజలకు నీటిని అందించాలని కోరారు.

## కరాటేలో జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులకు సన్మానం



**చింతపల్లి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరాటేలో జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీరాములు, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ వి టి , సభ్యులతో కలిసి విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ , గెలుపొందిన కప్పుని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసినారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కరాటే మాస్టర్ శ్రీను ఎంతోమంది పిల్లల్ని మాస్టర్ ఆర్ట్స్‌లో మెలికలు నేర్పుతూ, జాతీయ, అంతర్జాతీయస్థాయిలోకి తీసుకురావడం పట్ల పలువురు శ్రీనును అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, భాస్కర్ రెడ్డి, కరాట మాస్టర్ శ్రీను, గోపాల్, ప్రసన్న, విటల్ రెడ్డి, దాచేపల్లి రమేష్ ,డాన్స్ మాస్టర్ జగన్ ,రాజు ,రమేష్, వాకర్స్ ,క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల ఆస్తులను పరిరక్షించాలని మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
ఇందూర్ నగరంలో ఆక్రమణలకు గురైన ప్రాచీన ఆలయాల శంభుని ఆలయం, నీలకంఠేశ్వర ఆలయాల ఆస్తులను పరిరక్షించాలని హిందూ దేవాలయ పరిరక్షణ సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో నిరసనకారులు మున్సిపల్ భవనం ఎదుట ఆందోళన చేస్తున్న క్రమంలో గేట్లను తోసేసి మున్సిపల్ భవనంలోకి ప్రవేశించి ప్రధాన ద్వారం గుండా కార్యాలయంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించిన ఆందోళనకారులు పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు పటేల్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నగరంలోని శంభుని గుడి, నీల కంఠేశ్వర ఆలయ ఆస్తులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.

## ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

- సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు

**కేసముద్రం, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**



మంగళవారం రోజున ఇనుగుర్తి మండల కేంద్రంలోని అంగడి ఆవరణలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్, యూనియన్, సిఐటియు, గ్రామపంచాయతీ మండల అధ్యక్ష కార్యదర్శులు బోళ్ల, రాములు బూర, యాక లక్ష్మి ఆధ్వర్యంలో గోడపత్రికలు ఆవిష్కరించడమైనది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తెచ్చి కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికింది. సమ్మె హక్కులను కాలరాస్తున్నది. కార్మికులను శ్రమ దోపిడికి గురి చేస్తూ 12, గంటల పని దినాన్ని అమలు చేసి శ్రమ దోపిడికి గురి చేస్తుందని అన్నారు. అత్యున్నత న్యాయస్థానం కార్మికులకు కనీస వేతనం నెలకు రూ. 26 వేల రూపాయలు ఇవ్వాలని చెప్పినా కూడా వాటిని అమలు చేయక కార్మికులపై అనేక భారా లు మోపుతున్నారని, ప్రజా, కార్మిక ,రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16 2024న జరిగే దేశవ్యాప్త, గ్రామీణ బందును జయప్రదం చేయాలని అన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇద్దమ్మా యాకమ్మ సోమక్క పార్వతమ్మ సుగుణ ఎల్లమ్మ దేవేంద్ర ఉమా ఎల్లయ్య మరియు చెన్నయ్య వీరమల్లు పాల్గొన్నారు.

# లింగ్యా తండా జీపీ పాలకవర్గానికి ఘన సన్మానం

- ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దిన మాజీ సర్పంచ్ గుగులోత్ రాంలాల్ నాయక్

**డోర్నకల్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
సర్పంచ్‌ల ఐదు సంవత్సరాల పదవీకాలం ముగియడంతో మహబూబాద్ జిల్లా కురవి మండలం లింగ్యా తండా (బి) గ్రామపంచాయతీలో పాలకవర్గం సభ్యులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ గుగులోత్ రాంలాల్ నాయక్ మాజీ ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్ లను,బి ఆర్ఎస్ పార్టీ నాయకులను శాలువాలు కప్పి మెమొంటం అందజేసి ఘనంగా సత్కరించారు.మాజీ సర్పంచ్ ను పాలక వర్గం వారు శాలువాతో ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ గుగులోత్ రాంలాల్ నాయక్ మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో గ్రామ అభివృద్ధిలో గ్రామ పాలకవర్గానికి సహకరించిన గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలోని సిసి రోడ్లు,సైడ్ డ్రైనేజీలు,నూతన విద్యుత్ లైన్,స్మశాన వాటిక,డంపింగ్ యార్డు,ప్రకృతి వనాలు,గ్రామ పంచాయతీలో




ఇంటర్నెట్ సౌకర్యం,వీధిలైట్లుతో అభివృద్ధి పనులు అతి తక్కువ సమయంలో గణనీయమైన అభివృద్ధి చెందిందని,పాలకవర్గాన్ని గ్రామస్తులు ఎంతో సహకరించారని అందరికీ పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మారుమూల గ్రామపంచాయతీ అయినా లింగ్యా తండా ఉత్తమ గ్రామ పంచాయతీగా జిల్లా అధికారులచే అనేక అవార్డులను పొందిందన్నారు.ఓట్లు వేసి గెలిపించిన తండా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా,రాజకీయంలో లాభపేక్షా ఆలోచించకుండా గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్,ఎంపీ మాలోత్ కవిత సహాయ సహకారాలతో, సొంత డబ్బులతో గ్రామపంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నో అవార్డులు అందుకునే విధంగా చేశానన్నారు. జిపి అభివృద్ధి కోసం భవిష్యత్తులో కూడా ఎల్లప్పుడూ సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పాలక మండలి సభ్యులు మాలోత్ నవ్య రంజిత్ కుమార్, మోహన్, బుజ్జి లోక్య, చందర్, నీలా రవి, ఇస్లావత్ దేవేందర్ నాయక్, విజయ లక్ష్మణ్, భూక్యా నాగేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు మాలోత్ రవికుమార్ నాయక్,సోషల్ మీడియా ఇంచార్జ్ నరేష్ నాయక్, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణ, శ్రీరాములు, చంద్రు, రాములు, సాములు, హరిలాల్, శెట్రం, వీరన్న, మంగీలాల్, బిక్కు, మాలు, సక్ర, దేవీసింగ్, దాల్ సింగ్, కిషన్, వేంకటేష్, ఆశ కార్యకర్తలు రాంబాయి, కల్పనా, అంగన్వాడి టీచర్‌లు దేవమని, కుమారి, విశిష్ట అతిధులు నామా సైదుల్, బత్తుల వేంకన్నా, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, యువకులు, ఇంకా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

- జిల్లా జడ్జి సునీత కుంచాల

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
35వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2024 అవగాహన కార్యక్రమములో భాగంగా మంగళవారం జిల్లాలోని మేఘన ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్స్ వారి ఆధ్వర్యంలో ఓరల్ అండ్ మ్యాక్సో ఫేషియల్ సర్జరీ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ప్రభుత్వ హాస్పటల్ నుండి ఏర్పాటు చేయబడిన ట్రాఫిక్ రోడ్డు సేఫ్టీ అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల, నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్‌లు జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ ప్రభుత్వ హస్పటల్ నుండి ప్రారంభమై ఆర్.టి.సి బస్టాండ్, తిలక్ గార్డెన్, రైల్వే స్టేషన్, ఎన్.టి.ఆర్ చౌరస్తా, పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ యువతే దేశ భవిష్యత్తు అలాంటి యువత రోడ్డు ప్రమాదాల బారిన పడి మంచి భవిష్యత్తును కోల్పోకూడదు అని సూచించారు. ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ అవగాహణ కార్యక్రమాలే ప్రధానమని, వాహనాదారులు ప్రతీ ఒక్కరు లైసెన్స్ తీసుకోవాలని రోడ్డు ప్రమాదాల నుండి దూరంగా ఉండాలని అన్నారు. యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలని, చట్టాలను గౌరవించి వాటిని పాటించాలని, రోడ్డు ప్రమాదాలలో ముఖానికి లేదా శరీరానికి బలమైన గాయాలు లేదా ఎముకలు విరిగినప్పుడు సర్జరీ ద్వారా బాగు చేయవచ్చుని, కాని తలకి గాయం అయితే చాలా కష్టం కాబట్టి హెల్మేటు ధరించకుండా అజాగ్రత్తగా వాహనం నడిపి తమను నమ్ముకున్న తల్లిదండ్రులకు గర్భశోకం రాకుండా చూడాలని అన్నారు. అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రతీ సంవత్సరం రోడ్డు ప్రమాదాలన వలన దాదాపు 320 మంది మరణిస్తున్నారని, 680 మంది క్షతగాత్రులు అవుతున్నారని ప్రతీ సంవత్సరం 320 మంది మరణించడం వలన అట్టి కుటుంబాలు నిరాశ్రయులు అవుతున్నారన్నారు. కావున వాహనాదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబందనలు పాటించాలన్నారు. మేఘన డెంటల్ కాలేజీ యందు



విధ్యార్థులకు స్పెషల్ డ్రైవ్ ద్వారా రీజినల్ ట్రాన్స్పోర్టు శాఖ ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రతీ ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) ఎస్. జయ్ రామ్, ప్రొబేషనరీ బి. చైతన్య రెడ్డి ,ట్రాఫిక్ ఎ.సి.పి టి. నారాయణ, నిజామాబాద్ ఎ.సి.పి కిరణ్ కుమార్, హోమ్ గార్డ్సు ఎ.సి.పి శ్రీ పి.ఆరుణ్ కుమార్, ట్రాఫిక్ సి.ఐ వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన నేత కాన్షిరాంకు భారతరత్న ప్రకటించాలి

- అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకుడు చెప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మాన్య శ్రీ కాన్షిరాం కు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ కలలుగన్న రాజ్యం కోసం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలకు రాజ్యాధికారం రావాలని తపించిన వ్యక్తి కాన్షిరామ్ అని కొనియాడారు. ఉత్తరప్రదేశ్ లోని దళిత సామాజిక వర్గానికి చెందిన కాన్షిరాం, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్రతో బయలుదేరి దేశ ప్రజలను మమేకం చేసి రాజ్యాంగ ఫలాలను గూర్చి ప్రజలకు వివరించారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ భారతరత్న పురస్కారాన్ని కాన్షిరాం కు ప్రకటించాలని దళిత సంఘాల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు కండె సుధాకర్, కొడముంజ బాలరాజు, హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు పొన్నాల వినోద్ కుమార్, వేముల జగదీష్, కొంకటి కిషోర్ తదితరులు ఉన్నారు.

## అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ అసదుల్లా



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బాధ్యతలు స్వీకరించిన మొహమ్మద్ అసదుల్లా వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు స్థానంలో మంగళవారం మొహమ్మద్ అసదుల్లా వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ గా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా అదనపు కలెక్టర్‌కు ఏ.ఓ. భానుప్రకాష్ పూల మొక్కను ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం కొత్తగా బాధ్యతలు చేపట్టిన మొహమ్మద్ అసదుల్ల అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అదనపు కలెక్టర్‌గా పనిచేసిన ఎస్. తిరుపతి రావు కొత్తగా వచ్చిన అదనపు కలెక్టర్ రెవెన్యూ కు బాధ్యతలు అప్పగించి కూర్చోబెట్టారు.

## అసమానతలపై పోరాడిన మహోన్నతమైన వ్యక్తి సరోజిని నాయుడు..



**కోదాడ, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న అసమాన తలపై పోరాడిన మహోన్నతమైన వ్యక్తి కవయిత్రి సరోజినీ నాయుడు అని ఎమ్మెస్ విద్యాసంస్థల సీఈవో ఎస్,ఎస్ రావు తెలిపారు. మంగళవారం సరోజినీ నాయుడు 145వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం మహిళా అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి వారు చేసిన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఫిబ్రవరి 13న జాతీయ మహిళా దినోత్సవం గా ప్రకటించిందని ప్రతి ఒక్కరూ వారిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధనకు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు దుర్గాప్రసాద్,మమతా, సునీత,వీర కుమారి,అరుణ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ



**కోదాడ, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
ఫిబ్రవరి 16న జరుగు దేశ వ్యాప్త కార్మికుల, గ్రామీణ వ్యవసాయ కార్మికుల రైతుల సమ్మెను జయప్రదం చేయాలని అనంతగిరి సిపిఎం మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా సమ్మెకు సంబంధించిన పోస్టులను అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో ఆవిష్కరించారు. సాదే కోటేశ్వరరావు గోపతి బిక్షం కొండమడుగుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## పరీక్షల ఒత్తిడిపై విద్యార్థులకు అవగాహన



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
పరీక్షల సమయంలో ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దని ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ ప్రహసిత్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండలంలోని వంగర పీవీ రంగారావు బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్, టెన్త్ విద్యార్థినులకు పరీక్షల ఒత్తిడి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక వైద్యులు డాక్టర్ ప్రహసిత్ విద్యార్థినులకు పలు సూచనలు చేశారు. పరీక్షల సమయంలో ఆందోళన అవసరం లేదని,తోటి స్నేహితులంతా మార్కులు, ర్యాంకుల కోసం తీవ్రంగా పడుతున్న శ్రమ, ప్రొద్దున్న, రాత్రి చదువుతున్న తీరును చూస్తూ మీ కంటే ఎక్కువ మార్కులు సాధించాలని, మార్కులు సాధించకపోతే జీవితం అంతా ఏమవుతుందోనన్న ఆలోచనలూ, ఫెయిల్యూర్ భయం రాకుండా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండాలన్నారు. సిలబస్ ను ఎప్పటికప్పుడు చదువుతూ అవగాహన చేసుకోవడం వల్ల ఒత్తిడి తగ్గుతుందన్నారు. ప్రణాళిక బద్ధంగా రివిజన్ చేసుకోవాలన్నారు.రోజూ కనీసం అరగంట సేపు శారీరక వ్యాయామం చేస్తే శారీరక ఆరోగ్యానికి, మానసిక ఆరోగ్యానికి మేలు అని మెదడు చురుగ్గా పనిచేస్తుందన్నారు. ప్రణాళికాబద్ధంగా, పాజిటివ్ దృక్పథంతో ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వంగర ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రుబీనా, డాక్టర్ రెహమాన్, ప్రిన్సిపల్ సురేఖ, కే ఎల్ ఎన్ స్వామి, ఏఎన్ఎం స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అరవింద్‌ను కలిసిన భవానీనగర్ కమిటీ సభ్యులు



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ను నగరంలోని భవానీనగర్ డెవలప్ మెంట్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు. మంగళవారం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో భవానీనగర్ డెవలప్ మెంట్ అధ్యక్షులు లక్కం భూమేష్ ఆధ్వర్యంలో ఎంపీ అరవింద్ కు శాలువాతో సన్మానించి పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఎంపీని కలిసిన వారిలో కమిటీ సభ్యులు నరహరి, రాధా కృష్ణ, దేవా గౌడ్, శివరాజం, తాళ్ళ శివ తదితరులున్నారు.

## పాఠశాల విద్యార్థులకు దుస్తులు పంపిణీ



**ఆర్మూర్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
ఆర్మూర్, చింతలూరు గ్రామ వాస్తవ్యులు కొలిప్యాక్ పిఏసిఎస్ సొసైటీ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్,తన కుమారుడు నాగుల శ్రునీత్ కుమార్, (బిన్ను)జన్మదినం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతలూరు నందు చదువుకుంటున్న విద్యార్థులందరికీ ఒక జత స్కూల్ యూనిఫామ్ తన చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా నాగుల శ్రీనివాస్, మాట్లాడుతూ గ్రామంలోని పేద మధ్యతరగతి విద్యార్థులే ఈ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారని తన గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు తన వంతు సహాయంగా ఈ చిన్న సహాయంచేస్తున్నాని ఇంకా అనేక విధాలుగా రానున్న రోజులలో విద్యార్థులకు అవసరమైన కనీస సదుపాయాలను తన వంతుగా అందజేస్తానని తెలిపారు.అలాగే ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చన్న, మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలను గుర్తించి ఈ విధంగా సహాయం చేయడం స్కూల్ యూనిఫామ్ అందజేయడం ఎంతో ఆనందదాయకమని విద్యార్థులు అందరి పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తూ నాగుల శ్రీనివాస్,ని తన సేవలను అభినందించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థుల మధ్య తన కుమారుని జన్మదినాన్ని కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, శాలువాతో ఘనంగా సన్మానించారు.పాఠశాల విద్యార్థులు దుస్తులు స్వీకరించి ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ తిరుపతి రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ లింబద్రి ,గుద్దేటి అశోక్, చిన్నారెడ్డి,అరిగేలా అభిలాష్ ,రఘు వీర్ గౌడ్,బాలకృష్ణ, లింబాద్రి, చింటు,పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగంట అశోక్, ఉపాధ్యాయులు నర్సయ్య,రాజేందర్,బాలకృష్ణ ప్రసాద్,గంగారాం జయలక్ష్మి రమాదేవి, లు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి



**చింతపల్లి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం సమ్మె పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మల్లోజు శేఖర్ చారి, ఎ ఐ ఎస్ ఎఫ్. జిల్లా కౌన్సిల్ సభ్యులు, కార్యదర్శి వట్టికోటి శ్రీకాంత్, దేవరకొండ డివిజన్ కార్యదర్శి షేక్ శంశోద్దీన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు, వింజమూరి నరసింహ, సంబారి శంకర్, కార్మికులు వెంకటమ్మ, సైదమ్మ, కౌసల్య మణెమ్మ ,సాలేహా, జుబేదా ,గౌసియా బేగం , షాహనాజ్ , తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి స్పెల్ విజర్డ్ పరీక్షలో విద్యార్థి ప్రతిభ



**నూతనకల్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
జిల్లాస్థాయి స్పెషల్ విజర్డ్ పరీక్ష పోటీలో తాళ్ళసింగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థి ముషం పవన్ సూర్య జిల్లాస్థాయిలో ద్వితీయ స్థాయి బహుమతిని సాధించాడు. ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు కట్టబిక్షం విద్యార్థికి అభినందిస్తూ. విద్యార్థుల్లో ఇంగ్లీష్ అంటే ఉండే భయాన్ని తొలగించేందుకు పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంగ్లభాష గురించి, ఆంగ్లం అంటే ఉండే భయాన్ని తగ్గించడానికి, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి జిల్లాస్థాయిలో ఎల్లా ముందుకువచ్చింది అన్నారు. విద్యార్థి ప్రతిభ తెలుసుకున్న ప్రధాన ఉపాధ్యాయుడు తండు వెంకటనారాయణ ,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అభినందించారు.

## ఘనంగా కల్నల్ సంతోష్ బాబు జయంతి వేడుకలు



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో మంగళవారం కల్నల్ సంతోష్ బాబు జయంతి సందర్భంగా సంతోష్ బాబు విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలోవాసవి క్లబ్ అధ్యక్షులు వంగవీటి నాగరాజు సెక్రెటరీ చిత్తలూరి భాస్కర్ కోశాధికారి వెంపటి ప్రసాద్ రీజియన్ చైర్మన్ చల్లా లక్ష్మీనరసయ్య ఐపీసీలు పబ్బాగీత, గరినే శ్రీనివాసరావు, డిఐ జగిని ప్రసాద్, ఆర్ఇసి బండారు శ్రీనివాసరావు, రాయపూడి వెంకటనారాయణ, ఓరుగంటి పాండు, వెంపటి రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించిన డాక్టర్ రాజేంద్రప్రసాద్



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ రామన్నపేట లోని డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పారిశుద్ధ వారత్వాల సందర్భంగా సోమవారం సంస్థ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికులు మైదం స్వరూప, కంచర్ల ప్రభావతినీ శాలువ కప్పి ఘనంగా సన్మానించినారు. వీరు సూర్యుడు ఉదయించక ముందే వారి వారి పనులలో నిమగ్నమై మనం మన పనులకు బయలుదేరే లోపే వీధులు శుభ్రంగా చేస్తూ, డ్రైనేజీలను శుభ్రం చేస్తూ వీధులను శుభ్రంగా ఈ కార్మికులు చేస్తుంటారు. వారు వివిధ రకాల దుర్వాసనతో ఉన్నటువంటి ఎన్నో గుడ్డలను, సంచులను, వివిధ రకాలైన చెత్తను, సేకరిస్తూ మనకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా చేస్తారు. వారి శ్రమను గుర్తించి వారిని ఉచిత రీతిగా సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్, శ్యాంసుందర్, రాజేష్, సరళ, రాజేశ్వరరావు, వీధి ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం

**కేసముద్రం, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు కేసముద్రం పట్టణ కార్యదర్శి బండి రాజు అధ్యక్షతన ఈనెల 16న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గ్రామీణ బంద్ పోస్టర్ ఆవిష్కరణ స్థానిక మార్కెట్ యార్డులో జరిగింది ఈ కార్యక్రమానికి మిట్ట గడపల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ శ్రామిక ప్రజలపై స్వదేశీ, విదేశీ బడా పెట్టుబడిదారులు, ఫాసిస్టు శక్తుల దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దుచేయాలని కనీస వేతనం రూ. 26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని విద్య, వైద్య ప్రభుత్వరంగ పరిశ్రమల ప్రైవేటీకరణను నిలిపివేయాలని 8 గంటల పని దినం పరిరక్షణ - పాత పెన్షన్ విధానం పునరుద్ధరణకై కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని మత విద్వేష రాజకీయాలను ప్రతిఘటించాలని హమాలీ కూలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16న జరుగు దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు బట్టు నాగేశ్వరరావు, బండి రాజు, సిట్ల సంజీవ, గుండెల సురేష్,యాకయ్య, కాసు సూరయ్య , పేర్నాకి శ్రీను, జాటోత్ మంజుల ,శోభ, విజయ, హేమి, రజిత, రుక్కమ్మ, అందేనీల నీల, సుమతి, సోనా, కమల, తార, రాధిక, ప్రమీల, సరూప, , లలిత, పార్వతి, రంగమ్మ, వసంత, కవిత, చిట్టి తదితరులు పాల్గొన్నారు.



# ఆరోపణలు కాదు.. నిరూపణలు చేయాలి..

- చైర్మన్ తన బినామీలకు భూములు కట్టబెట్టారు
- ఇప్పటికైనా తన తప్పును తెలుసుకోవాలి
- అవిశ్వాసానికి మద్దతు తెలిపినందుకే నాపై దౌర్జన్యం

కౌన్సలర్ రావికంటి రాజు



**జమ్మికుంట, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
బాధ్యతగల పదవిలో ఉండి గౌరవాన్ని పెంచుకునే ప్రయత్నం చేయకుండా తోటి కౌన్సిలర్ల ని ఇబ్బందికి గురి చేస్తూ వ్యక్తిగత దూషణకు దిగాడని జమ్మికుంట మున్సిపాలిటీ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య ఆరోపించారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని రావికంటి రాజు కౌన్సిలర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొనగంటి మల్లయ్య మాట్లాడుతూ ఓ ప్రయివేట్ ఫంక్షన్ కు హాజరై బయటికి వస్తున్న తరుణంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు కౌన్సిలర్ రాజకుమార్ పట్ల చేసిన దాడిని మేము ఖండిస్తున్నాం అని అన్నారు. ఒక బాధ్యతగల పదవిలో ఉన్నప్పుడు గౌరవాన్ని పెంచుకునే ప్రయత్నం చేయాలని,4 సంవత్సరలు చేసిన అవినీతి బయటికి వస్తుందని భయపడి ఇలా వ్యక్తిగత దూషణలకు, గొడవకు దిగడం చేతగాని తనమని అన్నారు. ఛైర్మన్ గా బిఆరెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సిబ్బందికి,కౌన్సిలర్ల కు సరైన గౌరవం ఇవ్వలేదని ఉంటది పోకట పోతూ సొంత నిర్ణయాలు తీసుకుంటూ ఇష్టారాజ్యంగా బిల్లులు పెడుతూ వ్యవహరించాడని అన్నారు. చైర్మన్ తను చేసిన తప్పులు సరిదిద్దుకోవాలి తప్ప అది కాకుండా గతంలో పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని మనసులో పెట్టుకొని ఇక్కడ పడితే అక్కడ ఎవరిని పడితే వారిని దూషించడం పద్ధతి కాదని చేసిన తప్పుని సరిదిద్దుకోవాలని సూచించారు.. చైర్మన్ పై అవిశ్వాసం ఏర్పాటు చేశామని మనసులో పెట్టుకొని ఆధారాలు లేని ఎన్నో ఆరోపణలు చేస్తూ కౌన్సిలర్లని ఇబ్బందికి గురి చేస్తున్నారని, దమ్ముంటే ఆరోపణలు కాకుండా నిరూపణ చేయాలని మండిపడ్డారు.. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉందని తనని అడిగే వారు ఎవరూ లేరని చైర్మన్ ఏక చక్రదిపత్యం వహించి కౌన్సిలర్ లను అనేక ఇబ్బందులకు గురిచేశారని అన్నారు.. అంతేకాకుండా నిరుపేదలకు చెందాల్సిన భూమిని అవినీతికి పాల్పడి సర్వే నంబర్ 629 ప్రభుత్వ భూమి ని కూడా 59 జీవో కింద ఛైర్మెన్ తన అనుచరులకు బినామీలకుభూములను కట్టబెట్టారని ఆరోపించారు. మున్సిపల్ లో జరిగిన అవినీతిపై తప్పకుండా ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. అనంతరం జమ్మికుంట కౌన్సిలర్ రావికంటి రాజు మాట్లాడుతూ సోమవారం రాత్రి 10 గంటల సమయంలో మా సోదరుని కుమారుని వివాహనికి హాజరై బయటికి వస్తున్న తరుణంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు తన పట్ల అసభ్యకరంగా పురుష పదజాలంతో మాట్లాడుతూ బ్రోకర్ కార్యకలాపాలకు పాల్పడ్డావని తిట్టారని ఆరోపించారు... చైర్మన్ పదవి పై అవిశ్వాస కార్యక్రమ సమయంలో తమకు సహకరించలేదని అసహనంతో నాతో గొడవకు దిగాడు అని, కౌన్సిలర్ అని కూడా చూడకుండా దుర్భశలాడాడని అన్నారు. అంతేకాక తనని ఎంతో ఆవేశంతో కొట్టడానికి ప్రయత్నం చేశాడని వెంటనే జమ్మికుంట పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు..30 మంది కౌన్సిలర్లు భిక్షం వేస్తే చైర్మన్ అయ్యావు అని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చైర్మన్ గా ఉన్నానని అహంకారంతో కౌన్సిలర్ల స్వేచ్చను హరింప చేసి, సొంత నిర్ణయాలతో కౌన్సలర్ లను ఎన్ని ఇబ్బందులకు గురిచేసినప్పటికీ చైర్మన్ కు సహకరించామని అన్నారు.. ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన లొంగకుండా నమ్మిన సిద్ధాంతం కోసం నిజాయితీగా పనిచేశామని అన్నారు.. గౌరవప్రదమైన చైర్మన్ పదవిలో ఉండి గౌరవాన్ని కాపాడుకోవాలి తప్ప ఇలాంటి సంఘటనలు పునరావృతం చేసినట్లయితే నడిరోడ్డుపై సమాధానం చెబుతామని, చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.. అనంతరం వైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కొండ్ల పాపయ్య మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ రావి కంటి రాజు ఒక వైశ్య కుటుంబానికి చెందిన వ్యక్తి అని భయభ్రాంతులకు గురి చేస్తూ, దౌర్జన్యనికి, దాడులకు పాల్పడినట్లయితే క్షమించేది లేదని ఇలాగే కొనసాగినట్లయితే వైశ్య సభ్యులందరు ఏకమై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన 15 మంది కౌన్సిలర్లు ఆర్యవైశ్య సంఘం మాజీ మండలాధ్యక్షుడు కొండ్ల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుని ఆత్మహత్య



**వెల్గటూర్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెంది ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని తాళ్ళ కొత్తపేట గ్రామంలో చోటు చేసుకుంది.ఎస్ఐ ఉమా సాగర్ తెలిపిన వివరాల ప్రకారం... తాళ్ళ కొత్తపేట గ్రామానికి చెందిన ఎల్కటూరి లక్ష్మి నారాయణ(35) అనే యువకుడు కుటుంబ పోషణ బారమై ఆర్థిక ఇబ్బందులు తాళలేక సోమవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని చనిపోయాడు.మృతుని భార్య సౌందర్య ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.మృతుడికి 12,6 సంవత్సరాల వయసు గల ఇద్దరు కుమారులు ఉన్నారు.

## సంత్ గాడ్గే బాబా జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- రజక సంఘం నేతలు పిలుపు



**కరీంనగర్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
ఈనెల 23న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగే సంత్ గాడ్గే బాబా 149వ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మన రజక సంఘం, జాతీయ కోఆర్డినేటర్, కొల్లూరు మల్లేష్ కుమార్, మన రజక సంఘం నేతలు పూసాల శ్రీకాంత్, కొత్తకొండ శ్రీనివాస్, పంతంగి రవి, జంగలపల్లి శంకర్, పోతుగంటి శంకర్, వెధిర వెంకటేష్ తదితరులు పిలుపునిచ్చారు. మంగళవారం రోజున కరీంనగర్ లో ప్రెస్ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 23న రవీందర్ భారతిలో పెద్ద ఎత్తున సంత్ గాడ్గే బాబా జయంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు.సంత్ గాడ్గే బాబా, మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, స్ఫూర్తితో అనేక కార్యక్రమాలు చేపట్టారని సావిత్రిబాయి పూలే, జ్యోతిబాపూలే, వారు అందించిన సేవల కన్న మిన్నంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ఎంతోమంది కి స్ఫూర్తి గా నిర్చాలని అన్నారు.భారతదేశంలో మొట్టమొదటి సారిగా స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారని అన్నారు.ఈనెల 23న రజక కుల బంధువులతో పాటు,బీసీ సంఘం నేతలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## గడ్డం సతీష్ ను పరమర్శించిన బోయినపల్లి వినోద్ కుమార్



**కరీంనగర్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన నమస్తే తెలంగాణ రిపోర్టర్ గడ్డం సతీష్ ఇటీవల గాయపడగా కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ మంగళవారం రాత్రి పరామర్శించారు. ఆయన వెంట గవ్వ వంశీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అహ్లాదకరమైన వాతావరణం కొరకే మినీ పార్క్

- మినీ పార్క్ నిర్మాణానికి కార్యదర్శుల చొరవ అభినందనీయం
- మండల పరిషత్ కార్యాలయంలో పార్కు ప్రారంభించిన ఎంపీడీవో



**జమ్మికుంట, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నూతనంగా నిర్మించిన మినీ పార్కును ఎంపీడీవో కల్పన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో కల్పించడం కొరకు మా మండలంలోని పంచాయతీ కార్యదర్శులు అందరూ తమ సొంత నిధులతో మినీ పార్కు నిర్మాణం చేపట్టి కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆమె అన్నారు. పని ఒత్తిడి ఉన్నప్పటికీ కార్యాలయ ఆవరణంలో మినీ పార్క్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో 20 మంది కార్యదర్శులు సుమారు లక్ష రూపాయలు వెచ్చించి తమ సొంత డబ్బులతో నిర్మాణం చేశారని వారి కృషిని అభినందించాలని ఆమె అన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు పిల్లలకు పార్కులో కాసేపు కూర్చుంటే మనసు ప్రశాంతంగా ఉంటుందని ఎంపీడీవో కల్పన సూచన మేరకు కార్యదర్శులు అందరూ పార్క్ నిర్మాణానికి ముందుకు రావడం జరిగిందని పంచాయతీ కార్యదర్శులు తెలిపారు.

**ఎంపీడీవో కల్పన సేవలు మర్చిపోలేనివి**

బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో కల్పన సేవలు మర్చిపోలేని వారు అందించిన సహాయ సహకారాలు ఎప్పటికీ గుర్తు ఉంటాయని వారు ఎక్కడికి వెళ్లినా అక్కడ ఇంతకన్నా ఎక్కువ సేవలు అందిస్తూ అక్కడి ప్రజల మందనలు ఉన్నతాధికారుల ప్రశంసలు పొందాలని సిబ్బంది ఆమె ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అంధుల పాఠశాలలో దుస్తులు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ



**కరీంనగర్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అందుల పాఠశాలలో దుస్తులు బదిరుల పాఠశాలలో పరీక్ష ప్యాడ్స్ జామెంట్రీ బాక్సులు పంపిణీ ఈరోజు కరీంనగర్లోని అందుల పాఠశాలలో విద్యార్థులు వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల్లో ప్రోగ్రాంలో పాల్గొనే వారికి దుస్తులు , స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది తదుపరి బదిరుల 10వ తరగతి విద్యార్థులకు జామెంట్రీ బాక్స్ అండ్ ఎక్సమ్ ప్యాడ్స్ ఇవ్వడం జరిగింది పాఠశాలలో ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు శివ జ్యోతి మాట్లాడుతూ, గత 3 సంవత్సరాల నుండి అందుల పాఠశాలలోని విద్యార్థులకు వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల్లో ప్రోగ్రాంలో పాల్గొనే విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ అవకాశంలో కనిపించినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు శివ జ్యోతి, భరోసా సభ్యులు తాటి పెల్లి సతీష్ బాబు, దొంతుల స్వాతి రామకృష్ణ, అందుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్మదా మేడం బదిరుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి మేడం ఉపాధ్యాయులు రమేష్ సార్, భాస్కర్ సార్, పద్యాలు సరళ మేడం, విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ట్రాన్స్‌జెండర్ గాజుల హరిత

- మృతుడి కుటుంబానికి 5 వేల ఆర్థిక సహాయం



**జమ్మికుంట, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన దుకిరే రాజు ఇటీవల వ్యవసాయ కూలి పనుల నిమిత్తం పనికి వెళ్లగా ఫిట్స్ వచ్చి పొలంలోని మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న మండలంలోని ఘన్ముక్ల గ్రామానికి చెందిన ట్రాన్స్ జెండర్ గాజుల హరిత మృతుని కుటుంబాన్ని మంగళ వారం తమ ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి , కుటుంబ స్థితిగతులను తెలుసుకొని ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్ హరిత మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన రాజు కూలి పని చేసి ముగించుకొని వద్దామనుకున్న సమయంలో శుభ్రం చేస్తుండగా దురదృష్టవశాత్తు మరణించడం నన్ను కలిసి వేసిన బాధను వ్యక్తం చేశారు ఇలాంటి నిరుపేదల కుటుంబాలకు అండగా నిలవాల్సిన రాజకీయ నాయకులు ప్రజలు అండగా నిలువకపోవడం బాధాకరమైన ఆవర్తన వ్యక్తం చేశారు మీ కుటుంబాన్ని ఆర్థికంగా, డబుల్ బెడ్ రూమ్, పిల్లలను నాణ్యమైన విద్యపై గురుకులాలను చేర్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో కూడా మృతుని కుటుంబ సభ్యులకు తన సహాయ సహకారాలు అందజేస్తారని సామాజిక బాధ్యత అనేక సేవా కార్యక్రమాలు చేశానని గాజుల హరిత తెలిపారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్నట్లు కనిపించనీ దేవుళ్లను పూజించడం కంటే ఆపదలో ఉన్న వారిని ఆదుకొని పుణ్యం చేసుకోవాలని కోరారు.

## అల్ఫోర్స్‌కు ఐఐటి, జెఈఈ మెయిన్స్‌లో జాతీయస్థాయి ర్యాంకుల పంట

- మొదటి విడత పరీక్ష ఫలితాలలో అల్ఫోర్స్‌కు పర్సంటైల్ పంట



**కరీంనగర్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
ఐఐటి జెఈఈ మెయిన్స్ 2024 మొదటి విడత పరీక్ష ఫలితాలు ఈ రోజు విడుదల చేయబడ్డాయి. ఈ ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత ప్రతిభతో జాతీయస్థాయిలో అత్యద్భుత పర్సంటైల్ సాధించారు. బి.అదిత్యారావు 99.85 పర్సంటైల్తో అగ్రస్థానంలో నిలువగా జి.శ్రీహాస్ 99.74, సుబోద్ చౌధరి 99.59, యమ్. శ్రీరామ్ 99.42, ప్రణీత్ 99.20, నిఖేశ్ చోప్రా 99.08. ఏ. శివవరుణ్ 99.05, అనూహ్య 98.99, పి .రఘువీర రెడ్డి ,98.96,%వా% సత్యం అమూల్య , 98.95, విశాల్ రెడ్డి 98.94, షఫీక్ 98.94, శివశంకరవరప్రసాద్ 98.91, శ్రీనిధి 98.83, యమ్.ప్రహర్ష 98.83, పునీత మనోహర్ 98.83, %ఘుజఅ% చంద్ర 98.42, ఎ కార్తీక్ 98.19 సాధించారు. అనేక మంది విద్యార్థులు 90 అ పై పర్సంటైల్ సాధించడం విశేషం. రెండవ విడత ఫలితాలలో కూడ మా అల్ఫోర్స్ విద్యార్థులు అఖండ విజయం సాధిస్తారు. పటిష్ట ప్రణాళికతో విద్యాభోధన, పర్యవేక్షణ విద్యార్థుల నిరంతర కృషి వల్ల ఇంతటి ఘనవిజయం సాధించడం జరిగింది. రాబోయే ఐఐటీ , నీట్ ఎంసెట్ లో కూడ మా అల్ఫోర్స్ చిన్నారులు అధ్భుత ర్యాంకులు సాధిస్తారని నేను విశ్వసిస్తున్నాను. ఐఐటి జెఈఈ మెయిన్స్ ఫలితాలలో అద్భుత పర్సంటైల్ సాధించిన మా అల్ఫోర్స్ ఆణిముత్యాలను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తూన్నాను.ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ చేయుచున్నాను. పై విషయమును మీ ప్రతిక ద్వారా ప్రజల దృష్టికి తీసుకువెళ్ళగలరు కోరారు.

# జమ్మికుంట అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నాను..


- ఇచ్చిన డబ్బులు అడిగితే తప్పుడు ఆరోపణలు.
- కవ్వింపు చర్యలకు పాల్పడింది కౌన్సిలర్ రావికంటి రాజు
- హత్యా రాజకీయాల చరిత్ర పొనగంటి మల్లయ్యది
- వైశ్యులు ఓట్లేస్తేనే కౌన్సిలర్‌గా గెలిచా..
- తప్పుడు ఆరోపణలు చేస్తే తాటతీస్తా..
- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు



**జమ్మికుంట, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
జిల్లాలోని జమ్మికుంట మున్సిపాలిటీ నెంబర్ వన్ స్థానంలో ఉంచాలనే సంకల్పంతో మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తున్నానని మచ్చలేని నాయకుడిగా తన రాజకీయ జీవితం ఉందని అనవసరంగా కావాలని తనపై ఆరోపణలు చేస్తూ బురద చల్లే ప్రయత్నం చేస్తే తాటతీస్తానని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు అన్నారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ రావికంటి రాజు తన దగ్గర ఐదు లక్షల రూపాయలు తీసుకొని ఆ డబ్బులు అడిగితే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ అండదండలతో బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నాడని ఆయన అన్నారు. తనపై అవిశ్వాస తీర్మానానికి తెరలేపి అవిశ్వాసం వీగిపోవడంతో ఏం చేయాలో తెలియక తాను దూషించానని దాడులకు ప్రయత్నం చేశానని అనవసరమైన ఆరోపణలు చేస్తూ తనపై తప్పుడు ఫిర్యాదు చేశాడని దీనిని ఖండిస్తున్నానని ఆయన అన్నారు. ప్రజలు తమకు న్యాయం చేస్తారని ఉద్దేశంతో ఓట్లు వేసి గెలిపించాలని డబ్బులకు ఆశపడి కొంతమంది ఏకమై మున్సిపల్ పాలకవర్గాన్ని విచ్చిన్నం చేయాలని చూసినా అది కుదరకపోవడంతో అవమాన భారంతో తనపై అనవసరమైన ఆరోపణలు చేస్తూ పట్టణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని చైర్మన్ మండిపడ్డారు. రావికంటి రాజకుమార్ సోమవారం రాత్రి ఒక ప్రైవేట్ ఫంక్షన్ లో కావాలని తనపై కపింపు చర్యలు చేయగా పద్ధతి మార్చుకోవాలని అనవసరంగా తన జోలికి రావద్దని నాకు రావలసిన ఐదు లక్షల రూపాయలు వెంటనే చెల్లించాలని చెప్పగా నీ అంత చూస్తానని నన్ను బెదిరించి నాపై దాడి చేయడానికి నా ఇంటి చుట్టూ ఎక్కి నిర్వహించినట్లు నా దగ్గర ఆధారాలు ఉన్నాయని ఆయన అన్నారు. తాను పొన్నగంటి మల్లయ్య క్యాంపులో ఉండి కూడా మీకు మద్దతు తెలుపుతాను ఐదు లక్షల రూపాయలు మా ఇంటి వద్ద ఇవ్వాలని చెప్పగా తాను ఐదు లక్షల రూపాయలు రాజకుమార్ నివాసంలో అతని భార్యకు అందజేశానని అందుకు ఆధారాలు తన వద్ద ఉన్నాయని ఆయన చెప్పారు. ఇచ్చిన డబ్బులు అడిగినందుకు రాజకుమార్ తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని దీనికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు పొనగంటి మల్లయ్య వత్తాసు పలకడం సిగ్గుచేటని ఆయన అన్నారు. భూకబ్జాలు హత్యా రాజకీయాలు చేయడంలో పొన్నగంటి మల్లయ్యను మించిన వ్యక్తి మరొకరు లేరని అవి పట్టణ ప్రజల అందరికీ తెలుసని ఏ పార్టీలో సక్రమంగా నిలబడని పొన్నగంటి మల్లయ్య తన కేసులు అక్రమాలు బయటికి రాకుండా ఉండటం కోసమే పార్టీలు మారతారని చైర్మన్ ఎద్దేవా చేశారు. ఇంకొకసారి తనపై ఇలాంటి ఆరోపణలు చేస్తే తాట తీస్తానని ఆయన సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దెయ్యాల శ్రీనివాస్ పాతకాల రమేష్ జుగురు సదానందం గాజుల భాస్కర్ శ్రీపతి నరేష్ బచ్చు మాధవి శివశంకర్ దిలీప్ భోగం వెంకటేష్ జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పోనగంటి సంపత్ యూత్ నాయకులు జానీ మంద రాజేష్ ములుగురి మొగులయ్య పర్లపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఏసీపీగా శ్రీనివాస్

**జమ్మికుంట, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**



హుజురాబాద్ ఏసిపి గా శ్రీనివాస్ జి బదిలీపై వచ్చారు గతంలో ఇక్కడ ఏసీపిగా పనిచేసిన జీవన్ రెడ్డి డిఐజి కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. శ్రీనివాస్ జి గతంలో ఎల్కతుర్తి జమ్మికుంట పోలీస్ స్టేషన్లో సీఐగా విధులు నిర్వహించారు. హుజురాబాద్ డివిజన్ పై అతనికి పూర్తిగా అవగాహన కలిగి ఉండడం గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవంతో శాంతిభద్రతల విషయం పై అవగాహన కలిగి ఉంటుంది. రెండు రోజుల్లో ఏసీపీగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.

పెద్దలను ఎదిరించి.. ఒక్కటిగా నిలిచి! విజయపథంలో దూసుకుపోతూ... ఆదర్శంగా నిలిచిన జంటలు

నేడు ప్రేమికుల దినోత్సవం

# మా ప్రేమ నవపారిజాతం!





సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్ )

**ప్రేమ.. లవ్ .. ఇష్క్.. కాదల్.. మొహబత్.. భాష ఏదైనా భావం ఒక్కటే. అదే రెండు హృదయాలను కలిపే అద్భుత మంత్రం. దీనికి జాతి, మతం, దేశం, ప్రాంతంతో సంబంధం లేదు. ఇష్టపడే రెండు మనసులను కలుపుతుంది. ఒకరికొకరు తోడూనీడగా ఉండేలా చేస్తుంది. ప్రేమికులకూ ఓ రోజుంది. అదే వాలెంటైన్స్ డే. ఈ వేడుకను కొన్నేళ్లుగా మన దేశంలోనూ ఘనంగా జరుపుకుం టున్నారు. ఏటా ఫిబ్రవరి 14న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ప్రేమికుల దినోత్స వం నాడు ఒకరికొకరు సందేశాలు పంపుకోవడం, కాను కలు ఇచ్చుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా 'నినాదం' అందిస్తున్న ప్రత్యేక కథనం....**

మనస్ఫూర్తిగా ఒకరిని ప్రేమించడం మొదలుపెడితే చివరి శ్వాస వదిలే వరకు ఆ ప్రేమ అలాగే ఉంటుంది. మరణం మనిషికి మాత్రమే ప్రేమకు కాదు. నిజమైన ప్రేమ అన్నీ ఇస్తుంది. తిరిగి ఇవ్వమని అడగదు. బాధలను సహిస్తుంది. కానీ బాధపెట్టదు. అంత గొప్పతనం రెండు అక్షరాల ప్రేమకుంది. లవ్... ప్రేమ.... ఇష్క్.... కాదల్...ప్యార్ మొహబ్బత్ భాష ఏదైనా భావం ఒక్కటే అదే రెండక్షరాల ప్రేమ.... కులం... మతం.... వర్ణం.... ఇదేదీ ప్రేమకు అర్హత కాదు. రెండు మనసుల గుండె చప్పుడే ప్రేమ. ప్రేమ కోసం తాజ్ మహల్ కట్టించాడు ఓ అమరప్రే మికుడు.... ఇలా చెప్పుకుంటూ పోతే ప్రేమ కోసం ఎందరో ఎన్నో త్యాగాలు చేశారు.. ప్రేమను సాధించుకున్నారు. అయితే ఇటీవల కాలంలో ప్రేమ పేరుతో యువత పెడదో వపడుతోంది. సినిమాల ప్రభావం కారణంగా టీనేజీలో ఉన్న యువతపై చూపిస్తోంది. 10వ తరగతి నుంచే ప్రేమనే ఆకర్షణకు గురవుతున్నారు. అయితే ఏదీ ప్రేమో.... ఏది ఆకర్షణో తెలియక ప్రేమ పేరుతో ఉన్మాదుల్లా మారుతున్నారు. కొంతమంది ప్రేమించి పెళ్లి చేసుకున్నప్పటికీ రెండేళ్ళు తిరగక ముందే ఆ ప్రేమ పెళ్లి పెటాకులుగా మారుతోంది.

**వాలెంటైన్స్ డే ప్రత్యేకత ....**

క్రీస్తు పూర్వం 270లో రోమ్ దేశంలో జీవించిన వాలెం టైన్ అనే వ్యక్తి యువతకు ప్రేమ సందేశాలు ఇవ్వడం, ప్రేమ వివా హాలను ప్రోత్సహించేవాడు. దీంతో యువతలో వాలెంటైన్ పట్ల క్రేజ్ పెరిగిపోయింది. అదే సమయంలో రోమ్ ను పాలిస్తున్న చక్రవర్తి క్లాడియస్ కుమా రైతోపాటు పలువురు వాలెంటైన్ అభిమానులుగా మారడంతో చక్రవర్తికి భయం పట్టుకుంది. దీంతో యువతకు ప్రేమ సందేశాలిచ్చి తప్పుడు దోవ పట్టిస్తున్నాడనే నెపంతో వాలెంటైను మరణశిక్ష విధించి ఫిబ్రవరి 14న ఉరి తీయించాడు. ఈ ఘటన జరిగిన రెండు దశాబ్దాల తర్వాత అప్పటి పోప్ గెలాసియన్స్ వాలెంటైన్ మరణించిన రోజును ప్రేమికుల రోజుగా ప్రకటిం చారు. నాటినుంచి ఖండాంతరాలను దాటుకుని ప్రపంచ వ్యాప్తంగా ప్రేమికుల పండుగగా విస్తరించింది. మన దేశంలో 30 ఏళ్లుగా ప్రేమికుల దినోత్సవం జరుపుకునే వారి సంఖ్య పెరుగుతూ వస్తోంది. ఇంగ్లీష్ ప్రధాన భాషగా చలామ ణిలో ఉన్న అన్ని దేశాల్లో ప్రేమికుల దినోత్సవానికి సెలవు ఇస్తున్నారు.

**డ్రెసూకు ఓ కోడ్ ఉంది...**

ప్రేమికుల రోజున ధరించే డ్రెస్ కూడా ఒక సందేశాన్ని ఇస్తుంది. ఆ సందేశాన్ని పసిగట్టేలా రంగులకూ కొన్ని అర్థాలు ఏర్పాటు చేసుకున్నారు.

పింక్: గోయింగ్ టూ ప్రపోజ్
బ్లూ: వెల్కమ్ ఫర్ అప్లికేషన్స్
ఆరెంజ్: ఆల్రెడి ఇన్ లవ్
బ్లూ బ్లాక్: నాట్ ఇంట్రెస్ట్
ఎల్లో: లవ్ ఫెయిల్యూర్
బ్లూ గ్రీన్: లవ్ యాక్సెప్టెడ్
బ్లూ వైట్: డబుల్ సైడ్

**ప్రేమకున్న శక్తే వేరు....**

ప్రేమపై కవిత రాయని కవి లేదు. వేల భాషల్లో ప్రేమపై వచ్చినన్ని పాటలు, సాహిత్యం మరెక్కడా కనిపించవు. ' దేవదాసు-పార్వతీ'... లైలా-మజ్నూ... సలీం అనార్కలీ.. నుంచి నేటి ప్రేమికుల వరకు ఒక్కొక్కరిదీ ఒక్కో చరిత్ర. కొందరు పెద్దలను ఎదిరించారు.. మరికొందరు పెద్దలను ఒప్పించి ఒక్కటయ్యారు. ఇంకొందరు ఏమీ చేయలేక అసువులుబాసి అమరులయ్యారు.

**పెద్దల మనస్సులు గెలిచారు...**

ప్రేమ ఎందుకు.. ఎప్పుడు.. ఎలా పుడుతుందో ఎవరికీ తెలియదు. చూపులతో చేరువై మనస్సులతో ఒక్కటైన ప్రేమికులు తమ అనురాగాన్ని వివాహ బంధం వరకు తీసుకెళ్లేందుకు చాలా కష్టాల్ని ఎదుర్కోవాలి. వాటన్నింటినీ దాటి సమాజంలో గౌరవంగా బతుకుతున్న తమ తల్లిదండ్రులకు తలవంపులు తేకుండా వారిని ఆదర్శంగా నిలుస్తున్న దంపతులు ఒప్పించి ప్రేమ పెళ్లి చేసుకొంటున్నారు నిజమైన ప్రేమి కులు. తన జీవిత భాగస్వామి తోడ్పాటుతో మంచి ఉద్యోగాలు సాధిస్తూ, సొంత వ్యాపారాలు చేసు కొంటూ జీవితంలో స్థిరపడుతున్నారు. అలా పెద్దలను ఒప్పించి ప్రేమ వివాహాలు చేసుకొని ఆర్థికంగా నిలదొ క్కుకొని సంసార సాగరంలో సాఫీగా సాగుతున్నాయి

## తొలిచూపులోనే...

శ్రీకాంత్, సభిత



తొలి చూపులోనే ఇష్టపడ్డా. కొద్ది రోజుల పాటు ఆ అమ్మాయిని ఫాలో అయ్యాను. ఇష్టా ఇష్టాలు, అభిరుచులు తెలుసుకున్నా. లవ్ ప్రపోజ్ చేశా. చదువు పూర్తయిన తరువాత పెళ్లి చేసుకున్నాం. ఇప్పుడు మాకు ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. ఒకరినొకరు అర్థం చేసుకుంటూ సంతోషంగా జీవిస్తున్నాము.

## అర్థం చేసుకుంటే ప్రేమమయమే...

విజయ్, వైష్ణవి

ప్రేమ వివాహాలను ఇప్పటికీ కొందరు పెద్ద భూతంగా చూస్తున్నారు. కొందరు ప్రేమికుల అవగాహన లోపం వల్ల ఇలాంటి పెళ్లిళ్లు విఫలమవుతుండడమే ఇందుకు కారణం కావొచ్చు. ప్రేమికులిద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకుని ముందడుగు వేస్తే ఆ జీవితంలో ఎలాంటి ఒడిదుడుకులు ఉండవు.



---

నినాదం మార్కెట్

## గోల్డ్ కంటే గోల్డ్ బాండ్లు బెటరా?

**-సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్ నోటిఫికేషన్ విడుదల**



భౌతిక బంగారంతో పోలిస్తే సావరిన్ గోల్డ్ బాండ్స్ కొనుగోలులో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. బంగారం కొనుగోలులో సాధారణంగా వర్తించే మేకింగ్, జీఎస్టీ వంటి అదనపు ఛార్జీలు గోల్డ్‌బాండ్ల విషయంలో ఉండవన్నది గమనించాలి. చోరీ భయం అసలే ఉండదు కాబట్టి బంగారంలో పెట్టుబడి పెట్టేవారు గోల్డ్ బాండ్లను పరిశీలించొచ్చు. గోల్డ్ సావరిన్ బాండ్లు కొనుగోలు చేసేవారు ఒక గ్రామ్ - ఒక యూనిట్ కింద కొనుగోలు చేయాలి. ఒక ఆర్థిక సంవత్సరంలో వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు అత్యధికంగా నాలుగు కిలోలు, ట్రస్టులు 20 కిలోల వరకూ కొనుగోలు చేయొచ్చు. ఈ బాండ్ గడువు ఎనిమిదేళ్లు ఉంటుంది. ఐదేళ్ల తర్వాత అవసరమనుకుంటే బాండ్ల కొనుగోలుదారులు తప్పుకోవచ్చు. ఫిజికల్ గోల్డ్ కొనుగోలుకు అమలులో ఉన్న 'కేవైసీ' నిబంధనలే బాండ్ల కొనుగోలుకు కూడా వర్తిస్తాయి. భారత ప్రభుత్వం సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్ 2023-24 సిరీస్- 4.. ఫిబ్రవరి 12 నుంచి 16 వరకు కొనసాగనుంది. ఈ బాండ్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆర్‌బీఐ బాండ్లు జారీ చేస్తుంది. ఆర్‌బీఐ ఇష్యూ చేసిన ధర యూనిట్‌కు 6,213 రూపాయలుగా ఉంది. కమర్షియల్ బ్యాంకుల్లో ఈ సావరిన్ బాండ్లను కొనుగోలు చేయొచ్చు. వీటితో పాటు స్టాక్ హెూల్డింగ్ కార్పొరేషన్, క్లియర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, పోస్టాఫీసులు, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కొనుగోలు చేయొచ్చు.



---


నిన్న ఫ్రాన్స్.. నేడు శ్రీలంక, మారిషస్..

## వేగంగా విస్తరిస్తోన్న భారత్ యూపీఐ సేవలు

యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్(యూపీఐ) సేవలలో మన దేశం అగ్రగామిగా నిలుస్తోంది. దేశ వ్యాప్తంగా విస్తృతంగా వినియోగంలో ఉన్న ఈ డిజిటల్ పేమెంట్ విధానం ఇప్పుడు దేశం దాటి విదేశాలలో కూడా అమలవుతోంది. ఇప్పటికే ఫ్రాన్స్ దేశంలో యూపీఐ సేవలకు గ్రీన్ సిగ్నల్ లభించింది. దీంతో భారతీయ పర్యాటకులు యూపీఐని వినియోగించి ఆన్ లైన్ లో టికెట్లు కొనుగోలు చేయొచ్చు. ఇప్పుడు మరో అడుగు ముందుకేస్తూ.. శ్రీలంక, మారిషస్ దేశాల్లో కూడా యూపీఐ అందుబాటులోకి వచ్చింది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ(ఎంఈఏ) కీలక ప్రకటన చేసింది. ఫిబ్రవరి 12న శ్రీలంక, మారిషస్‌లలో యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) సేవలను ప్రారంభించినట్లు తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే, మారిషస్ ప్రధాని ప్రవింద్ జుగ్‌నాథ్‌లు దీనిని శ్రీకారం చుట్టినట్లు చెప్పింది. అలాగే, రూపే కార్డ్ సేవలు కూడా మారిషస్‌లో ప్రారంభమవుతున్నాయి.

**తిరుగులేని ఆధిపత్యం..**

ఫిన్‌టెక్ ఇన్నోవేషన్, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భారతదేశం అగ్రగామిగా నిలిచిందని, భాగస్వామ్య దేశాలతో దేశ అభివృద్ధి అనుభవాలు, ఆవిష్కరణలను పంచుకోవడంపై ప్రధాని మోదీ బలమైన ప్రాధాన్యతనిచ్చారని ఎంఈఏ తెలిపింది. శ్రీలంక, మారిషస్‌లతో భారతదేశం సంబంధాలను దృష్టిలో పెట్టుకొని దీనిని లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రయోగం వేగవంతమైన, అతుకులు లేని డిజిటల్




లావాదేవీలను అందిస్తుందని.. దేశాల మధ్య డిజిటల్ కనెక్టివిటీని పెంపొందిస్తుందని చెప్పింది. తద్వారా విస్తృత వర్గానికి చెందిన ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**వీరికి ప్రయోజనం..**

శ్రీలంక, మారిషస్‌లకు ప్రయాణించే భారతీయ పౌరులకు అలాగే భారతదేశానికి ప్రయాణించే మారిషస్ పౌరులకు యూపీఐ సెటిల్‌మెంట్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. మారిషస్‌లో రూపే కార్డ్ సేవల పొడిగింపు మారిషస్‌లోని రూపే మెకానిజం ఆధారంగా మారిషస్ బ్యాంకులు కార్డులను జారీ చేయడానికి, భారతదేశం, మారిషస్‌లో రూపే కార్డ్‌ను ఉపయోగించడాన్ని సులభతరం చేస్తుంది.

**ఇప్పటికే ఫ్రాన్స్ లో..**

ఈ నెల ప్రారంభంలో, ఫ్రాన్స్ దేశంలో యూపీఐని పని చేయడానికి అనుమతించింది. భారతీయ పర్యాటకులు యూపీఐని ఉపయోగించి ఆన్‌లైన్‌లో టికెట్‌లను కొనుగోలు చేయడం ద్వారా ఈఫిల్ టవర్‌కి తమ సందర్శనను బుక్ చేసుకోవచ్చు. యూపీఐని ఆమోదించిన మొదటి యూరోపియన్ దేశంగా ఫ్రాన్స్ నిలిచింది. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రాన్స్‌లోని భారత రాయబార కార్యాలయం నిర్వహించిన కార్యక్రమంలో పారిస్‌లో ఈ అధికారిక ప్రకటన చేసింది. ఫ్రాన్స్‌లో యూపీఐ చెల్లింపులను అందించిన మొదటి వ్యాపారిగా ఈఫిల్ టవర్ నిలిచింది. టూరిజం, రిటైల్ స్పేస్‌లోని ఇతర వ్యాపారులకు దీనిని విస్తరింపజేయనున్నట్లు ఎన్పీసీఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ వెల్లడించింది.

## జియోమీ మొట్టమొదటి ఎలక్ట్రిక్ కార్ ఇదే.. టార్గెట్ మాత్రం ఫిక్స్

జియోమీ అంటే అందరికీ గుర్తొచ్చేది స్మార్ట్ ఫోన్లే. రెడ్ మీ బ్రాండ్ నేమ్ తో సూపర్ స్మార్ట్ ఫీచర్లున్న ఫోన్లను అతి తక్కువ ధరకే ఈ చైనా కంపెనీ అందిస్తోంది. ఈ క్రమంలో జియోమీ తన పరిధిని విస్తరించాలని ప్లాన్ చేస్తోంది. కేవలం స్మార్ట్ ఫోన్ల తయారీకే పరిమితం కాకుండా.. ఎలక్ట్రిక్ వాహనాల తయారీని ప్రారంభించింది. అంతేకాక ఓ కొత్త కారును కూడా ఇప్పటికే తయారు చేసి ప్రదర్శించింది. ఇంకో ఆసక్తికర విషయం ఏమిటంటే జియోమీ రానున్న పదేళ్లకు ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. పదేళ్ల కాలంలో ప్రపంచంలోనే టాప్ ఐదు ఎలక్ట్రిక్ కార్ల తయారీదారుల్లో ఒకరిగా ఉండాలన్నదే ధ్యేయంగా తాము పనిచేస్తామని పేర్కొంది. ఈ క్రమంలో జియోమీ ప్రదర్శించిన కారు వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం..

**జియోమీ ఎస్‌యూ7 సెడాన్..**

చైనీస్ స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ జియోమీ గతవారంలో తన మొదటి ఎలక్ట్రిక్ వాహనాన్ని ప్రదర్శించింది. ఎస్‌యూ7 గా పిలుస్తున్న ఈ కారు సెడాన్ లుక్ లో ఉంది. అంతేకాక జియోమీ స్మార్ట్ ఫోన్లలోని ఆపరేటింగ్ సిస్టమ్ తో మంచి కనెక్టివిటీని అందిస్తుందని కంపెనీ ప్రకటించింది. ఇది ప్రపంచంలోని అతి పెద్ద ఆటో మార్కెట్లో లాంచ్ అవుతున్న వేళ కంపెనీల మధ్య ధరల యుద్ధానికి తెరతీసింది. రానున్న పదేళ్లలో తమ కంపెనీ టాప్ 5 ఎలక్ట్రిక్ వాహనాల తయారీదారుల్లో ఒకటిగా ఉండాలన్నది తమ లక్ష్యమని జియోమీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ లీ జున్ తెలిపారు. తమ ఎస్‌యూ7 సెడాన్ కారు పోర్షే, టెస్లా వంటి బ్రాండ్ కార్లతో పోల్చదగిన డ్రీమ్ కారుగా ఆయన అభివర్ణించారు. తమ లక్ష్యం చాలా పెద్దదైనప్పటికీ ఆ దిశగా పక్కా ప్రణాళికతో పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. బీజింగ్‌లో జరిగిన లాంచ్ ఈవెంట్‌లో లీ జున్ మాట్లాడుతూ రాబోయే 15 నుంచి 20 సంవత్సరాలలో కష్టపడి పనిచేయడం ద్వారా తాము ప్రపంచంలోని టాప్ 5 ఆటోమేకర్లలో ఒకరిగా అవుతాం.. చైనాలో మొత్తం ఆటోమొబైల్ పరిశ్రమను పైకి తీసుకురావడానికి కృషి చేస్తామని అని చెప్పారు.

---

## అత్యవసరంగా డబ్బు కావాలా?

**-తక్కువ వడ్డీపై ఇన్ స్టంట్ లోన్ ఇచ్చే బ్యాంకులివే..**

పర్సనల్ లోన్లకు ఇటీవల కాలంలో డిమాండ్ బాగా పెరిగింది. ఎక్కువ మంది వీటిని తీసుకునేందుకు మొగ్గుచూపుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎవరిపైనా ఆధారపడకుండా..ఇన్ స్టంట్ విధానంలో లోన్లు కావాలంటే పర్సనల్ లోన్లే బెస్ట్ ఆప్షన్. అయితే ఈ లోన్లు అధిక వడ్డీ రేటుతో వస్తాయి. ఈ పర్సనల్ లోన్లు తీసుకునే ముందు వడ్డీ రేట్లను తనిఖీ చేయాలి. వివిధ బ్యాంకులతో వడ్డీ రేట్లను సరిపోల్చాలి. ఎందుకంటే ఈ వడ్డీ రేటు ఒక్కో బ్యాంకులో ఒక్కో రకమైన వడ్డీ రేటు ఉంటుంది. పైగా ఈ కొత్త సంవత్సరంలో చాలా బ్యాంకులు తమ వడ్డీ రేట్లను సవరించాయి. ఈ క్రమంలో మీరు పర్సనల్ లోన్ కి వెళ్లే ముందు వివిధ బ్యాంకుల్లో వడ్డీ రేటు ఎంత ఉందో చూసుకోవడం అవసరం. ఈ క్రమంలో మన దేశంలో అతి పెద్ద రుణదాతలైన హెచ్డీఎఫ్సీ, ఐసీఐసీఐ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోటక్ మహీంద్రా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ వంటి బ్యాంకుల్లో వడ్డీ రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం..

**క్రెడిట్ స్కోర్ కీలకం..**

సాధారణంగా రుణదాతలు ఎక్కువ క్రెడిట్ స్కోర్లు ఉన్నవారికి తక్కువ రేట్లను, తక్కువ స్కోర్లు ఉన్నవారికి ఎక్కువ రేట్లను అమలు చేస్తారు. అందుకే పర్సనల్ లోన్లు తీసుకునే వారు తప్పనిసరిగా తమ క్రెడిట్ రిపోర్టును సరిచూసుకోవాలి. ఈ క్రెడిట్ రిపోర్టు మీ ఓవరాల్ ఆర్థిక పరిస్థితిని చూపిస్తుంది. మీకున్న లోన్లు, వాటిని తిరిగి చెల్లిస్తున్న విధానం, ఏమైనా డిఫాల్ట్ అయ్యారా వంటి వివరాలతో పాటు, మీ రాబడి, ఖర్చుల సమగ్ర సమాచారం ఈ క్రెడిట్ రిపోర్టును బట్టి బ్యాంకర్లు అర్థం చేసుకుంటారు. సాధారణంగా క్రెడిట్ స్కోర్ 650 నుంచి 900 మధ్య ఉంటుంది. మీకు సులభంగా పర్సనల్ లోన్లు మంజూరు కావాలంటే మీ క్రెడిట్ స్కోర్ కనీసం 750 నుంచి 850 మధ్య ఉంటే తక్కువ వడ్డీకే ఎక్కువ పర్సనల్ లోన్ మంజూరు అవుతుంది.

**ఈ బ్యాంకుల్లో తక్కువ వడ్డీ రేటు..**

హెచ్డీఎఫ్సీ బ్యాంకు.. ఈ బ్యాంకులో పర్సనల్ లోన్ తీసుకోవాలనుకుంటే ప్రాసెసింగ్ ఫీజు ఉంటుంది. అది రూ. 4,999తో పాటు జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. 3నెలల నుంచి 72 నెలల మధ్య రుణ కాలపరిమితితో సంవత్సరానికి 10.75 శాతం నుంచి 24 శాతం వరకు రేట్లు అందిస్తోంది. ఈ బ్యాంకులో గరిష్ట రుణ మొత్తం రూ. 40 లక్షలు ఉంటుంది.

**పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్బీ) :**

ఈ బ్యాంకులో కార్పొరేట్ ఉద్యోగులకు క్రెడిట్ స్కోర్ల ఆధారంగా 13.75 శాతం నుంచి 17.25 శాతం మధ్య వడ్డీ రేట్లు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు అత్యల్పంగా 12.75 శాతం, రక్షణ సిబ్బందికి 12.40 శాతం మాత్రమే వడ్డీ రేటు ఉంటుంది. కోటక్ మహీంద్రా బ్యాంక్.. దీనిలో 10.99 శాతం వడ్డీ రేటుతో పర్సనల్ లోన్లు ప్రారంభమవుతాయి. రుణం మొత్తంలో 3 శాతం వరకు ప్రాసెసింగ్ ఫీజుతో పాటు పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. ఈ బ్యాంకు రూ. 50,000 నుంచి రూ. 40 లక్షల వరకు రుణాలనుమంజూరు చేస్తుంది.

**ఐసీఐసీఐ బ్యాంక్:** ఈ బ్యాంకులో సంవత్సరానికి 10.65 శాతం నుంచి 16 శాతం మధ్య వడ్డీ రేటు వసూలు చేస్తారు. రుణ మొత్తంలో 2.50 శాతం వరకు ప్రాసెసింగ్ రుసుముతో పాటు ఇతర పన్నులు ఉంటాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ).. ఈ బ్యాంకులో పర్సనల్ లోన్లు 11.15శాతం వడ్డీ రేటుతో ప్రారంభమవుతాయి.

# నష్టపరిహారం ఇచ్చేంతవరకు భూములు ఇచ్చే ప్రసక్తే లేదు

## ముత్తరం మండలంలో రైతుల నిరసన



మంథని ఫిబ్రవరి 13( నినాదం న్యూస్)
జాతీయ రహదారి ఎన్‌హెచ్ 163జి కింద భూములు కొల్పోతున్న ముత్తారం మండల కేంద్రంలోని రైతులు మంగళవారం నిరసనకు దిగారు. ముత్తారం గ్రామ శివారులో గల వ్యవసాయ భూముల రైతులతో ముత్తారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మధ్యాహ్నం ఒంటి గంటకు ఆర్‌డిఓ రైతులతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారని, అనుకున్న సమయం కంటే ఒక గంట ముందు వచ్చి సమాఏశాన్ని ఏర్పాటు చేసి, రైతులతో కాకుండా అక్కడున్న ఇద్దరు ముగ్గురుతోనే సమావేశం నిర్వహించారని తెలిపారు. మిగతా రైతులు ముందు తెలిపిన సమాచారం ప్రకారం రైతులు గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరే సరికి అక్కడ ఉన్న వారితో ఫొటోలు తీసుకొని వెళ్లిపోతుంటే, అప్పుడే చేరుకున్న రైతులు సమావేశం అని తెలిపి, అసలు రైతులకు నష్టపరిహారంపై ఏమీ చెప్పడకుండా వెళ్లిపోతున్నారని నిలదీశారు. దీంతో ఆర్డీఓ తమ చేతుల్లో ఏమీ లేదని, అంతా చట్ట ప్రకారం జరుగుతుందని బదులిచ్చారని, గత సంవత్సరం ఇదే గ్రామ పంచాయతీలో జరిగిన సమావేశంలో ఆర్డీఓ సర్వేలో జరిగిన తప్పుల గురించి రైతుల నుంచి అర్జిలు తీసుకొని వాటిని ఇంత వరకు పరిష్కరించలేదని రైతులు మండిపడ్డారు. ఇప్పటి వరకు పలు మార్లు ఈ విషయంలో అర్జిలు ఇచ్చిన కూడా ఎలాంటి పరిష్కారం చూపకుండా ఇప్పుడు రైతులతో సమావేశమని చెప్పి, అందరూ రైతులు రాక ముందే అక్కడున్న ఒకరిద్దరు రైతులతో ముందుగా సమావేశం ఏర్పాటు చేసి తూతూ మంత్రంగా చేపట్టడం, దీనిపై ప్రశ్నిస్తే కోర్టుకు వెళ్లి తేల్చుకోండని నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు న్యాయంగా నష్టపరిహారం ఇచ్చేంత వరకు భూములు ఇచ్చే ప్రసక్తే లేదని కరాకండిగా చెప్పారు. కార్యక్రమంలో రైతులు పి.సుధాకర్ రెడ్డి, నూనేటి క్రిష్ణ, ఎం.లింగయ్య, ఎ.మధునయ్య, పి.కమల, తాటిపాముల శంకరయ్య, పి.శ్రీను, పి.వరారెడ్డి, ఎస్.రాజమల్లు, పింగిలి ప్రభార్ రెడ్డి, మండల శ్రీనివాస్, మందల సుగుణ, పందుల రాజు తదితరులున్నారు.

## కొదురుపాకలో ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

### -సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):**
కొదురుపాక లో ప్రమాదవశాస్తు జరిగిన అగ్నిప్ర మాదంలో ఇల్లు దగ్ధమైన సంఘటనలో సుమా రు లక్ష రూపాయల నష్టం జరిగినట్టు మాజీ స ర్పంచ్ సాగర్ రావు తెలిపారు. ఈ మేరకు సుల్తా నాబాద్ మండలం కొదురుపాక గ్రామంలో కందు కూరి సుభాష్ నివాస గృహము మంగళవారం ఉదయం సుమారు 11.30 ని,ల సమయంలో పూర్తిగా కాలిపోయింది. ప్రమాద సమాచారం తె లియగానే చుట్టుపక్కల వారు మంటలు ఆర్పి వేశారు. అయిన నివాస గృహము లో బియ్యం, బీరువా, టీవీ, బట్టలు, 20వేల రూపాయలు న గదు వంటింట్లో వస్తువులు పూర్తిగా దగ్ధమై అపా ర నష్టం వాటిల్లింది. ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణ నష్టము జరగ లేదని తెలిపారు. ఈ మేర కు కందుకూరి సుభాష్ వెల్డింగ్ పనులు, భార్య వ్యవసాయ కూలి చేస్తూ కుటుంబాన్ని పోషిస్తు న్నారని, ఈ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచ్ సాగర్ రావు, రా జ గౌడ్ తదితరులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ 1 స్వాతి సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాల వలలో మరో వ్యక్తి

**ధర్మారం ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):**
మండలంలో రోజురోజుకు సైబర్ నెరగాల్ల వలలో చాలామంది చిక్కుకుంటున్నారు. నిన్న నంది మేడారం గ్రామానికి చెందిన పవన్ కుమార్ యాదవ్ నేడు బొట్ల వనపర్తి గ్రామానికి చెందిన ధారవేణి పోచాలు బ్యాంకు ఖాతా నుండి మొత్తం 29500 ఆధార్ ఎనేబుల్ పేమెంట్ సిస్టం ద్వారా సైబర్ నేరగాళ్లు, డబ్బును కాచేసినట్టు ఈరోజు ఎస్సై సత్యనారాయణకు దార వేణి పోచాలు ఫిర్యాదు చేశాడు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపాడు.

## రాష్ట్రస్థాయి ఆంగ్ల బాష ప్రతిభ పరీక్షకు ఎంపికైన ఏంపల్లి జోషిత



**ధర్మారం ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్) :**
ఆంగ్ల భాష పట్టు పై 8,9 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎల్టా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్పెల్ విజార్డ్ ప్రతిభ పరిక్షలో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచి రాష్ట స్థాయి ప్రతిభ పరిక్షకు ఎంపికైన మండలంలోని నందిమేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఏంపల్లి జోషిత రాష్ట్రస్థాయి ప్రతిభ పరీక్షకు ఎంపికైన విద్యార్థినిని జిల్లా విద్యాధికారినీ మాధవి, ఎల్టా జిల్లా కన్వీనర్ వంగ అశోక్ జిల్లా సెక్రెటరీ నాగరాజు మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి ఆంగ్ల ఉపాధ్యాయుడు బి.రాజ్ కుమార్ ,పాఠశాల హెచ్ఎం కే. వసంత, పీఎం షేక్, విద్యార్థినిని అందించారు.

## జాతీయ రహదారి భూసేకరణ పై సమావేశం



**మంథని ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):**
ముత్తారం జాతీయ రహదారి నెం.163జీ నిర్మాణము కొరకు భూసేకరణలో భాగముగా ముతారం ఓడెడు గ్రామాల్లో మంథని రెవెన్యూ, డివిజనల్ అధికారి వి.హనుమ నాయక్ సమావేశాన్ని నిర్వహించారు. ముత్తారం ఓడెడు గ్రామలలో భూసేకరణ సంభందించి అవార్డు విచారణ నిర్వహించారు. ఈ సమావేశం లో భూమికి నష్టపరిహారం ఆర్ఎఫ్సిటి ఎన్ఏ ఆర్ఆర్ 2013 చట్టం ప్రకారం చెల్లించడం జరుగుతుందని ఆర్డిఓ తెలిపారు. ఈ సమావేశంలో రైతులు అడిగిన ప్రశ్నలకు ఆర్డిఓ నివృతి చేసారు. ఈ కార్యక్రమములో, తహశీల్దార్ సుమన్ , వైస్ యంపిపి సుదాటి రవిందర్ రావు ఓడేడ్ మాజీ సర్పంచ్ భక్కరావు, కిషన్ రెడ్డి ,భవాని ప్రసాద్ శ్రీధర్, భూ నిర్వాసితులు, ప్రజలు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానం

### -మాజీ వార్డు సభ్యుడు గడ్డంఅనిల్ గౌడ్



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):**
తల్లి 19వ వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్య క్రమాలు నిర్వహించారు. ఈ మేరకు సుల్తానాబా ద్ మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన యు వ నాయకుడు,మాజీ వార్డు సభ్యుడు గడ్డం అని ల్ గౌడ్ తన తల్లి 19 వ వర్ధంతి సందర్భంగా సు ల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల కేంద్రంలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లిటిల్ స్మైల్ ఫౌండే షన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించేందుకు విరాళం అందజేశాడు. ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ చిన్నతనంలో అమ్మను కో ల్పోయిన తాను అమ్మపై ఉన్న మమకారంతో వర్ధంతి సందర్భంగా పలువురికి సేవా కార్యక్రమా లు చేయాలని ఉద్దేశంతో ఇలాంటి కార్యక్ర మా లు చేయడం జరిగిందని అన్నారు. తనకు సహక రించిన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి యజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్,తు మ్మ లక్ష్మీనారాయణ,పిట్టల రమేష్, మేకల రాజ కొమురయ్య , కృతిక తదితరులు ఉన్నారు.

## అక్రమంగా బొగ్గును పట్టుకున్న విజిలెన్స్ అధికారులు



**మంథని ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):**
మంథని మండలం కన్నాల గ్రామ శివారులోని ఇటుకబట్టీ లోకి అక్రమంగా బొగ్గు తరలిస్తుండగా సింగరేణి విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది పట్టుకున్నారు. సింగరేణి సెక్యూరిటీ అధికారి లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం... భూపాల్ పల్లి కేటీకే ఓసీపీ 3 నుండి అర్జీ 3 ఏరియాలోని ఓసీపీ 1 కు బొగ్గు రవాణా కొనసాగుతుంది. ఈక్రమంలో బొగ్గు దొంగలు లారీలో రవాణా చేస్తున్న బొగ్గును ఓసీపీ 1లో అన్లోడ్ పూర్తిగా చేయకుండా కొంత చేసి మిగతా బొగ్గును ఇటుకబట్టీ లకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. గత కొంత కాలంగా గుట్టు చప్పుడు కాకుండా కొనసాగుతున్న బొగ్గు దొంగ రవాణా పై విజిలెన్స్ అధికారులు నిఘా పెట్టి పట్టుకున్నారు.కన్నాల గ్రామ శివారులోని ఇటుక బట్టీకి రెండు లారీల్లో బొగ్గు తరలిస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. రెండు లారీల్లో సుమారు 10 టన్నుల బొగ్గు ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇటుక బట్టీ లో నిల్వ ఉన్న సుమారు 200 టన్నుల బొగ్గును గుర్తించి సీజ్ చేశారు. మొత్తం బొగ్గు విలువ సుమారు రెండు లక్షల రూపాయలు ఉంటుందని సింగరేణి అధికారులు తెలిపారు.

## మానవత్వాన్ని చాటుకున్న యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్‌కుమార్



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):**
మండల కేంద్రంలోని యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 4 , 5 రోజులుగా వేరే ప్రాంతా ల నుండి వచ్చి మతిస్థిమితం లేక సుల్తానాబా ద్ పట్టణానికి వచ్చి రోడ్డుపక్కనపడవేసిన కు ళ్ళిపోయిన ఆహార పదార్థాలను తింటూ జీవనం గడుపుతున్న అభాగ్యులను చూసిన చలించిన ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్ వా రి పట్లప్రత్యేక దృష్టి సారించిగత మూడు రోజుల నుండి ఆహారం అందిస్తున్నాడు. ఈ మేరకు కా ర్యక్రమంలో భాగంగా ఫౌండేషన్ సభ్యులు దేశెట్టి రమేష్ కలిసి సుల్తానాబాద్ పట్టణంలో మతిస్థి మితం లేక అనాథలుగా ఎక్కడినుండో వచ్చి ఉ న్న వారిని ప్రత్యేక దృష్టి సారించివారికి అన్నదా న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ వీరికి మతిస్థిమితం లేకపోవడం వల్ల మేము రోజు పంపిణీ చేసే అ న్నదాన కార్యక్రమం వద్దకు రాలేకపోతున్నామ న్నారు ఈ మధ్యకాలంలో రోడ్డు ప్రక్కన పడేసిన కుళ్ళిపోయిన ఆహార పదార్థాలు తింటూ కని పించడంతో వీరి కోసం తిరుగుతూ వీరిని దగ్గరికి వెళ్లి అన్నదానం అందించడం జరుగుతుందని దయచేసి మానవత్వం గలవా రు ఎవరైనా వీరు కనిపిస్తే ఒక్కపూట భోజనం పెట్టి వీళ్ళ కడుపు నింపాలని కోరడం జరిగినది అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్న సంకల్పంతోటి ఈ యువ సం కల్ప ఫౌండేషన్ స్థాపించినమని దానిలో భాగం గా మాకు చేతనైన ప్రతి సహాయాన్ని చేసుకుం టూ వెళుతున్నామని ఈ యొక్క కార్యక్రమాల లో ప్రతి ఒక్కరూ భాగ్యసాములు కావాలని కోరా రు.

## రైతుకు అటవీశాఖ నష్ట పరిహారం చెల్లింపు




**బోథ్, ఫిబ్రవరి 13(నినాదం న్యూస్ ):** గుడిహత్నూర్ మండలం దామన్ గూడ గ్రామానికి చెందిన ఎం కృష్ణ కు అటవీ కేస్ట్రా అధికారి టి పుండాలిక్ ఆర్థిక సహాయం అందించారు. మంగళవారం ఇచ్చోడా అటవీ కేస్ట్రా మండలంధికారి కార్యాలయం లో ఏర్పాటు చేసిన వేలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాది కిందట ఎం కృష్ణ కు చెందిన ఎద్దును పులి దాడిచేసిందని అన్నారు. ఈ దాడిలో ఎద్దు మృతి చెందినది. రైతు కు చెందిన ఎద్దును చిరుతపులి దాడి లో మృతి చెంది నందుకు 23,000, ముత్నూర్ కి చెందిన నష్టపరిహారం చెందిన నాగార్గోజే కేశవ్ కు చెందిన దూడ చిరుతపులి దాడిలో మరణించి నందుకు రూపాయలు 12,000 చెక్కును రైతులకు అటవీశాఖ అధికారులు అందించారు. ఈ సందర్భంగా అటవీకేస్త్ర అధికారి మాట్లాడారు రైతులు, ప్రజలు వన్య ప్రాణులన్నింటి కాపాడాలని, ఏమైనా పశువులు వన్యమృగం దాడిలో మరణించి వుంటే వెంటనే ఫారెస్ట్ అధికారులకు తెలపాలని వారికి ప్రభుత్వం తరుపున నష్టపరిహారం చెల్లించేలా చూస్తామన్నారు. ఎవరైనా వన్యమృగం వేట కోసం విద్యుత్ తీగలు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని ముఖ్యమంత్రికి వినతి



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):**
సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 30వేల మంది కాంట్రాక్టు కార్మికులకు చాలీచాలని వేతనాలతో అరకొర సౌకర్యాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి వేతనాలు పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకూబ్ షావలి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రం వస్తే తమ జీతాలు పెరుగుతాయని,తమ బతుకులు బాగుపడతాయని తమను పర్మినెంట్ చేస్తారని ఆశించిన సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం మొండి చేయి చూపిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను గుర్తించాలని సిఎం కోరారు. గత 18రోజులుగా సమ్మెలో పాల్గొని నష్టపోయిన కాంట్రాక్టు కార్మికులు తీవ్ర నిరాశా నిస్పృహలో ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను గుర్తించాలని,అదేవిధంగా వారికి వేతనాల పెంపు చేయాలని కోరారు. కోల్ ఇండియాలో అమలు జరుగుతున్న వేతనాలను ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సిఎం ను కోరినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ తదితరులు ఉన్నారు.

## మట్కా ఆడుతున్న ఒకరి అరెస్టు!



**కొమురం భీం ఆసిఫాబాద్ ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):**
కొమరం భీమా ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్నగర్ మండలం చింతగూడ గ్రామంలో గురువారం రోజున మట్కా ఆడుతున్న ఒకరిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముందస్తు పక్క సమాచారం మేరకు చింతగూడ గ్రామంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో అబ్దుల్ మహమూద్ అనే యువకుడి వద్ద మట్కా కు సంబంధించిన చిట్టీలు లభ్యమైనట్లు టాస్కోర్స్ సిఐ రాణా ప్రతాప్ తెలిపారు. అతని వద్ద నుండి 43 20 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు, అతన్ని కాగజ్నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించి అతనిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా మట్కా జూదం పేకాట ఆడితే అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్సై సందీప్ కుమార్ పి.సీ.లు మధు రమేష్ సంజీవ్ లు పాల్గొన్నారు.

## అక్రమంగా విద్యుత్ తీగలు అమర్చితే కఠిన చర్యలు!

**కొమరం భీం ఆసిఫాబాద్ ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):**
వేటగాళ్లు పంట పొలాల్లో, అటవీ ప్రాంతాలలో అక్రమంగా విద్యుత్తీగలు అమర్చితే కఠిన చర్యలు తీసుకుంటామని కెరమెరి ఎస్సై విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా, కెరమెరి మండలంలోని గ్రామాల సరిహద్దు ప్రాంతాలలో వన్య ప్రాణుల కోసం అటవీ ప్రాంతాలలో, పంట పొలాల్లో విద్యుత్ తిగలను అమర్చితే, ఆ ప్రాంతాల నుండి వెళ్లవారికి విద్యుత్ తీగల తగిలి, అదేవిధంగా వన్య ప్రానులకు తగిలితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదాని తెలిపారు. ఇటీవల మండల పరిధిలోని, పాట గూడా గ్రామ సమీపంలో, వన్య ప్రాణుల కోసం విద్యుత్ తీగలు అమర్చడంతో, సిడం మారు, అనే వ్యక్తి చనిపోయాడని తెలిపారు. అదేవిధంగా ధనోరా గ్రామానికి చెందిన సిదం భీము అనే వ్యక్తి మరణించడం జరిగిందని తెలిపారు. వారి మరణానికి కారణమైన వారిపై కేసుల నమోదు చేశామని తెలిపారు. ఇలాంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న దృష్టికి వస్తే, అలాంటి వారిపై ఐపిసి సెక్షన్ 304-2 ,ఇండియన్ ఎలక్ట్రిసిటీ యాక్ట్ 135 కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎవరైనా అక్రమంగా విద్యుత్ తీగల అమర్చితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## సింగరేణి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 13(నినాదం న్యూస్):**
సింగరేణి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి శాంభవి విజన్ సెంటర్ ఆవరణంలో మంగళవారం ఉచిత మెగా కంటి పరీక్షా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 65మందికి కంటి పరీక్షలు నిర్వహించగా11మందిలో శుక్లాలను గుర్తించి వారిలో హెల్త్ ఇన్సూరెన్స్ ఉన్న నలుగురిని హనుమకొండలోని శరత్ మాక్స్ విజన్ ఐ ఆసుపత్రికి తరలించగా,మరో 7గురిని బెల్లంపల్లి లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్ కోసం రిఫర్ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. నలుగురిని ఆపరేషన్ ల నిమిత్తం ప్రత్యేక వాహనంలో ఎలాంటి రవాణా ఖర్చులు లేకుండా తరలించామని కంటిపరీక్షా నిపుణులు కొంకటి అంజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి లయన్స్ క్లబ్ కార్యదర్శి చక్రపాణి,లయన్ పెద్ది రాజేందర్,లయన్ నల్మా సంతోష్ శరత్ మాక్స్ విజన్ కంటి పరీక్ష నిపుణులు రఘు,శాంభవి విజన్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల పట్టణ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శుల ఎన్నిక



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):**
మంచిర్యాల పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణానికి చెందిన మామిడి అన్నమయ్య,సద్దాం లను అఖిల భారత విద్యార్థి బ్లాక్ పట్టణ ప్రధాన కార్యదర్శి,అధ్యక్షులుగా నియమించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి సాగర్ తెలిపారు. అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీద్ ఆదేశాల మేరకు వారిని నియమించినట్లు ఆయన తెలిపారు. అనంతరం పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మామిడి అన్నమయ్య మాట్లాడుతు విద్యార్థుల సంక్షేమం,వారి హక్కుల సాధన కోసం పోరాడుతానని తెలియజేశారు. తన పదవికై కృషిచేసిన పార్టీ నాయకులకు,విద్యార్థి సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):**
జాతీయ సైన్స్ డే వేడుకలు పురస్కరించుకుని విద్యార్థులకు ఈనెల12న జిల్లా స్థాయిలో ఉపన్యాసం,పేయింటింగ్,పాటలు,కవిత్వం పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో బెల్లంపల్లి కి చెందిన తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల జూనియర్ కళాశాలకు చెందిన 9వతరగతి విద్యార్థిని బి.పుష్పలత ఉపన్యాసంలో మొదటి బహుమతి సాధించిందని ప్రిన్సిపాల్ స్వరూప తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన తమ పాఠశాల విద్యార్థిని ఈనెల 28న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందని ఆమె తెలిపారు. మంచిర్యాల జిల్లా నుండి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఈటి రాధా,పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవలు

### ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యేలు ముఖ్య నేతలు





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవ జాతర ఏర్పాట్లను ఎమ్మెల్యేలు కేపీ.వివేకానంద, మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, బిఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంటరీ నియోజకవర్గం సీనియర్ నాయకులు డాక్టర్.భద్రారెడ్డి పాల్గొని పరిశీలించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగద్గిరిగుట్ట ప్రాంతంలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి మహిమలు అపురూపమని గత 53 సంవత్సరాలుగా నిర్విరామంగా కొనసాగుతున్న జాతరను ఈ యేడు కూడా ఘనంగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాబు గౌడ్, వెంకటేష్, మనోజ్, గుబ్బల లక్ష్మీనారాయణ, సయ్యద్ సాజిద్, నర్సింగ్, పాపులు గౌడ్, గిరిబాబు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, కమిటీ సభ్యులు పాపిరెడ్డి, రేగురి ప్రవీణ్ కుమార్ గుప్త, సమ్మయ్య యాదవ్, బండ అనిత మహేష్, మహేష్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంతో జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ భేటీ



**హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ అధికారం అధిష్ఠించిన నాటి నుంచి అనేక మంది బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తున్నారు. అదే తరుణంలో మరో బీఆర్ఎస్ నాయకురాలు కూడా అదే బాట పట్టారు. గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌లు సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశామన్నారు. గత కొంత కాలంగా బీఆర్ఎస్‌లో అసంతృప్తిగా ఉన్న శ్రీలత.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపునుంచి బరిలో నిలవాలని భావిస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగానే సికింద్రాబాద్ నుంచి లోక్‌సభ టికెట్‌ను ఆశిస్తున్నట్లు తెలుస్తున్నపట్టికి.. దీనిపై ఎలాంటి స్పష్టత రాలేదు. భవిష్యత్తులో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. బీఆర్ఎస్ తెలంగాణలో అధికారం కోల్పోయినప్పటినుంచి ఆ పార్టీ నాయకుల్లో అనేక మంది కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు ఆశక్తి చూపుతున్నారు. అప్పట్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నలుగురు రేవంత్ రెడ్డిని కలవడంపై పెద చర్చే జరిగింది. అయితే, తమ నియోజకవర్గల్లో అభివృద్ధిపై నిధులు మంజూరు చేయాలని కోరేందుకే సీఎంను కాలిశాము తప్ప పార్టీ మారే ఉద్దేశం లేదని వారు చెప్పుకొచ్చారు. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కూడా సీఎంను కలిసి.. హైదరాబాద్‌లోని పలు ప్రాజెక్టుల గురించి ఆయనతో చర్చించినట్లు తెలిపారు. అంతే కాదు కేటీఆర్‌తో అత్యంత సన్నిహితంగా మెలిగిన వారిలో ఒకరు మాజీ జీహెచ్ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్. ఆయన కూడా ముఖ్యమంత్రిని కలిసి.. మల్కాజ్‌గిరి లేద సికింద్రాబాద్ లోక్‌సభ టికెట్ ఆశిస్తున్నట్లు రాజకీయ వార్గాల్లో చర్చలు వినిపిస్తున్నాయి.రామ్మోహన్ కలిసిన వారం వ్యవధిలోనే ఇప్పుడు డిప్యూటీ మేయర్ దంపతులు ముఖ్యమంత్రిని కలవడంతో ఇంకెంతమంది పార్టీని వీడనున్నారు అనే సందేహాలు మొదలైయ్యాయి. గత ఎన్నికల్లో జీహెచ్ఎంసీలో తక్కువ సీట్లు సాధించిన హస్తం పార్టీ.. ఈ సారి గెలుపే లక్ష్యంగా వ్యూహాలు సిద్ధం చేస్తోంది. అందులో భాగంగానే ఈ చర్చలు జరుగుతున్నాయని పార్టీ వర్గల్లో చర్చలు సాగుతున్న.. వీటిపై మరి కొన్ని రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## వైద్య వృత్తి అత్యంత ఉన్నతమైనది

- వైద్య విద్యార్థులు డాక్టర్లుగా ఎదిగి ప్రజలకు సేవలు అందించాలి
- ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి





**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 13(నినాదం న్యూస్):** వైద్య వృత్తి అత్యంత ఉన్నతమైనదని, విద్యార్థులు సబ్జెక్ట్ పై పూర్తి అవగాహన కలిగేలా బాగా కష్టపడి చదివి, నైపుణ్యం గల డాక్టర్లుగా ఎదిగి ప్రజలకు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి వైద్య విద్యార్థులకు సూచించారు. మంగళ వారం సంగారెడ్డి మెడికల్ కళాశాల పనుల పురోగతిని, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని సందర్శించి కలెక్టర్ వల్లూరు కాంతి పరిశీలించారు. మెడికల్ కళాశాల రెండో బ్లాక్ లో నిర్మాణంలో ఉన్న కొత్త హాస్టల్ భవనాలు, పరిపాలన భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఆయా భవనాల నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేసి స్వాధీనం చేయాలని సంబంధిత కాంట్రాక్టర్, ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. అదేవిధంగా మెడికల్ కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కాంపౌండ్ వాల్ పూర్తి చేయాలని చెప్పారు. మెడికల్ కళాశాల విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ వృత్తి గౌరవ ప్రదమైనదని, విద్యార్థులకు సబ్జెక్టుపై పూర్తి నాలెడ్జ్ ఉన్నప్పుడే, రాబోయే రోజుల్లో డాక్టరుగా రోగుల ఆరోగ్య సమస్యలను పరిష్కరించ గలుగుతారని, అందుకు బాగా చదివి,మంచి డాక్టర్లుగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి ఆస్పత్రి మొత్తం కలియ తిరిగి పరిశీలించారు. అన్నివార్డులను, ఆపరేషన్ థియేటర్లను, ఓ పి, డయాలసిస్ సెంటర్, ఎంసి హెచ్, స్కానింగ్, రేడియాల జీవిభాగం, ల్యాబ్స్, తదితర అన్నింటిని తిరిగి చూసారు. ఆస్పత్రికి వచ్చిన పేషెంట్‌తో, నవజాత పిల్లల తల్లులతో, గర్భిణులతో మాట్లాడారు. ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. డయాలసిస్ సెంటర్లో నమోదైన పేషెంట్ వివరాలు పరిశీలించారు. నవజాత శిశువుల తల్లులతో కలెక్టర్ మాట్లాడుతూ, బిడ్డ పుట్టిన వెంటనే పాలు పట్టారా అంటూ అడిగారు. పుట్టిన వెంటనే బిడ్డకు తల్లి పాలు పట్టాలని,తల్లి పాలతో పిల్లలలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. అనంతరం ఆసుపత్రికి ఇంకా ఏమైనా ఎక్విప్మెంట్ అవసరం ఉన్నట్లయితే ఆయా వివరాలతో ప్రతిపాదనలను అందించినట్లయితే మంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని కలెక్టర్ ఆసుపత్రి సూపర్డెంట్ కు సూచించారు.కలెక్టర్ వెంట మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వాణి, ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ అనిల్ కుమార్,ఆర్ అండ్ బి అధికారులు, తహశీల్దార్,తదితరులు ఉన్నారు.

## ఔటర్ రింగ్ రోడ్డుపై మెడికో ఆత్మహత్య

### కారులో ఆత్మహత్య చేసుకున్న పీజీ వైద్య విద్యార్థి

**హైదరాబాద్:**కుటుంబాల్లో మనస్పర్ధలతో కొందరు, అనారోగ్యం, పేదరికం, అప్పులబాధతో మరి కొందరు, నిరుద్యోగం, పరీక్షల్లో ఫెయిల్.. ప్రేమలో విఫలం. ఇష్టంలేని పెళ్లితో ఇంకొందరు.. వరకట్న వేధింపులు,.అవమానం, డిప్రెషన్ ఇలా కారణాలు ఏదైతేనేం. క్షణికావేశంలో తిరిగి రాని లోకాలకు వెళ్లిపోతున్న వారి సంఖ్య రోజు రోజుకీ పెరుగుతూనే ఉంది తప్ప తగ్గడం లేదు. తాజాగా పీజీ వైద్య విద్యార్థిని లక్ష్మీరచనారెడ్డి(25) ఔటర్ రింగ్‌రోడ్డుపై కారులో ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపుతోంది. ప్రాణాంతక ఇంజక్షన్ తీసుకోవడం వల్లే ఆమె మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం కాలనీలో నివాసముండే 26ఏళ్ల డాక్టర్ లక్ష్మీరచనారెడ్డి అనే మహిళ.. బాచుపల్లి మమత వైద్య కళాశాలలో పీజీ గైనకాలజీ ఇంటర్న్‌షిప్ చేస్తోంది. ఆమె తండ్రి మోతె ప్రకాష్‌రెడ్డి వ్యాపారి. రోజూ ఆమె కాలేజీకి కారులో వెళ్లి వచ్చేది. సోమవారం ఉదయం 8 గంటలకు ఇంటి నుంచి బయలుదేరిన రచనా ఔటర్ రింగ్‌రోడ్డుపై కారు పక్కకి నిలిపి.. డ్రైవింగ్ సీట్లోనే ఇంజక్షన్ తీసుకుని అపస్మారక స్థితిలోకి వెళ్లారు. కిష్టారెడ్డిపేట గ్రామ శివారులోని ఔటర్‌రింగ్ రోడ్డుపై కారులో ఓ యువతి అపస్మారక స్థితిలో ఉందని అమీన్‌పూర్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో హుటాహుటిన అక్కడికి చేరుకున్న పోలీసులు ప్రాణాపాయ స్థితిలో ఉన్న లక్ష్మీరచనారెడ్డిని ఆమె చదువుకుంటున్న మమత ఆస్పత్రికే తరలించారు. ఆమె ప్రాణాలు కాపాడేందుకు డాక్టర్లు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ప్రాణాంతక ఇంజక్షన్ తీసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో నిర్ధారణ అయింది.

## వారి జీవితమే సర్కస్.. పొట్ట కూటికోసం ప్రమాదాన్ని సైతం లెక్కచేయరు..!

**పాలేరు జనవరి 13(నినాదం న్యూస్):** నేలకొండపల్లి మండలం పెద్దలు మాట్లాడే మాటల్లో అప్పుడప్పుడు కొన్ని రకాల సామెతలు వింటుంటాం.. అలాంటి సామెతల్లో ఒకటే ఈ కోటి విద్యలు కూటి కొరకే సామెత. మనిషి జీవితంలో ఎదురయ్యే ఎన్నెన్నో అనుభవాలను వ్యక్తీకరిస్తూ ఇలాంటి సామెతలు జీవిత సత్యాలను తెలుపుతుంటాయి. ఎవరు ఎలాంటి పనులు చేసినా అది వారి బ్రతుకు దెరువు కోసమేననే అర్థాన్నిస్తుంది. సంప్రదాయకంగా వస్తున్న పనులైనా.. ఉద్యోగం చేసినా.. డబ్బు సంపాదించడమే ప్రధాన ఉద్దేశ్యం. దాని ద్వారా కుటుంబాన్ని పోషించడమే లక్ష్యం. ఇక పూర్వ కాలంలో గ్రామాల్లో వీధి సర్కస్ లు.. నేటి తరం యువతకు పెద్దగా పరిచయం లేదు. ఒకప్పుడు గ్రామాల్లో, చిన్న చిన్న పట్టణాల్లో రోడ్డు పక్కన ఈ సర్కస్ లు కనిపించేవి. కానీ రాను రాను ఇవి పూర్తిగా కనుమరుగయ్యాయి. సినిమాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో.. వీటికి ఆధరణ తగ్గిపోయింది. దీంతో దీనినే నమ్ముకొని జీవిస్తున్న వారుకూడా.. దూరం అవుతూ వచ్చారు. కొంత మంది మాత్రం ఇప్పటికీ చిన్న చిన్న గ్రామాల్లో సర్కస్ లు చేస్తూ జీవిస్తున్నారు. పాలేరు నియోజకవర్గం లో చెన్నారం గ్రామంలోని పాండవ చెలకలో నిర్వహించిన సర్కస్.. అందరినీ ఆకట్టుకుంది. వీరు సర్కస్ చేసినంత సేపు వీధి బాలురు, బాలికలు,పెద్దలు చప్పట్లు కొడుతూ వారిని ఉత్సాహ పరిచారు. సర్కస్ చూసే వాళ్లకు ఆనందంగా ఉంటుంది అయితే.. చేసే వాళ్లు మాత్రం పొట్టకూటి కోసం ప్రాణాలను పనంగా పెట్టి మనల్ని ఎంటర్టైన్ చేస్తారు. ఎలాంటి రక్షణ లేకుండా పొట్ట నింపుకోవడానికి వీరు గ్రామ గ్రామాల్లో సర్కస్ లు చేస్తుంటారు. మనుషులే కాకుండా.. కోతులు, కుక్కలు వంటి పెంపుడు జంతువులను సైతం మచ్చిక చేసుకొని.. వీరు సర్కస్ లు నిర్వహిస్తుంటారు. దీనిని చూస్తున్నంత సేపు ఆహ్లాద కరంగా ఉంటుంది. అయితే వాటికి ట్రైనింగ్ ఇవ్వడానికి మాత్రం నిర్వాహకులు ఎంతో కష్టపడతారు. ఒక్కోసారి సర్కస్ చేసే క్రమంలో గాయపడటం, ప్రాణాలు కోల్పోవడం వంటివి చోటు చేసుకుంటుంటాయి. అయినా తమ జీవనాధారమైన సర్కస్ చేస్తూ అందరికీ ఆనందం పంచుతుంటారు.





## బాలీవుడ్ యాక్షన్ మూవీ త్వరలో ఓటీటీ స్ట్రీమింగ్ కి !!




హృతిక్ రోషన్, దీపికా పదుకోన్ జంటగా నటించిన బాలీవుడ్ యాక్షన్ మూవీ ఫైటర్. ఈ మూవీకి సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహించాడు. గతేడాది దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ షారుక్ ఖాన్ హీరోగా తెరకెక్కించిన పఠాన్ మూవీ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ అయింది.దీనితో ఫైటర్ మూవీకి విడుదలకు ముందు భారీ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి.. భారీ అంచనాలతో ఈ ఏడాది రిపబ్లిక్ డే కానుకగా రిలీజ్ అయిన ఫైటర్ మూవీకి మిక్స్ టాక్ వచ్చింది. 19 రోజుల్లో ఈ మూవీ రూ.340 కోట్లు వసూలు చేసింది. సినిమాకు మిక్స్‌డ్ టాక్ వచ్చినా.. బాక్సాఫీస్ దగ్గర మాత్రం అద్భుతాలు చేయలేకపోయింది. ఇక ఇప్పుడు ఈ మూవీ ఓటీటీ రిలీజ్ కు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్' ఈ సినిమా ఓటీటీ హక్కులను సొంతం చేసుకుంది. అయితేఫైటర్ మూవీ జనవరి 25న థియేటర్లలోకి రాగా.. రెండు నెలలోపే అంటే మార్చి 21న నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది.అయితే దీనిపై ఇప్పటి వరకూ అధికారిక సమాచారం ఏదీ రాలేదు. ఈ చిత్రంలో అనిల్ కపూర్ ఓ కీలకమైన పాత్ర పోషించారు.ఫైటర్ మూవీ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సాహసాల చుట్టూ తిరుగుతుంది. పాకిస్థాన్ కు వ్యతిరేకంగా వచ్చిన మరో బాలీవుడ్ సినిమా కావడంతో ఆ దేశం నుంచి ఈ మూవీపై ఎన్నో విమర్శలు వచ్చాయి. అయితే వీటికి మూవీ టీమ్ గట్టిగానే సమాధానం ఇచ్చింది.అయితే ఫైటర్ మూవీ ఈ మధ్య వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమా ఎవరిపై చిత్రీకరించారో అదే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ మూవీ టీమ్ కి పెద్ద షాక్ ఇచ్చింది. ఫైటర్ చిత్రంలో హృతిక్ రోషన్, దీపికా పదుకోన్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ యూనిఫాం ధరించి లిప్ లాక్ సన్నివేశాల్లో నటించారు. దీనిపై అభ్యంతరం తెలుపుతూ ఐఏఎఫ్ అధికారి వింగ్ కమాండర్ సౌమ్యదీప్ దాస్ నోటీసులు పంపించారు. ఐఏఎఫ్ యూనిఫాం కేవలం దుస్తులు మాత్రమే కాదని, విధి నిర్వహణ, దేశ భద్రత మరియు నిస్వార్థ సేవ పట్ల అచంచలమైన నిబద్ధతకు బలమైన చిహ్నమని ఆ నోటీసులో వారు పేర్కొన్నారు.అలాంటి ఉన్నతమైన దుస్తులు ధరించి లిప్ కిస్ పెట్టుకోవడం, శృంగారంతో బంధాలను ప్రోత్సహించే సన్నివేశానికి ఉపయోగించడం అంటే వాయుసేన అధికారులను కించపరచడమే అవుతుందని వారు అభిప్రాయపడ్డారు.



## మరింత అందంగా మెరిసిపోతున్న శ్రీముఖి

బుల్లితెరపై టాప్ యాంకర్లలో శ్రీముఖి ఒకరు. ప్రస్తుతం వరుసగా లు.. ఇటు రియాల్టీ షోలకు హోస్టింగ్ చేస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది ఈ అందాల యాంకరమ్మ. జులాయి తో నటిగా కెరీర్ ప్రారంభించిన శ్రీముఖి.. నేను శైలజతో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత కొన్ని చిత్రాల్లో సహాయ నటిగా కనిపించి మెప్పించింది. చివరిసారిగా మెగాస్టార్ చిరం జీవి నటించిన భోళా శంకర్ మూవీలో కనిపించింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు. బుల్లితెరపై టాప్ యాంకర్లలో శ్రీముఖి ఒకరు. ప్రస్తుతం వరుసగా లు.. ఇటు రియాల్టీ షోలకు హోస్టింగ్ చేస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది ఈ అందాల యాంకరమ్మ. జులాయి తో నటిగా కెరీర్ ప్రారంభించిన శ్రీముఖి.. నేను శైలజ తో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత కొన్ని చిత్రాల్లో సహాయ నటిగా కనిపించి మెప్పించింది.చివరిసారిగా మెగాస్టార్ చిరంజీవి నటించిన భోళా శంకర్ మూవీలో కనిపించింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు.ఇదిలా ఉంటే.. సోషల్ మీడియాలో నిత్యం చురుకుగా ఉండే శ్రీముఖి.. ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫోటోస్ షేర్ చేస్తూ నెట్టింట సందడి చేస్తుంటుంది. తాజాగా షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి.పర్పుల్ కలర్ డ్రెస్ లో ఎంతో అందంగా మెరిసిపోతుంది రాములమ్మ. స్టార్ మాలో వస్తున్న సూపర్ సింగర్స్ షో కోసం ఇలా ముస్తాబయ్యింది శ్రీముఖి. ఎంతో అందంగా ఉంది కదా.

## అలాంటి పాత్ర ఇవ్వకండి


దయచేసి నాకు మీలో అవకాశం ఇవ్వకండి అంటూ సందీప్‌రెడ్డి వంగాను ఉద్దేశించి రిక్వెస్ట్ చేశారు కంగనా రనౌత్. చాలా మంది హీరోయిన్లు కెరీర్‌లో కొన్ని లాంగ్వేజెస్‌కి పరిమితమవుతుంటారు. కానీ శోభిత ధూళిపాళ అలా కాదు. నార్త్ కి వెళ్లకముందే, అక్కడివారితో మంచి బాండింగ్ క్రియేట్ చేసుకుంటున్నారు నటి కీర్తి సురేష్. జాన్వీ, కీర్తి మధ్య జరిగిన సంభాషణ ఆకట్టుకుంటోంది. దయచేసి నాకు మీలో అవకాశం ఇవ్వకండి అంటూ సందీప్‌రెడ్డి వంగాను ఉద్దేశించి రిక్వెస్ట్ చేశారు కంగనా రనౌత్. ఒకవేళ తన మాట కాదని సందీప్ ఛాన్స్ ఇస్తే, ఆయన ల్లోని ఆల్ఫా మేల్ కేరక్టర్లు ఫెమినిస్టులుగా మారిపోవాల్సి వస్తుందని, అలాంటప్పుడు లు ఫ్లాప్ అవుతాయని అన్నారు. సందీప్ డైరక్ట్ చేసిన యానిమల్ మీద కంగన విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. ఆ మాటలకు స్పోర్టివ్‌గా రియాక్ట్ అయిన సందీప్ రెడ్డి వంగా వ్యక్తిత్వాన్ని ప్రశంసించారు కంగన.చాలా మంది హీరోయిన్లు కెరీర్‌లో కొన్ని లాంగ్వేజెస్‌కి పరిమితమవుతుంటారు. కానీ శోభిత ధూళిపాళ అలా కాదు. ఏ భాషలో ఏ కథ నచ్చితే అక్కడ చేసుకుంటూ ముందుకెళుంటారు. తెలుగు, తమిళ్, హిందీను దాటేసి హాలీవుడ్ తలుపు తట్టేశారు తెలుగమ్మాయి శోభిత.కథ వినగానే డిఫరెంట్‌గా అనిపిస్తే చాలు, ఇంకా కూడా భాషలను, సరిహద్దులను గురించి ఆలోచించే పరిస్థితి లేదంటున్నారు శోభిత. లేటెస్ట్ ప్రాజెక్ట్ మంకీ మ్యాన్ తన మీద తనకున్న నమ్మకాన్ని మరింతగా పెంచిందని చెప్పారు. యాక్టింగ్‌కి స్కోప్ ఉన్న కేరక్టర్ చేసినప్పుడు ఆ ఆనందమే వేరుగా ఉంటుందని అంటున్నారు శోభిత. నార్త్ కి వెళ్లకముందే, అక్కడివారితో మంచి బాండింగ్ క్రియేట్ చేసుకుంటున్నారు నటి కీర్తి సురేష్.

## నాకు ఫోన్ చేసి మోదీ తిట్టారు

ప్రముఖ బాలీవుడ్ నటుడు, బీజేపీ నాయకుడు మిథున్ చక్రవర్తి అస్వస్థతకు గురైన విషయం తెల్సిందే. శనివారం ఉదయం ఛాతీ నొప్పితో బాధపడుతున్న ఆయనను కోల్‌కతాలోని అపోలో ఆసుపత్రిలో జాయిన్ చేశారు. ఇక ప్రస్తు తం ఆయన ఆరోగ్యం మెరుగుపడడంతో ఆయనను సోమవారం డిశ్చార్జ్ చేసినట్లు తెలుస్తోంది. ఇక ఆయన కోలుకు న్నారని తెలియడంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే మిథున్ చక్రవర్తికి కొంత రెస్ట్ అవసరమని వైద్యులు తెలిపారు. కానీ, మిథున్ చక్రవర్తి మాత్రం తనకు షూటింగ్ ఉందని, త్వరలోనే షూట్ లో పాల్గోవాలి అని చెప్పడం ఆయన పనిని ఎంత గౌరవిస్తారో తెలుస్తోంది. ఇక తాజాగా ఆయన ఆరోగ్యం గురించి మీడియా ముందు మాట్లాడారు. " నా ఆరోగ్యం ఇప్పుడు మెరుగ్గా ఉంది. నేను బాగానే ఉన్నాను. కాకపోతే కొన్ని ఆహారపు అలవాట్లను మార్చుకోవాల్సి ఉంది. ఇకనుంచి ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయదల్చుకోలేదు. ఇక రేపటి నుంచి నా పని మొదలుపెట్టాలి. నాకు షూటింగ్ ఉంది. అందులో పాల్గొనాలి. ఇకపోతే హాస్పిటల్ బెడ్ పై ఉన్నప్పుడు ప్రధాని మోదీ నాకు ఫోన్ చేసి తిట్టారు. ఆరోగ్యం విషయంలో ఇంత నిర్లక్ష్యంగా ఉంటావా అంటూ తిట్టారు" అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం మిథున్ చక్రవర్తి వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి. ఇకపోతే ఈ మధ్యనే ఆయనకు పద్మశ్రీ అవార్డును ప్రకటించింది కేంద్రం. బాలీవుడ్‌లో 80, 90వ దశకాల్లో మిథున్ చక్రవర్తి హవా కొనసాగింది. 'అయాం ఏ డిస్కో డ్యాన్సర్' అంటూ ప్రేక్షకులపై చెరగని ముద్రవేశారు. బెంగాలీ కుటుంబానికి చెందిన మిథున్ చక్రవర్తి బాలీవుడ్, బెంగాలీ సినిమాల్లో హీరోగా చేశారు. 100కి పైగా చిత్రాల్లో నటించిన ఆయన చివరిసారిగా బెంగాలీ చిత్రం 'కాబూలీవాలా'లో నటించారు. 'కశ్మీర్ ఫైల్స్' సినిమాలోనూ నటుడిగా ఆయన తన సత్తా చాటారు. శ్రీదేవి సరసన అనేక చిత్రాల్లో నటించిన ఆయన తెలుగులో 'గోపాల గోపాల' చిత్రంలోనూ నటించారు.



## త్వరలో మరో పోరాటానికి సిద్ధం



యంగ్ టైగర్ ఎన్టీఆర్ మరో వార్ కి రెడీ అవుతున్నాడు ఫిబ్రవరి 14 నుంచి దేవర నెక్స్ట్ షెడ్యూల్ ని స్టార్ట్ చేయడానికి కొరటాల శివ అండ్ టీమ్ ప్రిపేర్ అవుతున్నారు. గత కొంతకాలంగా సైఫ్ అలీ ఖాన్ యాక్సిడెంట్ అయ్యి దేవర షూటింగ్ ఆగింది. ఎన్నికలు, సైఫ్ యాక్సిడెంట్ కారణంగా దేవర ఏప్రిల్ 5 నుంచి వెనక్కి వెళ్లింది. రిలీజ్ వాయిదా పడింది కాబట్టి ఇకపై దేవర షూటింగ్ లేట్ గా కంప్లీట్ చేస్తారు అనుకుంటే కొరటాల-ఎన్టీఆర్ లు సైఫ్ లేని పార్ట్ ని కంప్లీట్ చేయడానికి సిద్ధమయ్యారు. సెకండ్ హీరోయిన్ కూడా ఈ లేటెస్ట్ షెడ్యూల్ లో జాయిన్ అయ్యే అవకాశం ఉంది. దేవర క్యారెక్టర్, సెకండ్ హీరోయిన్, ఇతర కాస్ట్ ఈ షెడ్యూల్ లో జాయిన్ అవ్వనున్నారు. నవంబర్ చివరి నాటికి లేదా డిసెంబర్ మిడ్ కి దేవర సినిమా షూటింగ్ పార్ట్ కంప్లీట్ చేయాల్సి ఉంది కానీ అనేక కారణాల వలన దేవర డిలే అవుతూనే ఉంది. ఈ డిలే కారణంగా దేవర రిలీజ్ డేట్ పోస్ట్ పోన్ అయ్యింది, వార్ 2 లేట్ అవుతుంది. దేవరలో తన పార్ట్ వరకూ కంప్లీట్ చేసైనా సరే వార్ 2 సెట్స్ లో జాయిన్ అవ్వడానికి ఎన్టీఆర్ రెడీ అవుతున్నాడు. దాదాపు మార్చ్ నెలలో ఎన్టీఆర్ వార్ 2 సెట్స్ లో జాయిన్ అయ్యే అవకాశం ఉంది. హ్రితిక్ రోషన్ కూడా వార్ 2 అనుకున్న దానికన్నా ముందే స్టార్ట్ అవుతుందని ఫైటర్ ప్రమోషన్స్ లో చెప్పాడు కాబట్టి మార్చ్ నుంచే వార్ 2 స్టార్ట్ అయ్యే ఛాన్స్ ఉంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741